





# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 152 వెల : 4 శనివారం 17 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


## రాష్ట్రంలో పెరుగుతున్న
# విద్యుత్ డిమాండ్

- వచ్చే మూడేళ్లలో మరింతగా పెరిగే ఛాన్స్
- డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తికి లక్ష్యం
- ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌పై దృష్టి
- ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్
- స్మార్ట్ పోల్స్ వినియోగంపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ స్పష్టీకరణ



/హైదరాబాద్,మే16: వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఓఆర్‌ఆర్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరినట్లు-అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు

వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్‌తో
# భారత్ శక్తి చాటాం

☛కేంద్ర హోం మంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ,మే 16: ఇటీవలి ఆపరేషన్ సిందూర్ భారతదేశపు త్రివిధ దళాల శక్తి సంపన్నతను ప్రపంచానికి చాటి చెప్పిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ప్రధాని మోడీ స్థిరమైన రాజకీయ సంకల్పం, మరోవైపు పలు కీలక సంస్థల నిర్దిష్ట ఇంటలిజెన్స్ సమాచార క్రోడీకరణ, దేశ సాయుధ బలగాల పోరాట పటిమ, ఈ మూడు అంశాలు భారత్ అంటే ఏమిటీ,మన శక్తి ఏ పాటిది? అనే కీలక విషయాలను వెల్లడించిందని వివరించారు. దేశ రాజధానిలో శుక్రవారం అధునాతన మల్టి ఏజెన్సీ సెంటర్ ప్రారంభం తరువాతి సభలో ఆయన మాట్లాడారు. ఎప్పటికప్పుడు ఇంటలిజెన్స్ సమాచార సేకరణ , పలు సంస్థల మధ్య పంపిణీ, సముచిత సమన్వయం నిర్వహణకు ఈ కీలక కేంద్రం ఏర్పాటు- జరిగింది. ఓ ధృఢమైన నాయకత్వం, గురి తప్పని సమాచార సేకరణ, నిరుపమాన దాడుల శక్తియుక్తులు ఇప్పుడు దేశాన్ని మరింత శక్తివంతం

వివరాలు 2లో

# ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం

- అసలు సినిమా చూస్తామంటే చూపిస్తాం
- ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం
- మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక
- భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి






# పిల్లలమర్రి చెంత... అందాల భామల కేరింత

మహబూబ్ నగర్,మే16: జిల్లా కేంద్రంలోని పిల్లల మర్రిలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ సందడి చేశారు.సుమారు 750 సంవత్సరాల చరిత్ర గల పిల్లల మర్రి చెట్టు- చరిత్రని గైడ్స్ వివరించారు. పిల్లల మర్రి చెట్టు దగ్గర ఏర్పాటు- పోతరాజు, బోనాలు ఆకట్టుకున్నాయి. 22 మంది అతివలు రెండు గ్రూపులుగా విడిపోయి

వివరాలు 2లో

# కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

- రెండోరోజు పుణ్యస్నానం ఆచరించిన భట్టి దంపతులు



కాళేశ్వరం,మే16: కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు అట్టహాసంగా కొనసాగుతు న్నాయి. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు శుక్రవారం సరస్వతి పుష్కరాలల్లో పుణ్యస్నానం చేశారు. పుష్కరాలకు వెళ్లిన భట్టి దంపతులకు వేద పండితులు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం త్రివేణి సంఘమంలో భట్టి దంపతులు పుణ్యస్నానం ఆచరించారు. తర్వాత సరస్వతి మాత నదికి ప్రత్యేక పూజలు చేసి పట్టు చీరతో సారే అప్పజేప్పారు.

వివరాలు 2లో



# వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్

- సిరిసిల్లలో భూభారతిపై అవగాహన
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

సిరిసిల్ల,మే16: వేములవాడకి కొత్తగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిరిసిల్లలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన

వివరాలు 2లో

# మంత్రి కొండా సురేఖ నిజాలు మాట్లాడారు

- ☛తెలంగాణలో కాంగ్రెస్ కమిషన్ సర్కార్
- ☛ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన కెటిఆర్
- ☛తన వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేస్తున్నారన్న సురేఖ



/హైదరాబాద్,మే16: వరంగల్‌లో గురువారం మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్య లు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. మం త్రులు డబ్బులు తీసిన తర్వాతే ఫైళ్లపై సంతకాలు పెడతారని ఆమె చెప్పిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా శుక్రవారం స్పందించారు. కొండా సురేఖ మాట్లాడిన కొన్ని నిజాలకు అభినందనలు అని, తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ కమిషన్ సర్కార్ నడుస్తోం దని విమర్శించారు. 30 శాతం కమిషన్ లేకుం డా ఫైళ్లపై మంత్రులు సంతకాలు పెట్టరని వారి సహచర మంత్రులే చెబుతున్నా

వివరాలు 2లో

## ధాన్యం కొనుగోళ్లకు
# పక్కాగా ఏర్పాట్లు

☛రైతులు దిగులు చెందాల్సిన పనిలేదు☛మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ



రాజన్న సిరిసిల్ల,మే16:తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకి సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎక్కడైనా ఏదైనా మస్య ఉంటే తెలియ చేయాలని అన్నారు. జిల్లాలోని వేములవాడ అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో సివిల్ సప్లయ్, వరి ధాన్యం కొనుగోలుపై మంత్రులు, సీఎస్, జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో జరుగుతున్న వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లు, దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తుంది అన్నారు. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎస్ తో పాటు- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ జరిగిందని పేర్కొన్నారు. అయితే, అధిక తూకం లేకుండా, ధాన్యం తరలింపుకు రవాణా ఇబ్బందులు రాకుండా.. చర్యలు తీసుకోవడంతో పాటు- పేమెంట్ ఆలస్యం కాకుండా వెంట వెంటనే రైతుల ఖాతాల్లో పడేలా చర్యలు

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పిల్లలమర్రి చెంత... అందాల భామల కేరింత

(మొదటి పేజీ తరువాయి)

టూరిస్ట్ ప్లేసులను సందర్శించారు. తెలంగాణ చరిత్రను తెలిపే శిల్పాలను పరిశీలించారు. పురావస్తు మ్యూజియాన్ని, రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. మే 17న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ స్పోర్ట్స్ ఫినాలే ఉండనుంది. మే 17న తెలంగాణ ఎక్స్ పీరియం ఎకో టూరిజం పార్క్ సందర్శన, తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్, కల్చరల్ ఈవెంట్. మే 19న కం-టె-స్టెంట్ల స్టేట్ సెక్రటేరియట్ టూర్, ట్యాంక్ బండ్, అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ విజిట్. మే 20, 21న టీ- హబ్ ఆధ్వర్యంలో కాంటినెంటల్ ఫినాలే. మే 21న శిల్పారామంలో ఆర్ట్స్, క్రాఫ్ట్స్ సెషన్ ఉంటుంది.

# కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)

భట్టి సరస్వతి నది హారతి కార్యక్రమంలో పాల్గొని వీక్షించారు. భట్టి పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు- చేశారు. గురువారంనుంచి సరస్వతి పుష్కరాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎంకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సరస్వతి నదిలో మంత్రులతో కలిసి రేవంత్ రెడ్డి పుణ్యస్నానమాచరించారు. తర్వాత ఏకశిలా విగ్రహాన్ని ఆవిష్కరించి.. సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. కాగా, ఈ నెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజులపాటు- సరస్వతీనది పుష్కరాలు వైభవంగ జరగనున్నాయి . ఈ సమయంలో సరస్వతి నదితీరంలో పితృదేవతలకు పిండ ప్రదానం చేస్తారు. ఏ నదిలో పుష్కరాలు జరుగుతున్నాయో ఆ నదిలో పవిత్ర స్నానాలు ఆచరిస్తే పాపాల నుంచి విముక్తి కలుగుతుందని పండితులు చెబుతున్నారు. ప్రస్తుతం సరస్వతి నది పుష్కరాలకు సిద్ధమవుతుంది. తెలంగాణలోని కాళేశ్వరంలో సరస్వతినదిలో పవిత్ర స్నానాలు చేసేందుకు లక్షలాది మంది భక్తులు సిద్ధమవుతున్నారు. ఈ పుష్కరాలు కాళేశ్వరం ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పెంచుతుంది. -టె-ంపుల్ టూరిజంపై తెలంగాణ ప్రభుత్వం చూపిస్తున్న ఆసక్తిని కూడా ప్రతిబింబించే అవకాశం ఉంది. భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు- చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణా రాష్ట్రంలోని కాళేశ్వరంలోని త్రివేణీ సంగమంలోను సరస్వతీ నదీ పుష్కరాలు జరుగుతాయి.

# ఆపరేషన్ సిందూర్‌తో భారత్ శక్తి చాటాం

(మొదటి పేజీ తరువాయి)

చేశాయని అమిత్ షా ఈ సందర్భంగా తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత చోటు-చేసుకున్న మన అత్యంత కీలకమైన ఆపరేషన్ సిదూర ప్రధాని మోడీ చెక్కుచెదరని రాజకీయ చిత్తశుద్ధికి, మొక్కవోని ధక్షతకు నిదర్శనం అయిందని పేర్కొన్నారు. ఇక్కడ ప్రారంభం అయిన మల్టీ ఏజెన్సీ సెంటర్ దేశ ఇంటలి జెన్స్ బ్యూరో పరిధిలో పనిచేస్తుంది. 26/11 ముంబై దాడుల తరువాతి క్రమంలో దేశంలో పలు స్థాయిల నిఘా సమాచార వ్యవస్థల మధ్య సత్వర సమగ్ర రీతి సమన్వయానికి ఈ మల్టీ ఏజెన్సీ సెంటర్ ఏర్పాటు- జరిగింది. సకాలంలో సమాచారం సేకరించడం తరువాతి క్రమంలో పలు సంస్థల సమన్వయంతో తీసుకోవల్సిన చర్యల గురించి ఆలోచించి తాత్సారం లేకుండా స్పందించడం ఈ ఏజెన్సీ ముఖ్య ఉద్దేశం అన్నారు.

# హరీష్ రావు నివాసానికి కెటిఆర్

## - అమెరికాకు కవిత ప్రయాణం

/హైదరాబాద్,మే16: తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా, మాజీ మంత్రి, సిద్ధిపేట్ ఎమ్మెల్యే హరీశ్ రావు నివాసానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. ఈ సందర్భంగా దాదాపు రెండు గంటల పాటు- హరీష్ రావుతో సమావేశం అయినట్లు- తెలుస్తుంది. తాజా రాజకీయలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. దీంతో పాటు హరీష్ రావు తండ్రి ఆరోగ్య పరిస్థితిని కూడా కేటీఆర్ అడిగి తెలుసుకున్నట్లు- తెలుస్తుంది. అయితే, మరోవైపు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు ప్రయాణమై వెళ్ళనున్నారు. తన కుమారుడి గ్రాడ్యుయేషన్ కార్యక్రమం కోసం ఆమె అమెరికాకు వెళ్తున్నారు. ఇప్పటికే యూఎస్ లో కవిత భర్త అనిల్ ఉన్నారు. ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఇటువంటి సమయంలో కేటీ-ఆర్, హరీశ్ రావు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో ఉత్కంఠ రేపుతుంది. కాగా శుక్రవారం

# రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

పెరుగుతుందని, 2034-35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని అధికారులు వివరించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు. గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది అన్నారు. 2025-26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగు తుందని అంచనా వేశారు. 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు- ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది అన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టులకు విద్యుత్ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు- ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను లెక్కలోకి తీసుకోవాలి.. కొత్తగా ఏర్పాటు- చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ ను దృష్టిలో పెట్టు-కుని ముందుకు కొనసాగాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది.. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నా మని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైనా దృష్టి సారించాలి.. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు- చేయాలని ఆయన తెలిపారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు.. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు- చేయాలని సూచించారు. అలాగే, సెక్రటె-రియట్, నెక్లస్ రోడ్, కేబీఆర్ పార్కు లాంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను అందుబాటులోకి తీసుకు రావాలని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం

- అసలు సినిమా చూస్తామంటే చూపిస్తాం
- ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం
- మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక
- భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి

భుజ్, మే 16: దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాక్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆపరేషన్ సిందూర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు చూసిందంతా ఓ ట్రైలర్ మాత్రమేనని అన్నారు. శుక్రవారం భుజ్ ఏయిర్‌బేస్‌లో రాజ్‌నాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ అధికారులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ.. ' ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ఇప్పటి వరకు చూసిందంతా ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినపుడు ప్రపంచం మొత్తానికి పూర్తి సినిమా చూపిస్తాం. పాకిస్తాన్‌ను ఇప్పుడు ప్రొబేషన్ పీరియడ్‌లో పెట్టాము. పాక్ తన బుద్ధి మార్చుకుంటే పర్లేదు. లేకపోతే కఠినమైన శిక్షలు వేస్తాం' అని అన్నారు. ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏయిర్‌ఫోర్స్ అధికారుల పని తీరును పొగడటానికి తనకు మాటలు సరిపోవటం లేదన్నారు. యావత్ దేశం తరపునుంచి మరోసారి ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాకిస్తాన్ గడ్డమీద ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను మీరు ఎలా ధ్వంసం చేశారో ప్రపంచం మొత్తం చూసింది. తర్వాత కూడా వారి ఏయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. భారత్ యుద్ధ నియమాలు, టెక్నాలజీ మారిందని ప్రపంచానికి మీరు చాటి చెప్పారు. ధైర్య, సాహసాలకు ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ ప్రతీకగా నిలిచింది. ఏయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌కు నా కృతజ్ఞతలు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు' అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. గురువారం జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా పాకిస్తాన్‌పై ఫైర్ అయ్యారు. పాకిస్తాన్ దగ్గర ఉన్న అణు బాంబులను లాక్కోవాలని ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశారు. పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గుజరాత్‌లోని భుజ్ వైమానిక దళ సైనికులతో సమావేశమైన కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి వచ్చిన నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలో ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తుందన్నారు. అప్పు చేసి మరీ దాయాది దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టు-కొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని కోరారు. భవిష్యత్తులోనూ ఆ దేశానికి ఎలాంటి సహాయం అందించొద్దని కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు భారత్ అర్ధరాత్రి ఉదయపు వెలుగు ఎలా ఉంటు-ందో చూపించిందని.. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని రాజ్‌నాథ్ అన్నారు. ఈ ఆపరేషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు. భుజ్ వైమానిక స్థావరం అనేక పాకిస్థాన్ డ్రోన్‌లను కూల్చడాన్ని ప్రస్తావిస్తూ.. సైన్యాన్ని ప్రశంసించారు. 1965లోనూ పాకిస్థాన్‌పై మన విజయానికి భుజ్ సాక్షిగా నిలిచిందని గుర్తు చేశారు. ఇదిలావుంటే ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు-) ఆ దేశానికి మంజూరయ్యాయి. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. భారత్ చేసిన వైమానిక దాడుల్లో 14 మంది మసూద్ కుటు-ంబసభ్యులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని ఆ దేశ ప్రధాని పేర్కొన్నారు. కేవలం మసూద్ కుటు-ంబానికి రూ.14 కోట్లు- చెల్లించే అవకాశం ఉంది. అదనంగా భారత్ దాడుల్లో ధ్వంసమైన ఇళ్లను పునర్నిర్మిస్తామని పాక్ ప్రధాని హామీ ఇచ్చారు.

# ధాన్యం కొనుగోళ్లకు పక్కాగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవడం జరుగుతుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రైతులకు ఏమైనా ఇబ్బంది కలిగితే టోల్ ఫ్రీ నెంబర్ కి ఫిర్యాదు చేయండి అని సూచించారు. కానీ, రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు అని కోరారు. ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది.. పంట ఎండి పోయిందనే అవకాశం లేకుండా విద్యుత్ ఇబ్బందులు లేకుండా, నీటిని వాడుకుంటూ పంటలు కాపాడుకున్నాం అన్నారు. మాది రైతుల ప్రభుత్వం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

# ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

- ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బిజెపి తిరంగా యాత్ర
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

/హైదరాబాద్,మే16: భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు నిరూపించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాక్ దిక్కుతోచని స్థితిలో కాళ్ల బేరానికి వచ్చిందని అన్నారు. దాని వైమానిక స్థావరాలు భారత్ దాడిలో ధ్వంసం అయ్యాయని అన్నారు. ఉగ్రవాదులకు ఊతమిస్తే ఇక పాక్ అంతుచూస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారని అన్నారు. ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేద్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉంటుందన్నారు. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో ఎమ్మెల్యేలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇది సైనికులకు ఆత్మస్థయిర్యం నింపేలా, వారికి మద్దతుగా చేస్తున్నదని అన్నారు. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. ఇకపోతే ఈ దాడితో భారత సైనికపాటవాన్ని ప్రపంచం గుర్తించిందని అన్నారు.




# మంత్రి కొండా సురేఖ నిజాలు మాట్లాడారు

(మొదటి పేజీ తరువాయి)

రని, సచివాలయం లోపల కాంట్రాక్టర్లు ధర్నాలు చేయడం చూస్తే, ఈ వ్యవస్థలో కమిషన్ వ్యవహారం ఎంత లోతుగా ఉందో స్పష్టమవు తోందన్నారు. మంత్రుల పేర్లను బహిర్గతం చేసి ప్రజలకు సత్యం చెప్పాలని కొండా సురేఖని కోరుతున్నానని, రేవంత్ రెడ్డి లేదా రాహుల్ గాంధీ, ఈ ఆరోపణలపై విచారణకు ఆదేశిస్తా రా? అంటూ కేటీఆర్ విమర్శల వర్షం కురిపిం చారు. అయితే దీనిపై కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తాను చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తప్పుగా ప్రచారం చేస్తోందని, తన మాటల ఉద్దేశం గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులపైనేనని స్పష్టం చేశారు. పనులకు అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారు అన్నదే నా మాట. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలపై ఎలాంటి విమర్శలు చేయలేదంటూ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారానికి తావు ఇవ్వడం సరైంది కాదని ఆమె పేర్కొన్నారు. ఓ అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ సందర్భంగా తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. వరంగల్‌లోని కృష్ణా కాలనీలో బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రూ.4.5కోట్లతో భవనం నిర్మించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. 'క్లియరెన్స్ కోసం మంత్రుల వద్దకు కొన్ని ఫైల్స్ వస్తుంటాయి. మామూలుగా మంత్రులు అలాంటి ఫైల్స్ వచ్చినప్పుడు డబ్బులు తీసుకుని క్లియరెన్స్ ఇస్తుంటారు. మేం మాత్రం మాకు నయా పైసా ఇవ్వాల్సిన అవసరం లేదు.. సామాజిక బాధ్యతగా స్కూల్‌ను అభివృద్ధి చేయాలని కోరాం' అని ఆమె వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. తన వ్యాఖ్యలు కలకలం సృష్టించడంతో కొండా సురేఖ వివరణ ఇచ్చారు. భారాస ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. ఇలా తప్పుడు ప్రచారం చేయడం సహేతుకం కాదని చెప్పారు. ఏ పని-కై-నా అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారని అన్నానని తెలిపారు.

# వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి చట్టం నలుగురి మధ్యలో నలుగురి కోసం మాత్రమే తయారు చేశారని.. భూ భారతి మాత్రం పేదల చట్టమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా మన భూ భారతి చట్టం మోడల్‌గా తీసుకునే విధంగా ఉంటుందన్నారు. ధరణి చట్టంతో అనాడు పేద ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ప్రతి భూ సమస్యను పరిష్కారమే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 283 సర్వేయర్లు ఉన్నారు. కొత్తగా 6 వేల మంది సర్వేయర్లు ఏర్పాటు- చేస్తున్నామని తెలిపారు. 953 రెవెన్యూ గ్రామాల్లో వీఆర్ఎస్, వీఆర్వోలు ఉండే వారని.. బీఆర్ఎస్ వల్ల వాళ్లంతా రోడ్ల పాలయ్యారని విమర్శించారు. ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తున్నామని చెప్పారు. అనాడు భూ సమస్య వస్తే కోర్టుకి వెళ్లాల్సి ఉండేదని.. కానీ ఇప్పుడు మన దగ్గరే సమస్య పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 1500 అప్లికేషలు వచ్చాయని.. అవి జూన్ 2 వరకు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతాయన్నారు. మీ సమస్యలు చెబితే రెవెన్యూ అధికారులు మీ దగ్గరికే వస్తారని.. ఇందిరమ్మ ప్రభుత్వంలో

# విక్రమరావు మరణం జర్నలిస్టుల ఉద్యమానికి తీరని లోటు

**-ఆయన జీవితం ఈ తరం పాత్రికేయులకు ఆదర్శం**
**-సంతాపసభలో పలువురు వక్తలు**
**-విక్రమ రావుకు ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టు నేతలు**





**హైదరాబాద్,** జాతీయ జర్నలిస్టుల ఉద్యమ నాయకుడు,సీనియర్ పాత్రికేయుడు దివంగత కోటంరాజు విక్రమరావు అకాల మరణం జర్నలిస్టుల ఉద్యమానికి తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. సామాజిక స్పృహ, ప్రజాస్వామ్య నైతిక విలువలతో యాభై ఏండ్లు జర్నలిస్టుగా పని చేసి దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల సాధనకై అనేక పోరాటాలు చేసిన విక్రమ్ రావు జీవితం పాత్రికేయులకు ఆదర్శమని అన్నారు. విక్రమ్ రావు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు పాత్రికేయులు కృషి చేయాలని కోరారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే), తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయగాన సభలో దివంగత కె.విక్రమ్ రావు సంతాపసభ జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ సంతాపసభలో ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్,తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, సీనియర్ పాత్రికేయుడు గౌరీశంకర్, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్, గుడిగె రఘు, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొని విక్రమ్ రావు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..జర్నలిస్టుల ఉద్యమానికి అంకితమై గత 60 సంవత్సరాలుగా పాత్రికేయ సమాజానికి సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి విక్రమ్ రావు అని కొనియాడారు. తెలుగువాడైన విక్రమ్ రావు జాతీయ అంతర్జాతీయ స్థాయి పాత్రికేయుడుగానే కాకుండా ఆ స్థాయి యూనియన్ లీడర్ గా ఎదిగిన గొప్ప నాయకుడని అన్నారు. జర్నలిస్టుల ఉద్యమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించారని వారు పేర్కొన్నారు. 1950లో ఢిల్లీలో ఏర్పడిన ఐఎఫ్ డబ్ల్యూజే వ్యవస్థాపకుల్లో విక్రమ్ రావు కీలకపాత్ర పోషించారని, దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలలో యూనియన్ విస్తరించి జర్నలిస్టుల సమస్యలపై అనేక ఉద్యమాలు నడిపించారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ..జర్నలిజం వృత్తికే వన్నె తెచ్చిన విక్రమ రావు.. ఈ తరం జర్నలిస్టులకు మార్గదర్శకులని అన్నారు. విక్రమ రావు మరణించే వరకు ఆయన కలం,గళం ఆగలేదని, సమాజం కోసం కలం, జర్నలిస్టుల హక్కుల కోసం గళం కొనసాగించారని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే నుంచి అనేక జర్నలిస్టు సంఘాలు పుట్టుకొచ్చినా, ఈ సంఘాన్ని చీల్చాలనే కుట్రలు ఎందరు చేసినా విక్రమ్ రావు నేతృత్వంలో చెక్కుచెదరకుండా దేశవ్యాప్తంగా బలపడిందని అన్నారు. జర్నలిస్టుల హక్కుల పై నలభై ఏళ్లు పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిన ఘనత విక్రమరావుదే అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు, జర్నలిస్టు సంఘాల నాయకులు కె.పాండురంగారావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు, దామెర జగదీశ్వర్, బొల్లం శ్రీనివాస్, తూము వెంకటరామకృష్ణ,జె.ఉదయ్ భాస్కర్ రెడ్డి,అశోక్ గౌడ్, పర్వతాలు,గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొని విక్రమ రావుకు నివాళులర్పించారు.

## శ్రీవారికి బంగారు కఠి, వరద హస్తాలు విరాళం





**తిరుమల,16 మే :** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి శుక్రవారం ఉదయం భారీ బంగారు కానుక విరాళంగా అందింది. కలకత్తాకు చెందిన శ్రీ సంజీవ్ గోయెంకా రూ.3.63కోట్లు విలువైన 5.267 కేజీల బంగారంతో వజ్రాలు, రత్నాలతో పొదిగిన కఠి, వరద హస్తాలను చేయించి స్వామివారికి సమర్పించారు. ఈ మేరకు తిరుమలలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి ఆభరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, బొక్కసం ఇన్ ఛార్జి శ్రీ గురురాజస్వామి,ఇతరఅధికారులు పాల్గొన్నారు.

## ఛలో ట్యాంక్ బండ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**చంద్రారెడ్డి మాజీ చైర్మన్ బిజేపీ నాయకులు**



**కీసర మండల :** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించనున్న 'చలో ట్యాంక్‌బండ్' కార్యక్రమానికి కుల, మత, పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బీజేపీ నాయకులు కౌకుట్ల చంద్రారెడ్డి పిలుపునిచ్చారు.రాంపల్లి చౌరస్తా నుండి సాయంత్రం ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. భారత సైనికులు దేశం కోసం చేస్తున్న కృషిని యావత్ ప్రపంచం కొనియాడుతోందని, వారికి సంఘీభావంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రపంచ దేశాలు ప్రశంసిస్తున్నాయని, ఆయనకు మద్దతుగా ఈ కార్యక్రమానికి అందరూ తరలిరావాలని కౌకుట్ల చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశభక్తిని చాటే ఈ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## పదవ తరగతిలో 550మార్కులు తెచ్చుకున్న విద్యార్థినిలకు ఉచిత విద్యను అందిస్తున్న కళాశాల డైరెక్టర్

**నాగండ్ల రవికుమార్**



**16మే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** గోదావరిఖని కార్మిక క్షేత్రంలో నీ కార్పొరేట్ విద్యను విద్యార్థినిలకు అందిస్తున్న కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల 12 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థినిలకు విద్యార్థులకు 10 తరగతిలో లో 550 మార్కులు వచ్చిన విద్యార్థులకు ఉచిత ఇంటర్మీడియట్ ఫస్టియర్ లో ఎంపీసీ బైపిసి సిఈసి కోర్సులలో 140 మంది విద్యార్థులకు ఇంటర్ ఎడ్యుకేషన్ ఉచితంగా విద్యను అందించడానికి ముందుకొచ్చిన గొప్ప మనసున్న మహారాజ్ విద్యార్థినిలకు ఇంత చక్కటి గొప్ప శుభవార్త కల్పిస్తున్న కృష్ణవేణి వికాస్ డైరెక్టర్ నాగండ్ల రవికుమార్ సార్ కి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని విద్యార్థిని తల్లిదండ్రులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు

## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, కీసరలో విజయోత్సవ సభ



**కీసర, మే 15(న్యూస్ 9):** సీబీఎస్ఈ బోర్డు పరీక్షల్లో విద్యార్థులు సాధించిన అద్భుత విజయాలను పురస్కరించుకుని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, కీసరలో విజయోత్సవ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జ్ఞానానికి ప్రతీకగా దీపప్రజ్వలనతో ప్రారంభమైంది. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీలత చన్నప్రగడ ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను అభినందిస్తూ, ఉపాధ్యాయుల నిబద్ధతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంవత్సరంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో 20 మందికి పైగా విద్యార్థులు సెంటం మార్కులు సాధించడం విశేష ఆకర్షణగా నిలిచింది. తన ప్రసంగంలో ఆమె విద్యార్థుల భవిష్యత్ అభిరుచి దృష్ట్యా కెరీర్ కౌన్సెలింగ్, పోటీ పరీక్షల సన్నద్ధత కార్యక్రమాలు, నైపుణ్యాల ఆధారిత శిక్షణ కార్యక్రమాలను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల వీడియో సందేశాలు ప్రసారం చేయగా, అందులో వారు తమ అనుభవాలు, కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఉన్నత ఫలితాలు సాధించిన విద్యార్థులు: బంగ్లా ఈశ్వర్ సాయి %-% 95 శాతం, వై.ఎస్.ఎల్. మేఘనా %-% 95శాతం, డోంకా ఓం సాయి స్వరూప్ %-% 94శాతం, సుయశ్ మల్హారి హబ్బు %-% 94శాతం, శీలం సువర్షిత %-%92శాతం, బూర్గు ఇక్షికా %-% 92 శాతం మార్కులు సాధించారు. విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల తమకు ఎంతో నేర్పిందని తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయోత్సవ సభ, విద్యార్థుల ప్రతిభను గౌరవించడమే కాక, వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన సమాహార వేదికగా నిలిచింది.

## మానవత్వానికే మచ్చా... ఈ సంఘటనా

**చెత్త కుప్పలో అప్పుడే పుట్టినా మగ శిశువు మృత దేహం...**



**కాప్రా మండల /** మేడ్చల్ జిల్లా కాప్రా మండల అంబేద్కర్ నాగర్ ఈరోజు సాయంత్రం ఐదు గంటల సమయంలో అమానవీయ సంఘటన జరిగింది. అమ్మా తనానికే మచ్చా కలిగించే సంఘటన...మాతృత్వం మంటకలిసినా సంఘటన..మాతృత్వానికి దూరమై కొందరు బాధపడుతుంటే ఇలా కొందరు అమ్మాతనాన్ని మంటలో కలిపే ఇంకొందరు.అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో ఈరోజే పుట్టిన ఒక శిశువు మృతదేహం చనిపోయి ఉన్నాడని ఏరియాలో ఉన్న పొలిస్ పట్రోల్ కి స్థానికులు సమాచారం అందించగా అక్కడికి ఏరియాలో ఉన్న పోలీస్ సిబ్బంది వెళ్లి విచారించగా అక్కడ ఈరోజే పుట్టినాటువంటి ఒక మగ శిశువు మెడకు (పేగు)బొడ్డుతాడు చుట్టి ఉండి చనిపోయి ఉన్నాడు. వెంటనే అట్టి బాబుని 108 అంబులెన్స్ ని పిలిచి చూపించగా అప్పటికే చనిపోయింది అని తెలిపారు. వెంటనే అంబులెన్స్ లో అట్టి మగ శిశువును గాంధీ హాస్పిటల్ మార్చురీ కి తరలించడం జరిగింది. ఇట్టి విషయంపై ఆ ఏరియా ఉన్న పెట్రోల్ కారు 1సిబ్బంది ద్వారా ఫిర్యాదు స్వీకరించి కేసు దర్యాప్తు చేయడం జరుగుతుంది. అని తెలిపారు.

## లక్ష్మీపురం ప్రాంతంలో బస్టాండ్ రోడ్లు పలు అభివృద్ధి పనులకు సహకరిస్తున్న అధికారులకు కాంగ్రెస్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి కందుల సతీష్ ప్రత్యేక కృతజ్ఞతలు



**16 మే న్యూస్ నైన్ పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు ప్రభావిత ప్రాంతం 14 డివిజన్లోని పలు సమస్యలపై 2 జి ఎం గారికి సిఫారసుతో ఆర్జి టు సంబంధించిన అధికారులు 14వ డివిజన్ లక్ష్మి పురం ప్రాంత సమస్యల పరిష్కార పరిశీలనకు వచ్చిన ధనుంజయ్ డిజిఎం సివిల్ మరియు నరేష్ సివిల్ సూపర్వైజర్ అధికారులు 8వ కాలనీ మెయిన్ రోడ్డు మరియు గోదావరిఖని వెళ్లే దారి మధ్యలో లక్ష్మి పురం సంబంధించిన ప్రాంతంలో ఒక బస్ షెల్టర్ మరియు ఎర్రగుంట చెరువు పైన రోడ్డు ఫార్మేషన్ మరియు రోడ్డు నిర్మించాలని మరియు సింగరేణి ఓసిపి వ్యర్థ నీరు చెరువులోకి మళ్లించాలని మరియు ఈ ప్రాంతంలో బోర్ వెల్స్ ఏర్పాటు చేయాలని అన్నగారు ఆదేశించడం జరిగింది సింగరేణి అధికారులకి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఈ ప్రాంత ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు కందుల సతీష్ జిల్లా అధికార ప్రతినిధి మాజీ కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్ మహమ్మద్ గౌస్, కుంట సది ,కనకరాజు తిరుమల్, రాజు పాల్గొన్నారు

## దివంగత రాజిరెడ్డి ఆశయ సాధనకే నా కృషి : ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ఆర్





**హైదరాబాద్, మే 16(న్యూస్ 9)** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ఆశయాలు ఫలించేందుకు తన వంతు బాధ్యతను నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రాజిరెడ్డి స్మృతిలో ఉప్పల్, చిలుకానగర్, చర్లపల్లి డివిజన్లలో వివిధ సంతాప సభలు నిర్వహించగా, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "నా సోదరుడు రాజిరెడ్డి ప్రజల కోసం జీవించిన గొప్ప వ్యక్తి. ఆయన చూపిన మార్గంలోనే సాగుతూ, ప్రజాసేవలో నా జీవితాన్ని అంకితమిస్తాను," అని హామీ ఇచ్చారు. చిలుకానగర్ సభలో బిఆర్ఎస్ నేత క్యామ మల్లేష్ కురుమ, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు దుబ్బ నర్సింహా రెడ్డి, గోనె అర్జున్, బీజేపీ నేతలు ధర్మారెడ్డి, గోనె ప్రభాకర్ రెడ్డి, ఇతర పార్టీల నేతలు, అభిమానులు పాల్గొన్నారు.చర్లపల్లి సభలో ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, వలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలలో రాజిరెడ్డి సేవలు పట్ల గౌరవభావన, ప్రజల పట్ల నిబద్ధత స్పష్టంగా కనిపించాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు గారు



**వరంగల్ జిల్లా..** వరంగల్ ఉర్సుగుట్ట ఆకుతోట కన్వెన్షన్ హాల్ నందు మాజీ కార్పొరేటర్ మేడిది రజిత - మధుసూదన్ గార్ల కుమార్తె సుష్మా - యశ్వంత్ రావు ల వివాహా మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు....

## ఎంఎంటీఎస్ సేవలు బలోపేతం చేయాలి: ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



**ఉప్పల్, మే 16(న్యూస్ 9):** మెట్రో రైల్ ఛార్జీలు పెరిగిన నేపథ్యంలో, నగర ప్రజలకు మరింత ప్రత్యామ్నాయంగా ఎంఎంటీఎస్ రైలు సేవలను మెరుగుపరచాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను కలిసి పలు కీలక అభివృద్ధి సూచనలు చేశారు. హైదరాబాద్‌లో పలు ప్రాంతాలను కలుపుతూ నడుస్తున్న ఎంఎంటీఎస్ ట్రైన్‌ల సంఖ్యను పెంచి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. అలాగే ఎన్ఎఫ్‌సీ వద్ద బ్రిడ్జ్ విస్తరణ మరియు మౌలాలి రైల్వే స్టేషన్ ఆధునీకరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చర్లపల్లి రైల్వే టర్మినల్ ను ప్రధాన ప్రయాణికుల కేంద్రంగా అభివృద్ధి చేయాలనీ, అక్కడ కనీస సౌకర్యాలు కల్పించేందుకు జిహెచ్ఎంసి, ఆర్టీసీ, ఐడీసీ మరియు రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఇతర రైల్వే ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. నగరంలోని ఉపనగర రైలు సేవలు బలోపేతం కావడం వల్ల మధ్యతరగతి, సామాన్య ప్రజలకు ప్రయాణం సులభతరం అవుతుందని ప్రభాకర్ అభిప్రాయపడ్డారు.

## నల్లమలలో నిశ్శబ్ద నరమేధం!

**నల్లమల** ఆదివాసీ చెంచులు లేకుండా చేసేందుకు కావాలనే పొగబెడుతున్నారనే తీవ్ర అభియోగాలను ప్రభుత్వం ఎదుర్కొంటున్నది. క్షేత్రస్థాయిలో చెంచుల దయనీయ పరిస్థితిని చూస్తుంటే అది నిజమేనని స్పష్టమవుతున్నది. అడవిలో పెద్దపులికి కూడ భయపడని చెంచులు.. ఫారెస్టు అధికారులను చూసి నిట్టనిలువునా వణికిపోతున్నారు. శత్రుత్వ భావంతో ఉన్న ఫారెస్టు శాఖకే కాంగ్రెస్ ప్రభుత్వం చెంచు సంక్షేమం కోసం పనిచేసే ఐటీడీఏ పీవో బాధ్యతలు అప్పగించడం మరింత విస్మయం కలిగిస్తున్నది. ప్రభుత్వ నిర్ణయం గిరిపుత్రుల చావుకొచ్చింది. యుక్త వయసులోనే నెత్తురుడిగి, ఒంట్లో సత్తువ లేని ఆడబిడ్డలు నెత్తిన బిందెలు, చంకన చంటిబిడ్డలతో కొండలు ఎక్కిదిగుతూ నీటితడి కోసం తండ్లాడుతున్న హృదయ విదారక దృశ్యాలు చెంచుపెంటల్లో కనిపిస్తున్నాయి. మాడు పగిలే ఎండలో మూడు నాలుగు కిలోమీటర్లు తూట్లు పొడిచిన ప్రభుత్వానికి.. పెంటకో మంచినీటి బోరు వేసి చెంచులకు గుక్కెడు నీళ్లు చెప్తున్నది. మండువేసవిలో వన్యప్రాణుల దాహం తీర్చడం కోసం దట్టమైన అడవిలో నీటి గుంతలు (ఫారెస్ట్ శాఖ పరిభాషలో సాసర్‌పిట్స్) ఏర్పాటు చేస్తారు. అభయారణ్యంలో 1,100 సాసర్‌పిట్లు ఏర్పాటు చేసినట్టు డీఎఫ్‌వో కమ్ ఐటీడీఏ పీవో నివేదికలు చెప్తున్నాయి. దాహానికి తట్టుకోలేక గిరిజనులు ఆ సాసర్‌పిట్లలోని నీటితో గొంతు తడుపుకున్నా పాపమేనట! ఫారెస్టు అధికారులు వారిని జంతువుల కంటే హీనంగా హింసిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

## శ్రీవారికి బంగారు కఠి, వరద హస్తాలు విరాళం





**తిరుమల,16 మే** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి శుక్రవారం ఉదయం భారీ బంగారు కానుక విరాళంగా అందింది. కలకత్తాకు చెందిన శ్రీ సంజీవ్ గోయెంకా రూ.3.63కోట్లు విలువైన 5.267 కేజీల బంగారంతో వజ్రాలు, రత్నాలతో పొదిగిన కఠి, వరద హస్తాలను చేయించి స్వామివారికి సమర్పించారు. ఈ మేరకు తిరుమలలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి ఆభరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, బొక్కసం ఇన్ ఛార్జి శ్రీ గురురాజస్వామి,ఇతరఅధికారులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అకాల వర్షాలతో కుదేలు



ఏ ప్రభుత్వం వచ్చినా అన్నదాతలను ఆదుకోవడం లేదన్నది అర్థం అయ్యింది. అకాల వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు లబోదిబోమంటున్నా అధికారులు మాత్రం రైతుల వద్దకు వెళ్లడం లేదు. మార్కెట్ కమిటీలు ఉన్నా ఉత్తిదే అని తేలింది. మంత్రులు ప్రకటనలకే పరిమితం అయ్యారు. ఇటీవల ధాన్యం అకాల వర్షాలకు పూర్తిగా తడిసిపోయింది. అలాగే ధాన్యం కొనుగోళ్లు చురుకుగా సాగడం లేదు. గత ప్రభుత్వం ప్రచారార్భాటం చేసిందే తప్ప కొనుగోళ్లపై చిత్తశుద్ధి ప్రకటించలేదు. ఇప్పుడేమో ధర్నాలు, ఆందోళనలకు బిఆర్ఎస్ పిలుపునివ్వడం సిగ్గుచేటు. ఇకపోతే కాంగ్రెస్ కూడా అదే దారిలో నాడుస్తోంది. క్షేత్రస్థాయిలో మార్కెటింగ్ సిబ్బందిని పంపి ధాన్యం మొత్తాన్ని కొనేలా ప్రణాళికలు సిద్ధం చేయలేదు. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడం అన్నదాతలకు కష్టంగా మారింది. ఇప్పటికే ధరల హెచ్చు తగ్గులతో తీవ్రంగా నష్టపోతుండగా, పంటను అమ్ముకోలేని పరిస్థితి నెలకొంది. వరి, వేరుశనగ, జొన్న,మక్క జొన్న ఇలా పంట ఏదైనా కొనుగోళ్లు సక్రమంగా లేవు. మిల్లుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. కొన్నిచోట్ల రైతులు మార్కెట్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేయగా వ్యాపారులను అడగాలని సూచించారు. రైతులు మిల్లుల వద్దకు వెళ్లి కొనుగోలు చేయాలని కోరగా కొందరు నిరాకరించారు. ఓ వైపు మబ్బులు కమ్ముకొస్తున్న వేళ ఉదయం నుంచి సాయంత్రం వరకు చూసి ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో చేసేదేమీ లేక జిల్లాల్లో వేరుశనగ రైతులు మళ్లీ బస్తాల్లో నింపుకొని ఇళ్లకు తీసుకెళ్లారు. పంట పండించడం ఒక ఎత్తయితే పంట అమ్ముకోవడం మరో ఎత్తవుతున్నది. మార్కెట్‌లో వేరుశనగను ఎవరూ ఖరీదు చేయకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. మిల్లుల వద్దకు వెళ్లి అడిగితే తక్కువ ధరకు కొంటామంటున్నరు. ఎకరానికి 10 క్వింటాళ్లకు పైగా దిగుబడి రావాల్సి ఉండగా, 5 క్వింటాళ్లే వచ్చింది. దిగుబడి తగ్గి నష్టపోగా, ధర లేకపోవడం, వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో సాగుచేయడం భారంగా మారుతోంది. పెట్టిన పెట్టుబడి రాక ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. మద్దతు ధర చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైంది. ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో అకాల వర్షానికి వడ్ల బస్తాలు తడిసి ముద్దయ్యాయని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ధాన్యం తూకం వేయకుండా, తూకం వేసిన ధాన్యం తరలించకుండా నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయని, రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం తడుస్తున్నదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటాల సంఖ్య పెంచి లారీల కొరత తీరుస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నారు. తామే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం పది రోజుల నుంచి తూకం చేయడం లేదు. సొసైటీ వాళ్లను అడిగితే రైస్‌మిల్లర్లు వద్దని చెబుతున్నారని సమాధానం ఇస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి మా రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ధాన్యం కొనకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసింది. మొలకలు వస్తున్నాయి. అధికారులు స్పందించి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాల్సి ఉంది. ఇకపోతే ఇటీవల కురిసిన అకాల వర్షం రైతులకు అపార నష్టం మిగిల్చింది. పలు గ్రామాల రైతులు విక్రయానికి తీసుకొచ్చిన జొన్నలతోపాటు తూకం వేసిన జొన్న బస్తాలు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. జొన్నలను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చామని, తూకం వేసిన అనంతరం లారీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని రైతులు తెలిపారు. జొన్న బస్తాలను తరలించేందుకు ఒక్కో బస్తాకి రూ.10-రూ.20 తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రం అంతటా ఇదే దుస్థితి నెలకొంది. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టి రైతులకు ఊరట కల్పించాల్సి ఉంది. ఇకపోతే గత నాలుగేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న రైతన్నలకు వాతావరణశాఖ శుభవార్త అందజేసింది. ఈ ఏడాది ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉంది. మే 27ననే నైరుతి రుతుపవనాలు రానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.. వాతావరణశాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం నమోదు కావచ్చని అంచనా వేసింది. ఆగస్టు-సెప్టెంబరు నాటికి ఎక్కువ వర్షపాతం నమోదు కావచ్చని వెల్లడించింది. వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. గతేడాది నైరుతి రుతుపవనాలు రాక ఆలస్యం కావడంతోపాటు..దేశంలోనూ వివిధ ప్రాంతాలకు ఆలస్యంగా విస్తరించడంతో తొలకరి జల్లుల కోసం రైతులు కళ్లు కాయలు కాసే వరకు ఎదురు చూశారు. పైగా నైరుతి రుతుపవనాల ప్రభావం కూడా తొలినాళ్లలో పెద్దగా లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండుతున్న ఎండాకాలం ప్రజలందరికీ వాతావరణశాఖ చల్లటి కబురు పంపింది. నైరుతి రుతుపవనాలు ఇప్పటికే అండమాన్‌ను తాకాయి. ఇప్పటికే వర్షాలు లేక జలాశయాలన్నీ ఖాళీ అయ్యాయి. రుతుపవనాలు రాకతో విస్తరంగా వర్షాలు కురవనున్నాయి. సరైన సమయంలో రుతుపవనాలు పలకరిస్తే....సకాలంలో పంటలు వేయడం వల్ల ఆ తర్వాత వచ్చే తుపాన్‌లు, వరదల నుంచి పంటను కాపాడుకునే అవకాశం ఉంది. వాతావరణశాఖ తెలిపిన చల్లని కబురుతో రైతుల ముఖంలో వెలుగులు నిండాయి. ఇప్పటికే పంటపొలాలను సిద్ధం చేసుకుని వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. మనదేశంలో నైరుతి రుతుపవనాల వల్లే విస్తరంగా వర్షాలు కురుస్తాయి. వర్షాధార పంటలకూ ఇవే ఆధారం. దేశంలో జూన్, జులై నెలలో పడే వర్షాలే అత్యంత కీలకం. సాధారణంగా నైరుతి రుతుపవనాలు కొంచెం అటు, ఇటుగా జూన్ తొలివారంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయి. గతేడాది జూన్ 8న రాగా...ఈసారి వారం రోజులు ముందుగానే పలకరించనున్నాయి. ఒకసారి కేరళలోకి ప్రవేశించిన తర్వాత వారం పదిరోజుల్లోనే దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. తెలంగాణ ఏపీ భూభాగంపైకి విస్తరించి సమృద్ధిగా వర్షాలు కురిపిస్తాయి. వర్షాధార పంటలపైనే ఆధారపడే తెలుగు రాష్ట్రాల ప్రజలకు నైరుతి రుతుపవనాల రాక ఎంతో కీలకం. అనుకున్న సమయం కన్నా ఆలస్యం కావడం వల్ల తొలినాళ్లలో వర్షాలు లేక ఇబ్బందిపడిన రైతులు... ఆ తర్వాత పంటలు చేతికొచ్చే సమయంలో కుంభవృష్టితో మరోసారి నష్టపోయారు. ఈసారి సకాలంలో వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ కబురుతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి.

## బిజెపి అన్ని విధాలుగా బలంగా ఉంది

- ఇండియా బ్లాక్ బలపడితేనే ఎదుర్కొగలం
- మాజీ మంత్రి చిదంబరం వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,మే16:** భారతీయ జనతాపార్టీ అన్ని విధాలుగా బలంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కొనియాడారు. అదే సమయంలో విపక్ష ఇండియా బ్లాక్ భవిష్యత్తుపై అనుమానం వ్యక్తంచేశారు. కూటమిలో అనిశ్చితి నెలకొన్న విషయం వాస్తవమేనని అంగీకరించారు. అయితే ఇండియా బ్లాక్ బలంగా ఉంటనే బిజెపికి చెక్ పెట్టడం సాధ్యమని అన్నారు. ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చిదంబరం మాట్లాడుతూ.. ఇండియా బ్లాక్ చెక్కుచెదరకుండా ఉంటే చాలా సంతోషం. కానీ అది బలహీనంగా కనిపిస్తోంది. కానీ అది పుంజుకోవడానికి సమయం ఉంది. అదే భాజపా విషయానికొస్తే.. వ్యవస్థీకృతంగా బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ కూటమి బలంగా ఉండాల్సిందేనంటూ..అందులోని పార్టీలో మరింత పారదర్శకంగా నిలబడాల్సి ఉందన్నారు. నా అనుభవం, చరిత్ర చూస్తే.. ప్రతి విభాగంలోనూ పటిష్టంగా ఉన్న భాజపా లాంటి పార్టీ మరొకటి లేదు. ప్రతి వ్యవస్థను నియంత్రించగల, స్వాధీనం చేసుకోగల శక్తి కలిగిఉంది. అలాగే దానిని సవాలు చేయాలంటే.. విపక్ష కూటమి అన్ని విభాగాలను మెరుగుపరచుకోవాలి. ఈ పరిస్థితుల్లో 2029 ఎన్నికలు అత్యంత కీలకమని చిదంబరం అభిప్రాయపడ్డారు. దీనిపై భాజపా స్పందించింది. వరుస ఓటములు కాంగ్రెస్‌ను బాధించాయని ఆ పార్టీ నేత అమిత్ మాలవీయ ఎద్దేవా చేశారు. చిదంబరం అంచనా ప్రకారం.. విపక్ష కూటమిలో అనిశ్చితి ఉంది. భాజపా బలమైన పార్టీ. కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదని రాహుల్ గాంధీ అత్యంత సన్నిహితులకు కూడా తెలుసని మరో నేత ప్రదీప్ బండారీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ ఎప్పటికీ ఇక కోలుకోలేదన్నారు. అది నిఅబడడం అన్నది కల్ల అన్నారు.

## కుటుంబ బంధాలకు విలువేదీ?

- పండగల వేళ మాత్రమే ఇది సరికాదు



**విజయవాడ,మే16:** ఏ వ్యక్తికైనా బలం... బలగం... తన కుటుంబం. కుటుంబం అంటే పెద్ద బలగం అని, స్నేహితులు, బంధువుల సమూహం అని అర్థం. ఇటీవల వచ్చిన బలగం సినిమా... కుటుంబ ప్రాధాన్యతని, కుటుంబంలోని వ్యక్తులంతా కలిసివుంటే...అదే బలగం అని చెప్పింది. మనం ఎంతగా కుటుంబానికి కట్టుబడి ఉంటున్నామో ఆలోచించాలి. ఒకరోజు గడిచిపోయింది. ఎక్కడా బంధాలపై పెద్దగా భావనకానరావడం లేదు. కేవలం పండగల సందర్భంలో హడావిడి చేస్తున్నాం. దీనిని అధిగించేందుకు గ్రామాల్లో పునాఇ ఉండాలి. అప్పుడే మన సంసారాలు బాగుడతాయి. నా ఇంటి పేరు ప్రపంచం/ ప్రజలే నా కుటుంబం/ వెదజల్లుతా దిగ్దిగంతం/ అభ్యుదయ సుగంధం అప్పుడు నా జీవితమే ఒక ప్రబంధం' అంటారు సినారె. సంతోషం, బాధ, దుఃఖం, ప్రేమ, అనుబంధాలు, కలహాలు, ఆత్మీయతలు ఇవన్నీ ఒకేచోట కలిసుండేదే కుటుంబం. భిన్న రకాల మనస్తత్వాలు, అభిప్రాయాలున్న వ్యక్తులను ఒకేచోట అనుబంధంగా మర్చేస్తుంది కుటుంబం. మన భారతీయ కుటుంబం.. అంతులేని శక్తికి, బలానికి సూచికగా నిలుస్తోంది. పిల్లల ఆనందాన్ని తమ సంతోషంగా భావించే తల్లిదండ్రులు, కన్నవారి కలలను సైతం నెరవేర్చాలనే తపన పిల్లలది. ఇలా ఎల్లప్పుడూ ప్రేమ ఆత్మీయతలతో కలిసుండేది ఫ్యామిలీ. ఇక మన భారతీయ సంప్రదాయంలో ఉమ్మడి కుటుంబాలు ప్రత్యేకం. మే 15అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం. మరి ఈరోజును ఎందుకు జరుపుకుంటారు.. 1983లో ఐక్యరాజ్య సమితి చూపు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కుటుంబాల వైపు మళ్లింది. ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్, సోషల్ డెవలప్ మెంట్ కమిషన్ అప్పటి సెక్యూరిటీ జనరల్ కుటుంబాల సమస్యలు, వారి అవసరాల గురించి మరింత అవగాహన పెంచుకోవాలను కుంది. మే 29, 1985న ఆమోదించిన తీర్మానంలో కౌన్సిల్ సిఫారసు పై జనరల్ అసెంబ్లీ అభివృద్ధి పక్రియలో కుటుంబాలు అనే అంశాన్ని కూడా చేర్చారు. డిసెంబర్ 1989లో ప్రతి సంవత్సరం మే 15న జరుపుకునే అంతర్జాతీయ కుటుంబ దినోత్సవాన్ని ప్రకటించింది. ఉమ్మడి కుటుంబాల్లో వలె కలిసి మెలిసి ఉండే మనసు కానీ, మనుషులు కానీ లేకుండా పోయారు. పెండ్లయిన వెంటనే వేరు కాపురాలు పెట్టుకొని జంటలుగా ఉండి కూడా మొబైల్ ఫోన్ పట్టుకొని ఒంటరైపోతున్నారు. సలహాలిచ్చే పెద్దవారు లేక, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు రాక, బాధలను పంచుకునే బంధువులు లేక ఒంటరిగా మారుతున్నారు. చిన్న సమస్యలకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇక్కడే ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యం తెలిసి వస్తున్నది. కుటుంబ వ్యవస్థతో మన సంస్కృతిని పిల్లలకు అందజేయడం, ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడం చేయాలి. ఇదే మానవీయ సమాజ ఉన్నతికి మూలం...అందుకు ప్రతి ఒక్కరూప్రతిన పూనాలి.

## పాక్‌తో దూరంగా తాలిబన్ ప్రభుత్వం

- జైశంకర్‌తో విదేశాంగ మంత్రి చర్చలు
- కలసివస్తున్న అంతర్జాతీయ పరిణామాలు

**న్యూఢిల్లీ,మే16:** భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది.ఇటీవల జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తాలిబన్ ప్రభుత్వం ఖండించిన సంగతి తెలిసిందే. అయితే, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ సంచలన ఆరోపణలు చేసింది. భారత్ ప్రయోగించిన ఓ క్షిపణి అఫ్గాన్ భూభాగంలో పడినట్లు తప్పుడు ప్రచారం చేసింది. దీన్ని కాబూల్ ఖండించింది. తమకు ఎలాంటి హాని జరగలేదని, అదంతా అవాస్తవమేనని తాలిబన్ రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. అటు న్యూదిల్లీ కూడా పాక్ ప్రచారాన్ని తిప్పికొట్టింది. ఈక్రమంలో తాజాగా అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంలో తాత్కాలిక విదేశాంగ మంత్రిగా ఉన్న ఆమిర్‌ఖాన్ ముత్తాఖీతో.. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఫోన్‌లో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడాన్ని జైశంకర్ స్వాగతించారు. ఈవిషయాన్ని కేంద్రమంత్రి 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తాలిబన్ ప్రభుత్వంతో న్యూదిల్లీ మంత్రిత్వ స్థాయి చర్చలు జరపడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అఫ్గాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్‌తో మంచి సంభాషణ జరిగింది. పహల్గాం ఉగ్రదాడిని ఆయన ఖండించడం హర్షణీయం. భారత్-అఫ్గానిస్థాన్ మధ్య విభేదాలు సృష్టించేందుకు ఇటీవల అవాస్తవ, నిరాధార ప్రచారం



జరిగింది. దాన్ని ఆయన తోసిపుచ్చడాన్ని స్వాగతిస్తున్నా. అఫ్గాన్ ప్రజలతో మా స్నేహబంధాన్ని కొనసాగిస్తాం. వారి అభివృద్ధికి నిరంతర మద్దతు అందిస్తాం. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశంపై మేం చర్చలు జరిపామని జైశంకర్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 2021 ఆగస్టులో అఫ్గాన్‌లో తాలిబన్ పాలన ఏర్పడిన సంగతి తెలిసిందే. ఆ ప్రభుత్వాన్ని భారత్ అధికారికంగా గుర్తించనప్పటికీ దౌత్య సంబంధాలు మాత్రం కొనసాగిస్తోంది. ఈ ఏడాది జనవరిలో దుబాయ్ వేదికగా ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి. మరోవైపు, అఫ్గాన్‌లో అల్‌ఖైదా, ఐసిస్, తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ వంటి ఉగ్రముఠాల ఉనికిపై న్యూదిల్లీ ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా తాలిబన్ మంత్రితో జైశంకర్ చర్చలు జరపడం తాజా పరిస్థితుల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. పాక్ ఒంటరి అయ్యిందనడానికి ఇది కూడా కీలక పరిణామంగా చూడాలి

## తెలంగాణలో 18 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రజలకు బిగ్ అలెర్ట్. రాగల 4 రోజులపాటు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇవాళ పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఉపరితల చక్రవాత ఆవర్తన ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణలోని 18 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరో 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. రాగల నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇవాళ భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. అంతేకాక పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు నమోదవుతాయని స్పష్టం చేసింది.ఈ మేరకు తెలంగాణలోని 18 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరో 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా గంటకు 50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసింది. అగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతోనే వర్షాలు కురుస్తున్నట్లు స్పష్టత నిచ్చింది.ఇక హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో ఈ రోజు ఉదయం నుంచే వర్షం మొదలైంది. నిన్న రాత్రి, తెల్లవారు జామున కొన్ని జిల్లాల్లో వర్షం పడింది. ఈరోజు ఉదయం చిన్నగా ప్రారంభమైన వర్షం.. ఆ తర్వాత కొద్దిసేపటికి జోరందుకుంది. హైదరాబాద్ నగరవ్యాప్తంగా మరికొన్ని గంటల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.

## మళ్ళీ బంగారం ధరల షాక్ తెలుగు రాష్ట్రాల్లో నేడు ధరలిలా



**హైదరాబాద్ :** బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయని సామాన్య ప్రజలు సంతోషపడే లోపే మళ్లీ బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. ఈరోజు ప్రధాన నగరాలలో బంగారం ధరలలో పెరుగుదల నమోదయింది. మే మాసం ప్రారంభమైన నాటి నుంచి కాస్తో కూస్తో బంగారం ధరలు తగ్గుతూనే వస్తున్నాయి. అయితే తాజాగా నేడు బంగారం ధరలలో పెరుగుదల నమోదయింది. ఈరోజు దేశవ్యాప్తంగా బంగారం ధరలు ఏ విధంగా ఉన్నాయో ప్రస్తుతం చూద్దాం.దేశంలో నేడు పెరిగిన బంగారం ధరలునేడు దేశంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95,130 రూపాయలుగా ఉంది. 10 గ్రాముల 22 క్యారెట్ల 87 వేల 200 రూపాయలుగా ఉంది. నేడు బంగారం ధర 24 క్యారెట్ల బంగారానికి 1200 రూపాయలు, 22 క్యారెట్ల బంగారానికి 1100 రూపాయలు మేర పెరిగింది.దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర 95 వేల 250 రూపాయలుగా, 22 క్యారెట్ల బంగారం ధర 87 వేల 350 రూపాయలుగా కొనసాగుతుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87 వేల 200 రూపాయలుగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95 వేల 130 రూపాయలుగా కొనసాగుతుంది.ఏపీ, తెలంగాణాలలో బంగారం ధరలు ఇలాఏపీ తెలంగాణ రాష్ట్రాలలో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87,200 గా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95,130 రూపాయలుగా నేడు విక్రయం అవుతుంది. చెన్నైలో బంగారం ధరలు నేడు పెరిగిన లెక్కల ప్రకారం 10గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర 87, 200, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 95,130 రూపాయలు వద్ద కొనసాగుతుంది.

వెండి ధరల పరిస్థితి ఇలాదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఢిల్లీ లో కాస్త బంగారం ధర ఎక్కువగా ఉంది. అయితే నేడు బంగారం ధరలు పెరిగినప్పటికీ వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్న పరిస్థితి కనిపిస్తుంది. ఈరోజు కిలో వెండి రేటు ఒక లక్షా ఎనిమిది వేల వద్దకు చేరింది. దేశవ్యాప్తంగా వెండి ధరలు ఒకే విధంగా ఉన్నప్పటికీ ఢిల్లీలో మాత్రం కేజీ వెండి ధర 97 వేల రూపాయల వద్ద విక్రయం అవుతుంది.

# టీటీడీ ఆగస్టు కోటా టికెట్ల



**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. బుధవారం నాడు 63,208 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 32,951 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.72 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది .కాంప్లె క్సుల్లో..వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. శిలాతోరణం వరకు క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 14 నుంచి 16 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్‌లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.

ఈ ఏడాది ఆగస్టు నెలకు సంబంధించిన 300 రూపాయల ప్రత్యేక దర్శనం, వసతి గదులు, ఆర్జిత సేవలకు సంబంధించిన కోటా టికెట్ల విడుదల వివరాలను టీటీడీ అధికారులు వెల్లడించారు.ఆర్జిత సేవలు..ఆగస్టు నెలకు సంబంధించి- శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్లు ఈ నెల 19వ తేదీన ఉదయం 10 నుంచి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. రెండు రోజుల పాటు అంటే 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు అవి తెరిచి ఉంటాయి. లక్కీ డిప్ ద్వారా ఈ టికెట్లు పొందిన భక్తులు 21 నుండి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే వారికి టికెట్లు మంజూరవుతాయి.ఆర్జిత సేవలు..శ్రీవారి కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ, సాలకట్ల పవిత్రోత్సవాల టికెట్ల కోటా ఆన్‌లైన్ బుకింగ్ ఈ నెల 22వ తేదీన ఉదయం 10 గంటలకు ఓపెన్ అవుతాయి. అలాగే- వర్చువల్ విధానంలో శ్రీవారి ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణలో పాల్గొనదలిచిన వారి కోసం అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు బుకింగ్ అందుబాటులో ఉంటుంది.

## జగన్ కోటరీలో ఆ ఇద్దరి 'కీ'లక నేతల అరెస్ట్ ఇక తప్పదా



**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాం విచారణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. లిక్కర్ స్కాం లో వైసీపీ ముఖ్య నేతలకు ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే సిట్ పలువురిని అరెస్ట్ చేసి విచారణ కొనసాగిస్తోంది. ఎంపీ మిథున్ రెడ్డితో సహా పలువురిని ఇందులో విచారణ చేసింది. కాగా, జగన్ కోటరీలో కీలకంగా పని చేసిన ఇద్దరిని సిట్ విచారిస్తోంది. ఈ ఇద్దరు ముందస్తు బెయిల్ కోసం సుప్రీంను ఆశ్రయించారు. కాగా, వారి ముందస్తు బెయిల్ పిటీషన్ ను సుప్రీం తోసి పుచ్చింది. దీంతో, ఇక ఈ ఇద్దరి విషయంలో సిట్ నిర్ణయం పైన ఉత్కంఠ కొనసాగుతోంది.సుప్రీం తిరస్కరణఏపీ లిక్కర్ కేసులో నిందితులుగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డికు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం లిక్కర్ కేసు దర్ యాప్తు కొనసాగుతున్నందువల్ల ముందస్తు బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది. కాగా కృష్ ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డిలకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు గతంలో హైకోర్టు నిరాక రించింది. దీంతో వారు హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పార్థీవాలా నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈరోజు విచారణ జరిగింది. లిక్కర్ కేసులో ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు అవుతుందని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది.ఈ క్రమంలో కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డిలకు ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వడం కుదరదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఇప్పటికే లిక్కర్ కేసులో ఈ ఇద్దరు సిట్ విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో సిట్ 33 మందిని నిందితులుగా పేర్కొంది. అయిదు గురిని అరెస్ట్ చేసింది. తాజాగా, భారతీ సిమెంట్స్ శాశ్వత డైరెక్టర్ బాలాజీ గోవిందప్పను ఈకేసులో కర్ణాటకలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకుంది. కేసులో బాలాజీ గోవిందప్పను ఏ33గా నిందితుల జాబితాలో సిట్ చేర్చింది. ఇప్పుడు సుప్రీం కోర్టు ముందస్తు బెయిల్ తిరస్కరించిన ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ అధికారులు దాదాపు 10 గంటలకుపైగా విచారించారు.ఈ ఇద్దరి విచారణ సమయంలో వైసీపీ హయాంలో కుటుంబీకులు, బంధువులు, సన్నిహితులు, బినామీల పేరిట సిట్ అధి కారులు ప్రశ్నించారు.

# పాక్ ఉప ప్రధాని నవ్వులపాలు కన్ఫ్యూజ్ చేసుకోకుండా కమిట్ అయితే అంతే



**పాకిస్థాన్:**ఇటీవల అంతర్జాతీయ మీడియాతో మాట్లాడిన పాకిస్థాన్ రక్షణ మంత్రి... ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ కు చెందిన ఫైటర్ జెట్ లను తమ సైన్యం కూల్చేసిందని చెప్పుకున్న సంగతి తెలిసిందే. దీనికి ప్రూఫ్ ఉందా అని అడిగిన యాంకర్ ప్రశ్నకు సమాధానంగా... సోషల్ మీడియాలో అలా ప్రచారం జరుగుతుంది అని చెప్పి కార్టూన్ అయిపోయారు. దానికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది.

ఈ నేపథ్యంలో తాజాగా పాకిస్థాన్ ఉప ప్రధాని, ఆ దేశ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ నవ్వులపాలయ్యారు. ఆన్ లైన్ లో పబ్లిష్ అయ్యిందని చెప్పుకున్న ఓ మీడియా కథనాన్ని పార్లమెంట్ లో చదివి వినిపించారు. ఆ కథనంలో... పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ ను విదేశీ మీడియా ప్రశంసించిందని ఉండటంతో.. ఉత్సాహంతో దార్ చెలరేగిపోయారు. అయితే.. అది ఫేక్ న్యూస్ అని తెలియడంతో కార్టూన్ అయిపోయారు!అవును... భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో పాక్ కు ముచ్చెమటలు పట్టేసిన సంగతి తెలిసిందే. మోడీ చెప్పినట్లు ఆ వార్ లో పాక్ ఏ ఒక్క రౌండ్ లోనూ గెలవలేదనే చెప్పుకోవాలి. అలాంటి పాకిస్థాన్ గురించి అంతర్జాతీయ మీడియా సంస్థలు తెగ పొగిడాయని ఒక కథనం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... బ్రిటన్ కు చెందిన డైలీ టెలిగ్రాఫ్ ఓ కథనాన్ని ప్రచురించినట్లు ప్రచారం జరిగింది.ఇందులో భాగంగా.. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ వ్యవహరించిన తీరును ప్రశంసిస్తూ ఆ కథనం కనిపించిందంట. దీంతో... గగనతల రారాజు పాక్ ఎయిర్ ఫోర్స్ అని విదేశీ మీడియా కీర్తించిందంటూ ఇషాక్ దార్ భ్రమపడ్డారు.. అనంతరం ఆ వార్తను నేరుగా పార్లమెంట్ లో చదివి వినిపించారు. కట్ చేస్తే అది ఫేక్ అని తేలింది.అసలు డైలీ టెలిగ్రాఫ్ ఆ హెడ్ లైన్ తో ఎలాంటి కథనం ప్రచురించలేదు. పాకిస్థానీయులే ఏఐ తో తప్పుడు వార్తను సృష్టించి, ఆత్మవంచన చేసుకుంటున్నారు! అయితే.. అది నేరుగా పాక్ ఉప ప్రధానే నిజమని నమ్మి, పార్లమెంట్ లో చదివి వినిపించారు. ఈ సమయంలో తాము అలాంటి హెడ్ లైన్ ఏదీ పెట్టలేదని డైలీ టెలిగ్రాఫ్ స్పష్టం చేసింది.ఇదే సమయంలో... పాకిస్థాన్ దేశ మీడియా సంస్థ డాన్ న్యూస్ సైతం ఇదే విషయాన్ని తెలిపింది.. పాకిస్థాన్ పార్లమెంట్ లో ఆయన చేసిన వ్యాఖ్యల్ని ఖండించింది. ది డైలీ టెలిగ్రఫ్ అలా ంటి కథనాలను ఎప్పుడూ ప్రచురించలేదని తేల్చింది. దీంతో... పాక్ ప్రధానిపై నెటిజన్లు సెటైర్లు పేలుస్తున్నారు. ఓయ్... కాస్త చూసుకోబడ్లే... అంటూ కామెంట్ చేస్తున్నారు. కార్టూన్లు అయిపోవడం పాక్ నేతలకు కొత్తేమీ కాదని స్పందిస్తున్నారు

# 'నాన్నా బుజ్జి' 'బుజ్జి' కమీషన్లు 'నాన్న'సెటిల్‌మెంట్లు



**కృష్ణాజిల్లా:**రాజకీయంగా దూకుడుగా ఉండే ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఓ నియోజకవర్గం.. రాజధాని అమరావతికి అత్యంత సమీపంలో ఉంటుంది. పైగా.. దీనిని రాజధాని ప్రాంతంలో కలపాలన్న ప్రతిపాదన కూడా ఇటీవల తెరమీదకి వచ్చింది. దీంతో ఇక్కడ రియల్ ఎస్టేట్ పుంజుకుంది. దీనిని అదునుగా చేసుకున్న ఓ ఎమ్మెల్యే రంగంలోకి దిగిపోయారు. తన నియోజకవర్గంలోని రియల్ ఎస్టేట్ రంగంలో ప్రముఖులుగా ఉన్నవారితో భేటీ అయ్యారు. అన్నీ బుజ్జి చూసుకుంటాడని చెప్పారు.ఇది జరిగి వారం అయింది. అత్యంత రహస్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో ఆయన భేటీ అయి.. చర్చ లు జరిపారు. "మీరు ఎలా అయినా.. చేసుకోండి మేం సహకరిస్తాం. మా చెప్పినట్టు చేయాలి. అంతే" అని ఒకే ఒక్క షరతు విధించారు. అయితే.. రియల్ ఎస్టేట్ వ్యాపారులు సాధారణంగా ఇచ్చే మామూళ్లే కదా అనుకున్నారు. కానీ.. తీరా బుజ్జి రంగంలోకి దిగినాక.. పరిస్థితి మొత్తం యూటర్న్ తీసుకుందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు లబోదిబోమంటున్నారు.ప్రతి గజానికీ లెక్కగట్టి.. కమీషన్లు ఇవ్వాలని సదరు బుజ్జి డిమాండ్ చేస్తున్నారు.ఇక, ఇసుక, మట్టి వ్యవ హారాల్లో వచ్చే మామూలు.. ఇచ్చే మామూళ్లు మామూలేనని తేల్చి చెప్పారు. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు... ఇదెక్కడి అన్యాయం అంటూ.. విషయాన్ని దృష్టికి తీసుకువచ్చారట. ప్రస్తుతం ఈ వ్యవహారం.. సదరు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక, ఎమ్మెల్యే గారు సెటిల్ మెంట్ల లో బిజీగా ఉన్నారని మరోటాక్ వినిపిస్తోంది.సాధారణంగా కోర్టుల వద్ద పరిష్కారం కాని.. కేసులు, మధ్యవర్తుల ద్వారా పరిష్కారం అయ్యే కేసులను ఆయన తన దగ్గరకు తెప్పించుకుని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో కూడా బాగానే చేతులు తడుపుకొంటున్నారని.. సొంత పార్టీ నాయకులు చెవులు కొరుక్కుంటున్నారు. అయితే.. ఫైర్ బ్రాండ్ కావడంతో ఎవరూ నోరు విప్పడం లేదు. అటు బుజ్జి.. ఇటు.. ఎమ్మెల్యే గత నాలుగు మాసాలుగా ఇదే పనిలో ఉన్నారని.. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని అమరావతికి అత్యంత సమీపంలో ఉన్న నియోజకవర్గంలో తమ్ముళ్లు చెబుతున్న మాట.

# వంశీకి మరో రిమాండు ఇంకో 14 రోజులు నో బెయిలు



**గన్నవరం:**వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ కు జైలు కష్టాలు తీరడం లేదు. ఆయనపై నమోదైన ఆరు కేసుల్లో ఐదింటికి బెయిల్ మంజూరు కాగా, ఒక్కటి పెండింగులో ఉన్న విషయం తెలిసిందే. ఈ కారణంగా జైలులో రిమాండు ఖైదీగా ఉన్న వంశీకి ఆ కేసులోనూ నేడో రేపో బెయిలు వస్తుందని ప్రచారం జరుగుతుండగా, నూజివీడు పోలీసులు అనూహ్యంగా మరో కేసు తెరపైకి తెచ్చారు. గన్నవరం నియోజకవర్గం బాపులపాడులోని నకిలీ ఇళ్ల పట్టాలు ఇచ్చి మోసం చేశారనే ఆరోపణలతో కేసు నమోదు చేసిన నూజివీడు పోలీసులు శుక్రవారం పీటీ వారెంటుపై అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరో కేసులో రిమాండ్ విధించింది న్యాయస్థానం. దీంతో ఆయనపై నమోదైన కేసుల సంఖ్య ఏడుకు చేరింది. మొత్తం 5 కేసుల్లో బెయిల్ సంపాదించుకున్న వల్లభనేని మరో రెండు కేసుల్లో బెయిల్ తెచ్చుకుంటే కానీ, విడుదలయ్యే పరిస్థితి కనిపించడం లేదు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆయన పెట్టుకున్న బెయిల్ పిటిషన్ 16వ తేదీ శుక్రవారం విచారణ జరగనుంది. దీనిపై కోర్టు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తుందో కానీ, ఈలోగా నూజివీడు కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది.వంశీ గన్నవరం ఎమ్మెల్యేగా ఉండగా, ఆయన నియోజ కవర్గంలోని బాపులపాడులో ప్రజలకు నకిలీ ఇళ్ల పట్టాలు ఇచ్చి మోసం చేశారనే విషయమై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. దీంతో ఆయన మరో 14 రోజులు రిమాండ్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా ఈ కేసులోనూ ఆయనకు బెయిల్ వస్తేనే బయటపడే పరిస్థితి కనిపిస్తోంది. వంశీపై వరుస కేసులతో ప్రభుత్వం తీవ్ర ఒత్తిడి పెంచుతోందని అంటున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా ఇష్టానుసారం మాట్లాడిన పాపానికి ఆయనపై ప్రతీకారం తీర్చుకుంటున్నారనే ప్రచారం జరుగుతోంది.వంశీపై వరుసగా కేసులు నమోదు చేయడంపై ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసులు, జైలు నుంచి బయటపడే మార్గాలను అన్వేషిస్తున్నారు. వంశీ దుస్థితిపై వైసీపీ కార్యకర్తల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. సుమారు వంద రోజులుగా జైలులో ఉన్న వంశీ బాగా నీరసించిపోయారు.

# ఇక నెలనెలా నిరుద్యోగ లెక్కలు ప్రభుత్వం సంచలన నిర్ణయం



**హైదరాబాద్ :**మనదేశ ఆర్థిక వ్యవస్థలో మరింత పారదర్శకతను తీసుకురావడానికి భారత ప్రభుత్వం ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు వార్షికంగా లేదా త్రైమాసికంగా మాత్రమే విడుదల చేసే నిరుద్యోగ గణాంకాలను ఇకపై నెలనెలా ప్రకటించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ మొట్టమొదటి నెలవారీ నిరుద్యోగ డేటాను రిలీజ్ చేసింది. దీని ద్వారా దేశంలోని శ్రామిక మార్కెట్ తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.ఈ తాజా గణాంకాల ప్రకారం ఏప్రిల్ 2025 నాటికి భారతదేశంలో నిరుద్యోగిత రేటు 5.1శాతంగా నమోదైంది. ఈ సంఖ్య ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశం అంత క్లిష్ట పరిస్థితుల్లో అయితే లేదు. అదే నెలలో యునైటెడ్ స్టేట్స్ నిరుద్యోగిత రేటు 4.2శాతంగా ఉంది. ఇది భారతదేశానికి సాపేక్షంగా దగ్గరగా ఉంది. అయితే, యునైటెడ్ కింగ్‌డమ్‌లో నిరుద్యోగిత రేటు 2021 తర్వాత అత్యధికంగా 4.5శాతానికి పెరిగింది. మరోవైపు, పాకిస్తాన్ అంచనా నిరుద్యోగిత రేటు 7.5శాతానికి చేరుకుంది. ఇది ఆందోళనకరమైన విషయం.భారతదేశం నెలవారీ నివేదికల వైపు అడుగు వేయడాన్ని నిపుణులు ఒక కీలకమైన పురోగతిగా అభివర్ణిస్తున్నారు. క్రమం తప్పకుండా వచ్చే ఈ అప్ డేట్స్ దేశీయ విధాన రూపకల్పనను మెరుగుపరచడమే కాకుండా, ప్రపంచ ఆర్థిక అంచనాలలో భారతదేశ విశ్వసనీయతను కూడా పెంచుతాయి. స్థిరమైన డేటాతో దేశం ఉద్యోగ సంబంధిత సవాళ్లను త్వరగా పరిష్కరించడానికి అవకాశం లభిస్తుంది.ఈ కొత్త విధానం ఆర్థిక విశ్లేషకులకు, పరిశోధకులకు మరింత సమగ్రమైన సమాచారాన్ని అందిస్తుంది. తద్వారా వారు శ్రామిక మార్కెట్‌లోని మార్పులను మరింత లోతుగా అర్థం చేసుకోగలరు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అంచనా వేయగలరు. అంతేకాకుండా, ఈ డేటా ప్రభుత్వానికి ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి సహాయపడుతుంది.

ప్రభుత్వం ఈ చర్య కేవలం డేటా సేకరణ, విడుదలకే పరిమితం కాకుండా, దాని విశ్లేషణ, తగిన చర్యలు తీసుకోవడంపై కూడా దృష్టి సారిస్తుందని భావిస్తున్నారు. నిరుద్యోగిత అనేది ఒక క్లిష్టమైన సామాజిక-ఆర్థిక సమస్య, దీనిని సమర్థవంతంగా పరిష్కరించడానికి సరైన సమయంలో సరైన సమాచారం అందుబాటులో ఉండటం చాలా ముఖ్యం. ఈ కొత్త నెలవారీ నివేదికల ద్వారా భారతదేశం ఈ దిశగా ఒక బలమైన అడుగు వేసింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# పాక్ లో బ్రహ్మోస్ పాత సామెత గుర్తు చేసిన రాజ్ నాథ్



**న్యూఢిల్లీ :**ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అని.. పాక్ కు భారత్ దెబ్బేమిటో చూపించామని.. ఈ ఆపరేషన్ లో భాగంగా... 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టగా.. 30 - 40 మంది పాక్ సైనికులు మృతి చెంది ఉంటారని ప్రభుత్వం చెబుతోంది. ఇదే సమయంలో భారత్ పై దాడికి పాక్ విశ్వప్రయత్నాలు చేసినా.. అవేవీ సక్సెస్ కాలేదని సైన్యం తెలిపింది.ఈ సమయంలో ప్రస్తుతం భారత్ - పాక్ ల మధ్య కాల్పుల విరమణ అంగీకారం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ అంగీకారం ఈ నెల 18వరకూ కొనసాగనుందని అంటున్నారు. ఈ సమయంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్.. గుజరాత్ లోని భూజ్ వైమానిక దళ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా సైన్యంతో మాట్లాడారు. ఈ క్రమంలో పాక్ పై కీలక వ్యాఖ్యలు చేశారు.అవును... భుజ్ ఎయిర్ బేస్ ను సందర్శించిన రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అక్కడ సైన్యాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... భారత బ్రహ్మోస్ క్షిపణి శక్తిని పాకిస్థాన్ కూడా ఇప్పుడు అంగీకరించిందని.. భారత్ లో తయారు చేసిన బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్ కు పట్టపగలు చుక్కలు చూపించిన సామెతను గుర్తుకు తెచ్చిందని అన్నారు.

ఈ సమయంలో రాజ్ నాథ్ తో పాటు ఎయిర్ చీఫ్ మార్షల్ ఎపీ సింగ్ కూడా ఉన్నారు. అక్కడ వీరిరువురూ అధికారులతో సంభాషించారు. ఇదే సమయంలో.. ఆపరేషన్ తర్వాత ప్రిపరేషన్ గురించి సమీక్షించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా స్పందించిన ఏపీ సింగ్... ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత వైమానికి దళం అత్యంత వేగంగా స్పందించిందని ప్రశంసించారు.ఈ సందర్భంగా... ఆపరేషన్ సిందూరు సమయంలో భారత వైమానిక దళం చేసినంది దేశంలో ఉన్నా, విదేశాల్లో ఉన్నా.. భారతీయులంతా గర్వపడేలా చేసిందని.. పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి భారత వైమానిక దళానికి కేవలం 23 నిమిషాలు సరిపోతాయని చూపించామని అన్నారు. ఈ సందర్భంగా సైన్యాన్ని కొనియాడారు.ఇదే సమయంలో... 1965 భారత్ - పాక్ యుద్ధాన్ని గుర్తు చేసుకుంటూ.. నాడు ఈ భుజ్ పాత్ర చాలా కీలకంగా ఉందని అన్నారు. నాడు పాక్ పై మనం సాధించిన ఘన విజయానికి భూజ్ సాక్షిగా నిలిచిందని.. ఇప్పుడు మళ్లీ పాక్ పై విజయానికి అది సాక్షిగా నిలిచిందని.. ఇది ఇక్కడ ఉండటం చాలా గర్వంగా ఉందని అన్నారు.ఐఎంఎఫ్ నిధులు అధికంగా ఉగ్రవాదుల కోసమే!:ఇదే సమయంలో... ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ నాశనం చేసిన ఉగ్రవాద నెట్ వర్క్ ను పాకిస్థాన్ పునర్నించడానికి ప్రయత్నిస్తోందని చెప్పిన రాజ్ నాథ్... ఆ దేశానికి తాజా బెయిలౌట్ ప్యాకేజీని పునరాలోచించాలని అంటర్జాతీయ ద్రవ్య నిధిని కోరారు. ఐఎంఎఫ్ రుణంలో మెజరిటీ భాగాన్ని ఉగ్రవాద మౌలిక సదుపాయాలకు నిధులు సమకూర్చడానికి ఉపయోగించనుందని అన్నారు!ప్రధానంగా... బహవల్పూర్, మురిద్కే లలో ఉన్న లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పునర్నించడానికి పాక్ ప్రభుత్వం ఆర్థిక సహాయం ప్రకటించిందని.. ఐఎంఎఫ్ నుంచి వచ్చే నిధుల్లో గణనీయమైన భాగం ఖచ్చితంగా ఈ ఉగ్రవాద మౌలిక సదుపాయలాకు నిధులు సమకూర్చడానికే ఉపయోగిస్తుందని తెలిపారు.

బ్రహ్మోస్ కంటే చైనా రక్షణ వ్యవస్థ బలహీనం!:ఆపరేషన్ సిందూర్ లో భాగంగా... పాక్ ప్రయోగించిన చైనా మేడ్ క్షిపణులను భారత్ నిర్వీర్యం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా అమెరికన్ అర్బన్ వార్ ఫేర్ నిపుణుడు స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా.. తాజాగా పాక్ పై భారత్.. అటు దాడిలోనూ, ఇటు రక్షణాత్మక వ్యూహంలోనూ ఆదిపత్యాన్ని ప్రదర్శించిందని.. పాక్ పై ఎప్పుడైనా, ఎక్కడైనా దాడి చేయగలమనే సందేశాన్ని పంపిందని అన్నారు.తాజాగా ప్రముఖ జాతీయ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పందించిన కల్నల్ (రిటైర్డ్) జాన్ స్పెన్సర్... పాకిస్థాన్ ఉపయోగించే చైనా వైమానిక రక్షణ వ్యవస్థలు.. భారత్ యొక్క బ్రహ్మోస్ క్షిపణులకు సరిపోలడం లేదని అన్నారు. పాక్ అంతటా దాడి చేయడంతో పాటు, పాక్ డ్రోన్ భారత్ సక్సెస్ అయ్యిందని అన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డికి సుప్రీంలో షాక్

**న్యూఢిల్లీ :**లిక్కర్ స్కాంలో కీలక నిందితులు రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయరెడ్డి, మాజీ సీఎం జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ కోసం వారు పెట్టుకున్న పిటిషన్ ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ దశలో కల్పించుకుని నిందితులకు బెయిల్ ఇస్తే కేసు దర్యాప్తుపై ప్రభావం చూపుతుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. హైకోర్టులో ముందస్తు బెయిల్ కు నిరాకరించడంతో నిందితులు ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అక్కడ ప్రతికూల తీర్పు రావడంతో సిట్ తీసుకుబోయే చర్యలు ఆసక్తి రేపుతున్నాయి.ముందస్తు బెయిల్ నిరాయకరించడంతో మద్యం స్కాంలో నిందితులైన రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయరెడ్డి, మాజీ సీఎం జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి అరెస్టుకు సుప్రీం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లైంది. ప్రస్తుతం నిందితులను సిట్ విచారిస్తోంది. అరెస్టు భయంతో సిట్ విచారణకు తొలుత డుమ్మా కొట్టిన నిందితులు.. ముందస్తు బెయిల్ విచారణ సమయంలో సుప్రీంకోర్టు రక్షణ కల్పించడంతో సిట్ ఎదుటకు వచ్చిన



విషయం తెలిసిందే. గత రెండు రోజులుగా నిందితులను విచారించిన సిట్ అధికారులు, శుక్రవారం కూడా విచారణకు రమ్మని పిలిచారు.ఇలాంటి సమయంలో వారి ముందస్తు బెయిల్ ను సుప్రీంకోర్టు తోసిపుచ్చడంతో ఇప్పుడేం జరగనుందనేది ఉత్కంఠ రేపుతోంది. ఈ రోజు విచారణలోనే ఏ31 ధనుంజయరెడ్డి, ఏ32 క్రిష్ణమోహన్ రెడ్డిని అరెస్టు చేస్తారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో విచారణకు రమ్మని పిలిస్తే ఆ ఇద్దరూ పరార్ అవ్వడంతో ఇప్పుడు వదిలిపెట్టి, వారు తప్పించుకునే అవకాశాలు కల్పించరని అంటున్నారు. న్యాయస్థానాలు కూడా సిట్ చర్యలను సమర్థించేలా తీర్పునివ్వడంతో నిందితుల అరెస్టుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు.పిటిషనర్లకు వ్యతిరేకంగా అన్ని సాక్ష్యాలు ఉన్నాయని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడంతో అరెస్టు నుంచి నిందితులు తప్పించుకోలేరని అంటున్నారు. ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు అవుతుందని సుప్రీంకోర్టు పేర్కొనడమే కాకుండా, రెగ్యులర్ బెయిల్ కు దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో నిందితుల అరెస్టుకు పరోక్ష సంకేతాలిచ్చినట్లేనని అంటున్నారు. సుప్రీం తీర్పుతో సిట్ నిందితులను అరెస్టు చేస్తే ఈ కేసు మరో లెవెల్ కు చేరుకున్నట్లే అంటున్నారు.

# 30 ఏళ్లకే సత్తా చాటిన శాస్త్రవేత్త ఆకాశ్ విజయ రహస్యం వెనుక ఉన్నది ఈయనే



**కర్ణాటక:**భారతదేశపు రక్షణ రంగ చరిత్రలో ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. సరిహద్దులు దాటి వచ్చిన శత్రు ముప్పును సమర్థవంతంగా తిప్పికొడుతూ భారతీయ ఆకాశాన్ని ఒక దుర్భేద్యమైన కోటలా మార్చిన అస్త్రం గురించి తెలుసా? అదే 'ఆకాశ్' క్షిపణి! ఇటీవల జరిగిన 'ఆపరేషన్ సిందూర్'లో ఈ క్షిపణి తన శక్తిని ప్రపంచానికి చాటి చెప్పింది. శత్రువుల డ్రోన్లను, క్షిపణులను పిట్టల్లా కూల్చి, భారత గగనతలాన్ని కాపాడింది. ఈ అద్భుతమైన క్షిపణి వెనుక అద్భుతమైన మేధస్సు, అంకితభావం దాగి ఉన్నాయి. ఆయనే, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ దిగ్గజ శాస్త్రవేత్త ప్రహ్లాద రామారావు!కర్ణాటకలో ఒక విద్యావంతుల కుటుంబంలో జన్మించిన ప్రహ్లాద రామారావు, ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసిన తర్వాత అనేక అవకాశాలు వచ్చినా, ఉన్నత విద్యపై మక్కువతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ చేరారు. అక్కడే, హైదరాబాద్‌లోని డీఆర్డీఎల్ ల్యాబ్‌లో పనిచేసే అవకాశం ఆయన జీవితాన్ని మలుపు తిప్పింది. అక్కడ ఆయన భారత క్షిపణి పితామహుడు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను కలిశారు. ఆ క్షణం నుంచి కలాంను తన గురువుగా భావించి ఆయనతో కలిసి పనిచేయడం ప్రారంభించారు.అబ్దుల్ కలాం నేతృత్వంలోని బృందం 1970ల చివర్లో ప్రతిష్టాత్మకమైన ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిసైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించింది. అగ్ని, పృథ్వీ, ఆకాశ్, త్రిశూల్, నాగ్ వంటి ఐదు క్షిపణి వ్యవస్థలను అభివృద్ధి చేయడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం. ఊహించని విధంగా కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులను కేటాయించింది. 1983లో పూర్తిస్థాయిలో ప్రారంభం కాగా, ఆకాశ్ క్షిపణి వ్యవస్థ అభివృద్ధి బాధ్యతను ప్రహ్లాద రామారావు స్వయంగా స్వీకరించారు. అబ్దుల్ కలాం ఆయనపై పూర్తి విశ్వాసం ఉంచి ఈ కీలకమైన విభాగాన్ని అప్పగించారు. ఆ సమయంలో రామారావు కేవలం 30 ఏళ్ల యువకుడు కావడం విశేషం.ఈ ఐదు క్షిపణి వ్యవస్థల్లో ఆకాశ్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. భూమి నుండి ఆకాశంలోని లక్ష్యాలను ఛేదించే ఈ క్షిపణిపై ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్రం నుంచి కూడా తీవ్రమైన ఒత్తిడి ఉండేది. బడ్జెట్‌లో కూడా దీనికే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. క్షిపణి అభివృద్ధి పూర్తయిన తర్వాత 1990లో పరీక్షలు ప్రారంభమయ్యాయి. అనేక దశల్లో దానిని మెరుగుపరుస్తూ వచ్చారు. 2005 నాటికి అత్యంత వేగంగా దూసుకొస్తున్న లక్ష్యాలను సైతం గుర్తించడంలో ఆకాశ్ అద్భుతమైన కచ్చితత్వాన్ని సాధించింది. తద్వారా భారతీయ రక్షణ వ్యవస్థలో ఒక తిరుగులేని ఆయుధంగా నిలిచింది. దీని వెనుక ప్రహ్లాద రామారావు అలుపెరగని కృషి ఎనలేనిది.ఆకాశ్ క్షిపణిని తన సొంత బిడ్డగా అభివర్ణించే ప్రహ్లాద రామారావు, అది తన లక్ష్యాన్ని కచ్చితత్వంతో తాకడం తన జీవితంలో అత్యంత గర్వించదగిన క్షణాల్లో ఒకటని చెబుతారు. 2000 సంవత్సరంలో డీఆర్‌డీవో నుంచి పదవీ విరమణ పొందిన తర్వాత కూడా ఆయన తన సేవలను కొనసాగించారు. డిఫెన్స్ టెక్నాలజీ యూనివర్సిటీ-పుణె వైస్-ఛాన్సలర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ప్రపంచ ఇంధన సమస్యలకు ఒక విప్లవాత్మక పరిష్కారాన్ని కనుగొనే లక్ష్యంతో కోల్డ్ ఫ్యూజన్ రియాక్టర్‌పై పరిశోధనలు చేస్తున్నారు.తాజాగా పాకిస్థాన్‌పై జరిగిన ఆపరేషన్‌లో ఆకాశ్ క్షిపణి కీలక పాత్ర పోషించడంతో ప్రహ్లాద రామారావు పేరు మరోసారి దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. భారతదేశంలోని అత్యంత గొప్ప శాస్త్రవేత్తలలో ఒకరిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారు. కేవలం ఆకాశ్ క్షిపణి మాత్రమే కాదు, బ్రహ్మోస్ క్షిపణి తయారీలో కూడా ఆయన పాత్ర ఎంతో ముఖ్యమైనది. బ్రహ్మోస్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కూడా ఆయన పనిచేశారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 2015లో ఆయనను పద్మశ్రీ సత్కరించింది.

# మే 9-10 న పాక్ కు భారత్ ఎలా ఎర వేసి, కొట్టిందో తెలుసా

**న్యూఢిల్లీ :**ఆపరేషన్ సిందూర్ కు ప్రతీకారంగా అంటూ మే 6-7 తేదీల్లో భారత్ పైకి వందల కొద్దీ తుర్కియే డ్రోన్లను పాకిస్థాన్ పంపించిన సంగతి తెలిసిందే! ఈ క్రమంలో... భారత్ గగనతల రక్షణ వ్యవస్థలను గుర్తించి వాటిని ధ్వంసం చేయాలని భావించింది. అయితే... భారతదేశ బలమైన ఎయిర్ డిఫెన్స్ పాక్ వ్యూహాన్ని చిత్తు చేసింది. ఈ సమయంలో మే 10న భారత్ వ్యూహాత్మకంగా ముందుకు కదిలింది.. పాక్ ను వణికించేసింది.అవును... మే 9-10 తేదీ రాత్రి వేళల్లో భారత్ లోని పౌర నివాసాలు, స్కూళ్లు, హాస్పటల్స్, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొన్న పాక్.. డ్రోన్లు, ఇతర ఆయుధాలతో దాడి చేసింది. దీంతో... పాకిస్థాన్ కీలక స్థావరాలను ధ్వంసం చేయాలని నిర్ణయించింది. ఈ సమయంలో పాక్ వద్ద ఉన్న హెచ్.క్యూ-9 గగనతల రక్షణ వ్యవస్థ అడ్డంకిగా మారిందని గుర్తించింది.. వెంటనే తన డికాయ్ వ్యూహాన్ని తెరపైకి తెచ్చింది.ఇందులో భాగంగా... వాయుసేన ఫైటర్ జెట్లను తలపించేలా సంకేతాలు పంపే కొన్ని రకాల డ్రోన్ లను గాల్లోకి వదిలింది భారత్. దీంతో... భారత్ ఫైటర్ జెట్లు



దొరికేశాయంటూ పాకిస్థాన్ హెచ్.క్యూ-9, సహా ఇతర రాడార్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను యాక్టివేట్ చేసింది. దీంతో.. వీటిని మొహరించిన ప్రదేశాలను గుర్తించిన భారత్.. ఆత్మాహుతి డ్రోన్లను ప్రయోగించింది.. పాక్ రాడార్ వ్యవస్థను దెబ్బతీసింది.ఈ సమయంలో భారత్ పశ్చిమ కమాండ్ల నుంచి బ్రహ్మోస్ సహా స్కాల్ఫ్, ర్యాపేజ్, క్రిస్టల్ మేజ్ వంటి ఆయుధాలు ప్రయోగించి.. నిరాటంకంగా పాక్ ఎయిర్ బేస్ లపైకి దూసుకెళ్లాయి. ఈ సమయంలో... బలమైన షెల్టర్లు, కమాండ్ సెంటర్లు, రన్ వే లను దెబ్బతీసేపనిని బ్రహ్మోస్ చూసుకొందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. దీంతో.. పాక్ లోని 12 కీలక ఎయిర్ బేసుల్లో 11ను భారత్ దెబ్బతీసిందని పేర్కొంది!కాగా... క్రిస్టల్ మేజ్ అనేవి ఇజ్రాయెల్ కు చెందిన గగనతలం నుంచి ఉపరితలపై ఉన్న లక్ష్యాలను ఛేదించే క్షిపణి! వీటిలో క్రిస్టల్ మేజ్-1 (రాప్టర్), క్రిస్టల్ మేజ్-2(రాక్స్) రకాలను భారత్ వాడుతోంది. వీటి బరువు 1,000 కేజీలు ఉండటంతో పాటు 80 కిలోల పేలుడు పదార్థాలను తీసుకెళ్లగలదు. సుఖోయ్ వంటి యుద్ధ విమానాలు వీటిని ప్రయోగించగలవు. ప్రధానంగా కదిలే లక్ష్యాలను టార్గెట్ చేయడంలో ఇవి దిట్టని చెబుతారు!ఇక ర్యాపేజ్ కూడా ఇజ్రాయెల్ కు చెందిన ఎల్బిట్ సిస్టమ్స్ తయారుచేసింది. ఇది సూపర్ సోనిక్ లాంగ్ రేంజ్ ఎయిర్ టూ గ్రౌండ్ మిసైల్. ఇవి స్పైస్ 2000 బంబుల కంటే ఎక్కువ రేంజ్ ను ఇవ్వగలవు. సుఖోయ్-30, మిగ్-29లు వీటిని ప్రయోగించగలవు!

# రక్షణ బడ్జెట్ పాక్ ను మరింత టెన్షన్ పెట్టేలా కేంద్రం నిర్ణయం



**న్యూఢిల్లీ :**ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్ - పాక్ ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఈ నెల 10న ఇరు దేశాలు కాల్పుల విరమణ అంగీకారానికి వచ్చాయి. ప్రస్తుతం ఈ నెల 18 వరకూ ఈ అంగీకారాన్ని పొడిగించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రక్షణ శాఖ బడ్జెట్ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది.అవును... భారత్ పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణరంగం విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా... ఆ రంగానికి బడ్జెట్ లో అదనంగా రూ.50,000 కోట్లు కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ తాజా పెంపు ఆలోచనకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయని సమాచారం.వాస్తవానికి ఈ ఏడాది రక్షణ శాఖ కేటాయింపుల్లో రూ.6.81 లక్షల కోట్లు ఉన్నాయి. అయితే.. తాజాగా మరో రూ.50,000 కోట్లు కేటాయిస్తే... రక్షణ రంగానికి కేటాయించిన నిధులు సుమారు రూ.7.30 లక్షల కోట్లు దాటనున్నాయి. ఈ అదనపు కేటాయింపులతో సాయుధ దళాలకు అవసరమైన కొనుగోళ్లు, పరిశోధనకు కేటాయించే అవకాశం ఉందని చెబుతున్నారు!ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ లో రక్షణ రంగం కోసం రూ.6.81 లక్షల కోట్లు కేటాయించగా.. ఇది గత ఆర్థిక సంవత్సరం కంటే 9.53% ఎక్కువ. ఇక ఎన్డీయే అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ గత 10 ఏళ్లలో రక్షణ రంగ బడ్జెట్ సుమారు మూడు రెట్లు పెరిగింది. అంటే 2014-15లో ఈ కేటాయింపులు రూ.2.29 లక్షల కోట్లు కాగా.. ఈ ఏడాది రూ.6.81 లక్షల కోట్లు అయ్యింది.కాగా... పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్.. తదనంతరం పరిణామాలు.. పాకిస్థాన్ కంటే భారత రక్షణ వ్యవస్థ సామర్థ్యం పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. పాక్ సంధించిన డ్రోన్లు, క్షిపణులను భారతదేశ గగనతల రక్షణ వ్యవస్థ ఎక్కడికక్కడ నిలువరించింది. ఈ సమయంలో ఎస్-400 సామర్థ్యం గురించి ఆసక్తిర చర్చ నడిచింది.ఈ నేపథ్యంలో మరో రూ.50 వేల కోట్ల అదనపు నిధులను రక్షణ రంగానికి కేటాయించాలని.. వాటిని అవసరమైన ఆయుధాలు, పరికరాల కొనుగోలుతో పాటు అవకాశాలున్నాయని అంటున్నారు.

# రూ.200 బీర్ ఇక రూ.50కే ఇండియాలో పడిపోనున్న బీర్ల ధరలు నిజమెంత

**హైదరాబాద్ :**ఇండియా యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారు కానుందన్న వార్తలు భారతీయ బీర్ ప్రియులలో ఉత్సాహాన్ని నింపాయి. ఈ ఒప్పందం కారణంగా దిగుమతి చేసుకునే బ్రిటిష్ బీర్ ధరలు గణనీయంగా తగ్గుతాయని, ప్రస్తుతం దాదాపు ?200కి లభించే బాటిల్ కేవలం 50కి దొరికే అవకాశం ఉందని కొన్ని వార్తా మాధ్యమాలు, సోషల్ మీడియాలో ఊహాగానాలు విస్తృతంగా ప్రచారమయ్యాయి. అయితే ఈ అతిశయోక్తి అంచనాల పట్ల నిపుణులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.- వాస్తవం ఏమిటి?భారతదేశం-యుకె వాణిజ్య చర్చలు నిజంగానే ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యాలలో ఒకటి బ్రిటిష్ ఆల్కహాలిక్ పానీయాలపై దిగుమతి సుంకాలను తగ్గించడం. ముఖ్యంగా స్కాచ్ విస్కీ , జిన్ వంటి స్పిరిట్స్‌పై ప్రస్తుతం ఉన్న 150% సుంకాన్ని క్రమంగా తగ్గించి, పదేళ్లలోపు 40%కి తీసుకురావాలని ప్రణాళికలున్నాయి. బ్రిటిష్ బీర్‌కు సంబంధించి కూడా ఒప్పందంలో ప్రయోజనాలు ఉంటాయని, అధిక దిగుమతి సుంకం (బహుశా 125% లేదా 150% వరకు ఉండవచ్చు) తగ్గుతుందని చర్చ జరుగుతోంది. అయితే, ఇది స్పిరిట్స్ వలె గణనీయమైన , దశలవారీ తగ్గింపుగా




ఉండకపోవచ్చని, "పరిమిత దిగుమతి సుంకం ప్రయోజనాలు" మాత్రమే ఉంటాయని అధికారులు సూచించారు. ఖచ్చితమైన తగ్గింపు శాతం వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడి కాలేదు.- ?50కి బీర్ అవాస్తవం ఎందుకు?కేంద్ర దిగుమతి సుంకంలో తగ్గింపు ఉన్నప్పటికీ, తుది వినియోగదారు ధర (%వీ్రా%)పై దాని ప్రభావం చాలా పరిమితంగా ఉంటుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం భారతదేశంలోని సంక్లిష్టమైన రాష్ట్ర స్థాయి పన్నుల వ్యవస్థ. ఆల్కహాలిక్ పానీయాలు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి వస్తాయి కాబట్టి, ప్రతి రాష్ట్రం తమ సొంత ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్ లేదా అమ్మకం పన్నును విధిస్తుంది. ఈ రాష్ట్ర పన్నులు తుది రిటైల్ ధరలో అత్యంత కీలకమైన భాగాన్ని కలిగి ఉంటాయి. రాష్ట్రాల వారీగా భారీగా మారుతుంటాయి. అనేక సందర్భాలలో, ఈ రాష్ట్ర పన్నులు ప్రారంభంలో కేంద్ర ప్రభుత్వం విధించే దిగుమతి సుంకం కంటే చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, కేంద్ర దిగుమతి సుంకం తగ్గినా, రాష్ట్ర పన్నులు, రవాణా (లాజిస్టిక్స్), బాట్లింగ్ (స్థానికంగా చేస్తే), రిటైలర్ మార్జిన్ వంటి ఇతర ఖర్చులు తుది ధరను ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. దీని ఫలితంగా, బ్రిటిష్ బీర్ లభ్యత పెరిగినా, ధరలలో కొంత తగ్గుదల ఆశించదగినదే అయినప్పటికీ, ?200 బీర్ కేవలం ?50కి తగ్గడం అనేది ప్రస్తుత పన్నుల, ఖర్చుల నిర్మాణంలో దాదాపు అసాధ్యమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.- దేశీయ పరిశ్రమ ఆందోళనలుదిగుమతి చేసుకున్న బీర్‌పై టారిఫ్‌లు తగ్గడం దేశీయ భారతీయ బీర్ పరిశ్రమలో కూడా ఆందోళన కలిగిస్తోంది. బ్రిటిష్ బీర్ ధరలు కొంత తగ్గితే, పోటీ పెరిగి తమ మార్కెట్ వాటాపై ప్రభావం చూపుతుందని స్థానిక తయారీదారులు భయపడుతున్నారు. ఇది "మేక్ ఇన్ ఇండియా" వంటి దేశీయ ఉత్పత్తి కార్యక్రమాలపై ప్రభావం చూపవచ్చని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారతీయ ఆల్కహాలిక్ పానీయాల వాతావరణం కోసం పిలుపునిచ్చాయి.

## మంత్రి లోకేష్ కృషితోనే అనంతపురంకు రెన్యూ ఎనర్జీ




**అనంతపురం:** మంత్రి నారా లోకేష్ గారి చొరవతోనే రెన్యూ ఎనర్జీ ప్రాజెక్టు అనంతపురానికి వచ్చిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత నారా లోకేష్ దావోస్ పర్యటనలో రెన్యూ ఎనర్జీ ప్రతినిధులతో ఒప్పందం చేసుకుని రూ. 22వేల కోట్ల పెట్టుబడితో ప్రాజెక్టును ఏపీకి తీసుకొచ్చారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లి గ్రామంలో రెన్యూ ప్రాజెక్టుకు భూమిపూజ చేసిన అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... స్థానిక యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రైతులకు మంచి కౌవులు అందేలా ఈ ప్రాజెక్టును అనంతపురానికి తీసుకొచ్చినట్లు మంత్రి స్పష్టం చేశారు.పునరుత్పాదక విద్యుత్ పెట్టుబడులకు సంబంధించి గుజరాత్ గాంధీనగర్ లో ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తో రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు వరుస కట్టాయని అన్నారు.గతంలో రాష్ట్ర విభజన అనంతరం పునరుత్పాదక విద్యుత్ రంగంలో రాయలసీమ ప్రాంతంలో సుమారు 7 వేల మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టులను తీసుకొచ్చినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుర్తు చేశారు.ఇదే రాయలసీమలో పుట్టి, సీమ బిడ్డను అని గొప్పలు చెప్పుకునే మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కనీసం ఒక్క మెగావాట్ ప్రాజెక్టును కూడా తీసుకుని రాలేదని, ఇందుకు జగన్ రెడ్డి సిగ్గుపడాలని విమర్శించారు. కూటమి ప్రభుత్వం 2024లో అధికారంలోకి వచ్చిన తరువాత సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తికి రాయలసీమ ప్రాంతం అనువైన ప్రదేశంగా గుర్తించామని పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు రాయలసీమ కేరాఫ్ అడ్రెస్ గా నిలుస్తుందని వివరించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అయితే ప్రకాశం, రాయలసీమ జిల్లాల నుంచి 100 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో ముందడుగు వేస్తున్నామని అన్నారు.

## శ్రీవారి ఆలయానికి టీం ఓనర్ రూ 10 కోట్ల విరాళంతో



**తిరుమల:**తిరుమల శ్రీవారికి భక్తులు ముక్కులు చెల్లించుకోవటం పరిపాటి. గోవిందుడికి భారీగా విరాళాలు ఇస్తుంటారు. శ్రీవారికి భక్తులు నగదు రూపంలో, బంగారం రూపంలో విరాళాలు సమర్పి స్తుంటారు. ఇలా చెల్లించే వారిలో సామాన్యుల నుంచి పారిశ్రామిక దిగ్గజాలు ఉంటారు. ఇక, తాజా గా టీటీడీకీ ఒక ఎన్నారై ఇచ్చిన విరాళం పైన చర్చ జరుగుతున్న సమయంలోనే ఇప్పుడు ఓనర్ గోయెంకా ఏకంగా రూ 10 కోట్ల విలువైన ఆభరణాలను శ్రీవారి కోసం టీటీడీకి అందిం చారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరికి గోయాంక ఈ విరాళాన్ని అందజేశారు.శ్రీవారి ఆలయానికి వచ్చే భక్తులు పెద్ద సంఖ్యలో టీటీడీకి విరాళాలు ఇస్తూ ఉంటారు. నిన్న (గురువారం) ఓ ఎన్ఆర్ఐ కూడా వెంకన్నకు భారీ విరాళం సమర్పించారు. అమెరికాలోని బోస్టన్‌కు చెందిన ఎన్ఆర్ఐ ఆనంద్ మోహన్ భాగవతుల టీటీడీ ట్రస్టులకు కోటి 40 లక్షల రూపాలయను విరాళంగా ఇచ్చారు. ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్, ఎస్వీ విద్యా దాన ట్రస్ట్, ఎస్వీ వేద పరిరక్షణ ట్రస్ట్, ఎస్వీ సర్వశ్రేయస్ ట్రస్ట్‌లకు ఈ మొత్తాన్ని ఎన్ఆర్ఐ విరాళంగా సమర్పించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిని కలిసి విరాళాల చెక్కులను దాత అందజేశారు.ఇక.. ఈ రోజు టీం ఓనర్ సంజీవ గోయెంకా టీటీడీకి భారీ విరాళం ఇచ్చారు. వీటి విలువ దాదాపు రూ 7 కోట్ల వరకు ఉంటుందని చెబుతున్నారు. శ్రీవారి కోసం గోయెంకా శంఖు, చక్రాలు, వరద, కటి హస్తాల ఆభరణాలను సమర్పించారు. ఆలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి గోయాంక ఈ విరాళాన్ని అందజేశారు. శ్రీవారిని కుటుంబ సభ్యులతో గోయెంకా దర్శించుకున్నారు. దైవ భక్తి ఎక్కువగా ఉన్న సంజీవ్ గోయెంకా ఐపీఎల్ మ్యాచ్ ల సమయంలోనూ తనకు దైవం పైన విశ్వాసాన్ని పలు సందర్భాల్లో ప్రదర్శించారు. టీటీడీకి ఇంత పెద్ద మొత్తంలో విరాళం ఇచ్చిన గోయెంకాకు టీటీడీ అభినందించింది.

## ఇంటి వద్దకే రేషన్ పంపిణీ పై ప్రభుత్వం కీలక నిర్ణయం



**అమరావతి:**ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయానికి సిద్దమైంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అందుబాటులోకి తెచ్చిన రేషన్ డోర్ డెలివరీ వ్యవస్థను నిలిపివేసేందుకు కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఈ మేరకు సంకేతాలు ఇచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు కార్యాచరణ ప్రారంభిం చింది. అటు రేషన్ డీలర్లు ఇంటి కే రేషన్ సరఫరా చేసే వాహనాలను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇటు ఎండీయూ ఆపరేటర్స్ తమకు వచ్చే ఏడాది వరకు అవకాశం ఇవ్వాలని పట్టు బట్టుతున్నారు. దీంతో, ఈ నెల 20న జరిగే మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.వాహనాలు ఏం చేద్దాంవైసీపీ ప్రభుత్వ హాయంలో రేషన్ ను ఇంటి వద్దే పంపిణీ చేసేందుకు ప్రత్యేకంగా వాహనాల ద్వారా డెలవరీ వ్యవస్థను ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ వ్యవస్థ రద్దు చేయాలని భావించింది. ఇందులో భాగంగా పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ సమక్షంలో ఆ శాఖ ఉన్నతాధికారులు రేషన్ డీలర్ల సంఘాల ప్రతినిధులతోనూ, ఎండీయూ ఆపరేటర్స్ (ఎండీయూ ఆపరేటర్స్) సంఘ నాయకులతోనూ విడివిడిగా చర్చలు జరిపారు. రేషన్ సరుకుల పంపిణీ కోసం ఎండీయూ వాహనాలను కొనసాగించాలా.. వద్దా అనే అంశం పైన రెండు వైపులా అభిప్రాయ చేసారు.

## కోటంరెడ్డి మార్క్ దూకుడు కొత్త రికార్డు చంద్రబాబు ప్రశంసలు



**నెల్లూరు:**కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా ఉన్న కోటంరెడ్డి కొత్త రికార్డు నెలకొల్పారు. ఏ పార్టీలో ఉన్నా ప్రజల మధ్యనే ఉండే కోటంరెడ్డి కూటమి ప్రభుత్వంలో 175 నియోజకవర్గాలు సాధించలేని అరుదైన ఘనత సాధించారు. దాదాపు 41 కోట్ల 13 లక్షల రూపాయల వ్యయంతో మొత్తం 339 అభివృద్ధి పనులను రికార్డు సమయంలో పూర్తి చేసి అన్ని పనులనూ ఒకే రోజు ప్రారంభించారు. దీంతో, కోటంరెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసిస్తూ లేఖ రాసారు. నియోజకవర్గ ప్రజల్లోనూ కోటంరెడ్డి పనుల విషయంలో దూకుడుగా ఉంటూ పూర్తి చేయటాన్ని అభినందిస్తున్నారు.కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వరుసగా మూడో సారి నెల్లూరు రూరల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గతంలో వైసీపీలో పని చేసిన ఆయన.. 2024లో టీడీపీ నుంచి విజయం సాధించారు. కాగా,నియోజకవర్గంలో ముందస్తుగా టార్గెట్ ఫిక్స్ చేసి మరీ అనుకున్నది సాధించారు. తన నియోజకవర్గంలో శంకుస్థాపనలు చేసిన అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. దీంతో ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా ఒకే సమయంలో 339 అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసారు. కేవలం 60 రోజుల్లో రూ.41 కోట్లతో ఈ 339 రకాల అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. దీంతో, ఈ అరుదైన ఘనత సాధించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని అభినందిస్తూ సీఎం చంద్రబాబు లేఖ పంపారు. దీనికికోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.కాంగ్రెస్‌తో రాజకీయ జీవితం ప్రారంభించిన కోటంరెడ్డి ఏ పార్టీలో ఉన్నా ప్రజలతో మమేకం అయ్యేవారు. పనులు చేయించటంలో ఆయన శైలే వేరు. వైసీపీలో ఉన్న సమయంలోనూ ప్రజా సమస్యల పైన స్పందించకపోవటంతో అధికారులను నిలదీసారు. ప్రభుత్వంలోని పెద్దలతోనూ విభేదించారు. ప్రజా సమస్యల విషయంలో దూకుడుగానే వ్యవహరించే వారు. తన నియోజకవర్గంలో ఒకే రోజులో రికార్డు స్థాయిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. అంతటితో వదల కుండా వాటిని నిరంతర పర్యవేక్షణ కోసం స్కూటీ మీద తిరుగుతూ సూచనలు చేసేవారు. తాజాగా, ఆపరేషన్ సిందూర్ పేరుతో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేశారు.

## బదిలీల వేళ ఉద్యోగులకు కీలక అప్డేట్ ప్రాధాన్యత మినహాయింపులు



**అమరావతి:**ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల బదిలీల పై ఉన్న నిషేధం ఎత్తివేసింది. ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రోజు నుంచి జూన్ 2వ తేదీ వర కు బదిలీల పైన ఉన్న నిషేధాన్ని సడలి స్తున్నట్లు వెల్లడించింది. మినహాయింపులు.. ఖచ్చితంగా బదిలీ లపైనా స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు మార్గదర్శకాలతో జీవో జారీ చేసింది. కాగా.. బదిలీలకు సంబంధించి విభాగాధిపతులే బాధ్యత తీసుకోవాలని ప్రభుత్వం నిర్దేశించింది.మార్గదర్శకాలుజిఏపీలో ఉద్యోగుల బదిలీల పైన ప్రభుత్వం కీలక మార్గదర్శకాలను విడుదల చేసింది. ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన వారికి మార్పు తప్పనిసరని స్పష్టం చేసింది. ఐదేళ్లు పూర్తికాని ఉద్యోగులు కూడా అభ్యర్థనపై బదిలీకి అర్హులే. అలాగే 2026 మే 31లోపు రిటైర్ అయ్యే వారికి బదిలీ ఉండదు. వారిని విజ్ఞప్తిపై లేదా పరిపాలన కారణాలతో బదిలీ చేయొచ్చని మార్గదర్శకాల్లో పేర్కొంది. బదిలీ కోసం ఒక స్టేషన్‌లో అన్ని కేడర్లలో పనిచేసిన కాలాన్ని పరిగణిస్తారని ఉత్తర్వుల్లో తెలిపింది. ఉద్యోగి పనిచేసిన నగరం, పట్టణం, గ్రామంగా పరిగణిస్తారు కానీ కార్యాలయం, సంస్థను పరిగణ నలోకి తీసుకోరని స్పష్టం చేసింది. బదిలీల్లో దృష్టి సమస్యలున్నవారికి ప్రాధాన్యం ఇస్తారు.

## ఫేక్ డెలివరీలతో డోర్‌డాష్‌లో మిలియన్ల మోసం



**హైదరాబాద్ :**ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ డోర్‌డాష్‌ను లక్ష్యంగా చేసుకుని జరిగిన భారీ మోసం కేసులో దక్షిణ కాలిఫోర్నియాకు చెందిన ఓ వ్యక్తి ఫెడరల్ కోర్టులో దోషిగా తేలాడు. ఈ మోసం ద్వారా డోర్‌డాష్ నుంచి మిలియన్లకు పైగా అక్రమంగా పొందినట్టు తేలింది.న్యూపోర్ట్ బీచ్‌కు చెందిన 30 ఏళ్ల సయా చైతన్య రెడ్డి దేవగిరి, మే 13, 2025న శాన్ జోస్‌లోని ఫెడరల్ కోర్టులో వైర్ ఫ్రాడ్ చేయడానికి కుట్రపూరితంగా పనిచేశానని ఒప్పుకున్నాడు. 2020 నుండి 2021 మధ్యకాలంలో జరిగిన ఈ మోసం పథకానికి దేవగిరి ప్రధాన సూత్రధారిగా ఉన్నాడని ప్రాసిక్యూటర్లు తెలిపారు.-మోసపూరిత పథకం ఎలా సాగింది?డోర్‌డాష్ డెలివరీ డ్రైవర్‌గా పనిచేస్తున్న దేవగిరి, ఇతరులతో కలిసి కంపెనీ అంతర్గత వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ, అధిక విలువ కలిగిన ఆర్డర్‌లను వాస్తవంగా డెలివరీ చేయకపోయినా చేసినట్లు తప్పుడు నివేదికలు ఇచ్చేవారు.-ఈ కుట్రలో ఏం చేశారంటే?రాజీ పడిన కస్టమర్ ఖాతాలను ఉపయోగించి భారీ, మోసపూరిత ఆర్డర్‌లు పెట్టారు. డోర్‌డాష్ ఉద్యోగుల లాగిన్ వివరాలను దుర్వినియోగం చేసి, అంతర్గత సిస్టమ్‌లోకి ప్రవేశించారు. మోసపూరిత ఆర్డర్‌లను తమ నియంత్రణలో ఉన్న డ్రైవర్ ఖాతాలకు కేటాయించేవారు.ఆర్డర్ డెలివరీ చేయనిప్పటికీ, 'డెలివరీ చేయబడింది' అని నమోదు చేసి డోర్‌డాష్ నుండి చెల్లింపులు పొందేవారు. తదనంతరం ఆర్డర్ స్థితిని త్వరగా "ప్రాసెసింగ్‌లో ఉంది"గా మార్చి, మళ్లీ అదే మోసపు ప్రక్రియను పునరావృతం చేసేవారు. ఈ మోసపు యంత్రాంగం అత్యంత వేగంగా పని చేసేది. ఒక్కో ఆర్డర్ ప్రక్రియను పూర్తిచేయడానికి ఐదు నిమిషాల కన్నా తక్కువ సమయం పట్టేదని దర్యాప్తులో తేలింది. వందలాది సార్లు ఇదే ప్రక్రియను పునరావృతం చేయడం ద్వారా మొత్తం మోసపూరిత చెల్లింపులు మిలియన్లకు పైగా జరిగాయి.

## టేలర్ స్విఫ్ట్ సౌధం సమీపంలో మనిషి అవశేషాలు



**అమెరికా:**అమెరికాలోని న్యూ ఇంగ్లాండ్ ప్రాంతం ప్రస్తుతం భయంతో వణికి పోతోంది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఈ ప్రాంతంలో ఒక సీరియల్ కిల్లర్ వరుస దారుణ హత్యలకు పాల్పడు తున్నట్లు అనుమానాలు బలపడుతున్నాయి. తాజాగా, పాప్ సంగీత ప్రపంచంలో తిరుగులేని తారగా వెలుగొందుతున్న టేలర్ స్విఫ్ట్ నివాసం సమీపంలో మానవ అవశేషాలు బయటపడటం ఈ భయాలకు మరింత బలం చేకూర్చింది. రోడ్ ఐలాండ్‌లోని మసాచుసెట్స్‌లో ఈ భయానక ఆవిష్కరణ జరగడం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.ఇదే తరహాలో న్యూ ఇంగ్లాండ్‌లోని కనెక్టికట్, రోడ్ ఐలాండ్, మసాచుసెట్స్ ప్రాంతాల్లో గత కొంతకాలంగా మానవ అవశేషాలు బయటపడుతుండటం ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తోంది. ఈ వరుస ఘటనల నేపథ్యంలో, ఒక సీరియల్ కిల్లర్ ఈ హత్యలకు పాల్పడి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ప్రాంతంలో భయంకరమైన నేరాల పరంపర కొనసాగుతుండటంతో ప్రజలు తమ భద్రత గురించి తీవ్రంగా కలవరపడుతున్నారు.ఎవెరెట్ అవెన్యూ ప్రాంతంలోని బీచ్‌లో మానవ అవశేషాలు కొట్టుకువస్తున్నాయని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు వెంటనే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## కాకాణి అరెస్టు తప్పదా మాజీ మంత్రి ముందున్నఆప్షన్లు ఏంటి



**నెల్లూరు జిల్లా :**పొదలకూరు పోలీసుస్టేషనులో ఈ కేసులు నమోదు చేయగానే దమ్ముంటే తనను అరెసుమాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి అరెస్టు ముప్పు మరింత ఎక్కువైంది. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ ను సుప్రీంకోర్టు కూడా తిరస్కరించడంతో కాకాణి అరెస్టు నుంచి తప్పించుకోలేరని అంటున్నారు. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, అనుమతి లేకుండా పేలుడు పదార్థాలు వాడకం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను కాకాణి ఎదుర్కొంటున్నారు. నెల్లూరు జిల్లా పొదలకూరు పోలీసుస్టేషనులో ఈ కేసులు నమోదు చేయగానే దమ్ముంటే తనను అరెస్టు చేయమని సవాల్ విసిరిన కాకాణి, పోలీసులు విచారణకు పిలవడంతోనే అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

## చైనీస్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ భారత్ బ్రహ్మోస్



**న్యూఢిల్లీ :**ఆపరేషన్ సిందూర్ తో భారత్... ఒకే దెబ్బకు రెండు పిట్టల ఫలితాన్ని పొందినట్లు చెబుతున్నారు నిపుణులు. ఇందులో భాగంగా.. ఆపరేషన్ సిందూర్ తో పాక్ లో 100 మందికి పైగా ఉగ్రమూకలను మట్టుబెట్టి, వారి స్థావరాలను నేలపట్టం చేసి, పాక్ సైన్యాన్ని వణికించేసి, ఆ దేశ ప్రధాని సేఫ్ హౌస్ కు పారిపోయె స్థాయిలో దెబ్బకొట్టింది! మరోవైపు చైనా ఆయుధాల పరువు తీసిందని చెబుతున్నారు.అవును... ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ పై భారత్ పూర్తిగా ఆధిపత్యం ప్రదర్శించిన సంగతి తెలిసిందే. పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులను భారత గగనతల రక్షణ వ్యవస్థ గాల్లో నిర్వీర్యం చేసింది.

## మద్యం స్కాంపై ఈడీ నజర్ రాజ్ కసిరెడ్డి విచారణకు రంగం సిద్ధం



**అమరావతి:**ఏపీలో చర్చనీయాంశంగా మారిన మద్యం కుంభకోణంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఫో ర్స్‌మెంట్ డైరెక్టరేట్ దృష్టి పెట్టింది. దాదాపు రూ.3,200 కోట్ల మేర అవినీతి జరిగిందని, షెల్ కంపెనీల ద్వారా డబ్బు విదేశాలకు తరలించారని ఆరోపణలపై కేసు నమోదు చేసిన ఈడీ.. కేసు దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించేందుకు కోర్టు అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో మద్యం స్కాంలో సిట్ పోలీసులు అరెస్టు చేసిన నిందితులను ఈడీ కూడా అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయని న్యాయవాద వర్గాలు చెబుతున్నాయి.గత ప్రభుత్వంలో ప్రభుత్వ మద్యం పాలసీని అమలు చేయడంతోపాటు ఎంపిక చేసిన బ్రాండ్లు తెలిసిందే.

# పాక్ కి షాక్ ఇచ్చేలా పక్కలో బల్లెం ని తెస్తున్న భారత్

**న్యూఢిల్లీ :**గత నెల రోజున నుంచి భారత్ ఆలోచనలు పూర్తిగా మారిపోయాయి. పాక్ ని పూర్తిగా దెబ్బ తీయాలన్న లక్ష్యంతోనే పనిచేస్తోంది. అది ఇపుడే జరగాలని కోరుకుంటోంది. ఎందుకంటే భారత్ ఎదుగుదలకు అవరోధానికి పాక్ దుష్ట చర్యలు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి.ఇన్నాళ్ళూ పాక్ చేసిన దాష్టికాలు భారత్ మీద అదే పనిగా వదిలిన ఉగ్ర భూతాలతో దేశం భారీ కష్టాలను నష్టాలను చవి చూసింది. ఇక వాటికి శాశ్వతంగా ఫుల్ స్టాప్ పెట్టే విధంగా భారత్ ఆలోచనలు సాగుతున్నాయని అంటున్నారు. భారత్ తలచుకుంటే కాల్పుల విరమణ కాకుండా పూర్తి స్థాయి యుద్ధానికి దిగి పాక్ పీచమణచగలదు.కానీ దాని వల్ల భారత్ కూడా భారీగా దెబ్బ తింటుంది. అందుకే అన్ని రకాలుగా దారులు వెతుకుతూ మెల్లగా పాక్ ని మూసేసే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే సింధు నదీ జలాలను ఆపేసి పాక్ లోని సగం భూభాగాన్ని ఏడారి చేసిన భారత్ వాణిజ్య ఒప్పందాలు అన్నింటికీ స్వస్తి చెప్పింది. పాక్ పౌరులకు వీసాలను రద్దు చేసింది. పాక్ లోని అణు బాంబులు స్వాధీనం చేసుకోవాలని ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీకి విన్నపం చేసిన భారత్ పాక్ లోని లక్ష్కరే తోయిబా అనుబంధంగా ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ని ఐక్యరాజ్య సమితి ఉగ్రవాద జాబితాలో చేర్చాలని కోరుతోంది.ఇపుడు ఇది చాలదన్నట్లుగా తాలిబన్లను పాక్ మీదకు ఎగదోసే వ్యూహానికి పదును పెడుతోంది. ఒకనాడు ఇదే తాలిబన్లను పెంచి పోషించి భారత్ లో ఉగ్రవాదానికి పాక్ వాడుకుంది. అయితే ఆఫ్ఘాన్ ని హస్తగతం చేసుకున్నాక తాలిబన్లకు మెల్లగా పాక్ గుట్టు తెలిసి



వచ్చింది. అది తమ పాలిట భస్మాసుర హస్తం అని కూడా ఆలోచించి దూరంగా ఉంటోంది. పాక్ భారత్ ల మధ్య యుద్ధం వచ్చినా పాక్ కి మద్దతు ఇచ్చే ఆలోచనలో తాలిబన్లు లేరు. పైగా పాక్ భరతం పట్టాలనే అదను కోసం చూస్తున్నారు.దాంతో చరిత్రలో మొదటిసారిగా భారత్ తాలిబన్లకు ఫోన్ కలిపింది. 2021లో తాలిబన్ రాజ్యం ఏర్పడ్డాక్ దాని పాలనను ప్రపంచంలో గుర్తిస్తున్నది భారతదేశం మాత్రమే. గడచిన నాలుగేళ్ళలో తాలిబన్లు భారత్ పట్ల సానుకూల ధోరణితో ఉంటున్నారు. ఇపుడు దానిని ఉపయోగించుకుని చాణక్య రాజకీయానికి భారత్ దిగుతోంది.అందుకే కేంద్ర విదేశాంగ మంత్రి జై శంకర్ తాలిబన్ విదేశాంగ మంత్రితో ఫోన్ కలిపారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంలో తాత్కాలిక విదేశాంగ మంత్రిగా ఉన్న ఆమిర్‌ఖాన్ ముత్తాఖీతో భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఫోన్‌లో చర్చలు జరిపడం కీలకమైన పరిణామంగ అంతా చూస్తున్నారు. ఎందుకంటే భారత్ పాకిస్థాన్ ల మధ్య ప్రస్తుతం ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.దాంతో భారత్ ముల్లుని ముల్లుతోనే తీయాలన్న కొత్త సిద్ధాంతానికి రెడీ అవుతోంది. ఏ తాలిబన్లను అయితే ఉపయోగించుకుని భారత్ ని ఒకనాడు పాక్ ఇబ్బంది పెట్టిందో ఆ తాలిబన్లతోనే పాక్ కి చెక్ చెప్పాలని చూస్తోంది అని అంటున్నారు. అందుకే జై శంకర్ ఫోన్ కలిపారు అని అంటున్నారు.ఇక ఈ ఫోన్ సంభాషణల సందర్భంగా భారత్ లో పాక్ ప్రేరేపిత ఉగ్ర మూకలు పహల్గామ్ ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడాన్ని జైశంకర్ స్వాగతించారు. తాలిబన్లతో తాను మాట్లాడిన విషయాన్ని మంత్రి జైశంకర్ ఎక్స్‌ద్వారా వెల్లడించారు. అంటే పాక్ కి పక్కలో బల్లెం ని దించే ఎత్తుగడ స్టార్ట్ అయింది అన్న మాట. తాలిబన్లు భారత్ లో ఇపుడు మంచిగా ఉంటున్న వేళ పాక్ కి రెండు వైపులా మద్దెల దరువుకు రంగం సిద్ధం అవుతోంది అని అంటున్నారు.ఇక చూస్తే కనుక తాలిబన్ ప్రభుత్వంతో న్యూఢిల్లీ మంత్రిత్వస్థాయిలో చర్చలు జరగడం ఇదే తొలిసారి. రానున్న రోజులలో తాలిబన్లతో భారత్ కలసి మరిన్ని అడుగులు వేయడం ద్వారా పాక్ ఆట కట్టిస్తుంది అని అంటున్నారు. మొత్తానికి భారత్ తన దౌత్య రాజకీయంలో సరికొత్త పావులనే కదుపుతోంది. ఇది గతంలో ఎన్నడూ చూడనిదిగా కూడా ఉందని అంటున్నారు. భారత్ తో పెట్టుకుంటే పాక్ కి దబిడ దిబిడే అన్నది చాలా తొందరలోనే దాయాదికి అర్థం అవుతుందని అంటున్నారు.

# జనసేన రాజ్యసభ సీటు ఆయనకే రిజర్వ్ అయిందటగా



**అమరావతి:**జనసేనకు లోక్ సభలో ఇద్దరు ఎంపీలు ఉన్నారు. ఏపీ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. శాసన మండలిలో ఇద్దరు ఎమ్మెల్సీలు నాగబాబుతో కలుపుకుని ఉన్నారు. ఇక చూస్తే కనుక దేశంలోని మరో అత్యున్నత చట్ట సభ ఉంది అదే రాజ్యసభ. మూడు చట్ట సభలలో జనసేన ప్రవేశం దివ్యంగా జరిగిపోయింది. ఇక మిగిలిన ఆ చట్టసభ రాజ్యసభలో కూడా అడుగుపెడితే ఆ కొరత కూడా తీరిపోతొంది. జనసేన పూర్తి స్థాయిలో చట్ట సభలలో తన బలమైన వాణిని వినిపించేందుకు వీలు కలుగుతుంది.

నిజానికి జనసేనకు రాజ్యసభ సీటు ఒకటి ఆఫర్ ఉంది ఏపీలో ఇప్పటిదాకా నాలుగు రాజ్యసభ ఎంపీ సీట్లు ఖాళీ అయితే టీడీపీ బీజేపీ వాటిని పంచుకున్నాయి. ఏపీ నుంచి 2026లో ఏకంగా నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ అవబోతున్నాయి. దాంతో అందులో ఒక్కటి పక్కాగా జనసేనకు దక్కుతుందని అంటున్నారు.నిజానికి రాజ్యసభ సీటు జనసేన నుంచి మెగా బ్రదర్ ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన నాగబాబుకు ఇస్తారు అని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఈ ఏడాది మార్చిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. దాంతో జనసేన తరఫున ఎవరికి రాజ్యసభ సీటు ఇస్తారు అన్నది పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది.

అయితే జనసేన రాజ్యసభ సీటు ఒకరికి ఇప్పటికే రిజర్వ్ అయిపోయింది అని ప్రచారం సాగుతోంది. ఆయన ఎవరో కాదు ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ అని అంటున్నారు. ఆయన పవన్ కళ్యాణ్ కి అత్యంత సన్నిహితుడుగా ఉన్నారు. ఆయనకు రాజ్యసభ సీటు ఇవ్వాలన్న ప్రతిపాదనలు ఉన్నందువల్లనే పవన్ కళ్యాణ్ తన సోదరుడు నాగబాబుని ఎమ్మెల్సీగా పంపించారు అని అంటున్నారు.

ఇక లింగమనేని రమేష్ టీడీపీ అధినాయకత్వానికి కూడా సన్నిహితుడే. దాంతో ఆయన పేరుని ఆ పార్టీ కూడా సంతోషంగా ఆమోదిస్తుందని అంటున్నారు. ఇక చూస్తే వచ్చే జూన్ లో ఏకంగా నాలుగు రాజ్యసభ సీట్లు ఏపీ నుంచి ఖాళీ అవుతున్నాయి. అందులో వైసీపీకి చెందినవే మూడు ఉన్నాయి. ఒకటి పిల్లి సుభాష్ చంద్రబోస్ సీటు, మరోటి అయోధ్య రామిరెడ్డి సీటు, ఇంకోటి గుజరాత్ కి చెందిన అదానికి సన్నిహితుడైన పరిమళ నత్వాని. ఇక టీడీపీ నుంచి గత ఏడాది రాజ్యసభకు వెళ్ళిన సానా సతీష్ పదవీ కాలం కూడా పూర్తి అవుతోంది.అయితే సానా సతీష్ ఎంపీగా గట్టిగా రెండేళ్ళు కూడా ఉండనందున మరోసారి ఆయనకు చాన్స్ ఇస్తారని అంటున్నారు. ఇక పరిమళ్ నత్వానీ సీటుని బీజేపీ తీసుకుంటుందని చెబుతున్నారు. మిగిలిన రెండు సీట్లలో ఒకటి జనసేన ఒకటి టీడీపీ తీసుకుంటాయట. ఆ విధంగా చూస్తే వచ్చే ఏడాది ఖాళీ అయ్యే నాలుగు రాజ్యసభ సీట్లలో టీడీపీకి రెండు, జనసేన బీజేపీలకు చెరి ఒకటి దక్కనున్నాయని అంటున్నారు.జనసేన నుంచి లక్కీ చాన్స్ మాత్రం లింగమనేని రమేష్ తీసుకున్నారు అని చెబుతున్నారు. మరి ఈ ప్రచారంలో నిజమెంత ఉందో తెలియదు కానీ అదే జరిగితే లింగమనేని ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నట్లే. ఆరేళ్ళ పాటు పదవీ కాలం ఉండే పెద్దల సభలో ఎంపీగా అధికారం అందుకున్నట్లే అని అంటున్నారు.

# వైసీపీ హెలికాప్టర్ పోస్టుకు టీడీపీ స్ట్రాంగ్ రిప్లై

**అమరావతి:**సీఎం చంద్రబాబుతో పాటు మరికొంతమంది వీపైపీలు వాడుతున్న హెలికాప్టర్ ఫిట్ నెస్ విషయంలో ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. వాటి ఫిట్ నెస్ గురించి, అవసరమైతే వాటిని మార్చాల్సిన విషయం గురించి నివేదిక కోరుతూ ఓ కమిటీ వేసిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ప్రభుత్వం కొత్త హెలికాప్టర్ పై వైసీపీ ఎక్స్ వేదికగా స్పందించింది.. దానికి టీడీపీ స్ట్రాంగ్ రిప్లై ఇచ్చింది.అవును... ఏపీ ప్రభుత్వం కొత్త హెలికాప్టర్ కొనుగోలు విషయం హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఎక్స్ వేదికగా స్పందించిన వైసీపీ... "జనం సొమ్ముతో బాబు కొడుకులు జల్సాలు చేస్తున్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది.. అప్పులు పుట్టడం లేదన్న చంద్రబాబు.. రూ.172 కోట్లతో విలాసవంతమైన హెలికాప్టర్ కొనుగోలు చేస్తున్నారు. దీన్ని వారి విలాసాల కోసం



వాడతారు." అని ట్వీట్ చేసింది.దీంతో... వైసీపీ ట్వీట్ ను ఫేక్ అని కొట్టిపడేసిన టీడీపీ.. అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ లో ఘాటు రిప్లై ఇచ్చింది. ఇందులో భాగంగా... "రూ.172 కోట్ల ప్రజాధనంతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కోసం విలాసవంతమైన హెలికాప్టర్ ను ప్రభుత్వం కొంటున్నట్టు తన సోషల్ మీడియాలో ఫేక్ పోస్ట్ పెట్టిన జగన్ అనే ఫేక్ గురించి ఈ విషయాలు తెలుసా?" అని మొదలుపెట్టింది.అనంతరం... తన విలాసాల కోసం బీచ్ వ్యూతో రుషికొండ ప్యాలెస్ కి రూ.500 కోట్లు.. తన పార్టీ అఫీసుల కోసం 26 జిల్లాల్లో 26 ప్యాలెస్ లకు రూ.900 కోట్లు.. 986 మంది సెక్యూరిటీకి రూ.1000 కోట్లు, సర్వే రాళ్లపై తన బొమ్మకి రూ.700 కోట్లు, పాస్ బుక్స్ పై తన ఫోటోలకు రూ.13 కోట్లు, తన ఇంటి చుట్టూ ఇనుప కంచె కోసం రూ.12.85 కోట్లు, ఎగ్ పఫ్ లకు రూ.3.6 కోట్లు తగలేశారని ఫైరయ్యింది!ఇలా ఈ రేంజ్ లో దోపిడీ, జల్సాలు, ప్రపంచంలో ఏ నియంత కూడా చేసి ఉండరేమో అని అభిప్రాయపడింది. ఇదంతా లోకేష్ పై జరుగుతున్న ఫేక్ ప్రచారం అని టీడీపీ తన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ లో వైసీపీ హెలికాప్టర్ ప్రచారానికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది.

# స్నేహం ముసుగులో మాజీ సైనికోద్యోగికి ద్రోహం




**జగిత్యాల:**స్నేహం ముసుగులో చిననాటి స్నేహితుడు తనకు ద్రోహం తలపెట్టాడని వాపోతున్నాడు జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన మాజీ సైనికోద్యోగి వేదవ్యాస్. మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తోపారపు జగదీశ్వర్ తనను బోల్తా కొట్టించాడని ఆవేదన వ్యక్తం చేశాడు. 20 ఏళ్లుగా దేశసేవలో తరించి జన్మభూమికి వచ్చిన తనను ముప్పు తిప్పలు పెడుతున్నట్లు బోరుమన్నాడు.

20 ఏళ్ల తన కష్టార్జితం రిటైర్మెంట్ బెనిఫిట్స్ లో 5 లక్షల రూపాయలు తనకు పరిచయమున్న వ్యక్తి ఒడ్నాల రామారావుకు ఇప్పించిన తోపారపు జగదీశ్వర్ తనను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని వాపోయాడు. ఈ సార్ మంచోడు, రియల్ ఎస్టేట్ వ్యాపారం పెద్ద ఎత్తున చేస్తాడంటూ తనను నమ్మించాడని... కోట్లల్లో వెంచర్లు ఉంటాయని కథలెన్నో చెప్పి తనకు ద్రోహం తలపెట్టాడని కన్నీటిపర్యంతమయ్యాడు. వ్యాపార నిమిత్తం అతడికి 5 లక్షల రూపాయలు అత్యవసరమని ప్రాధేయపడటంతో అప్పటికీ తనకు మనసొప్పక తిరస్కరించానని చెప్పుకొచ్చాడు.ఆ క్రమంలో నేను భరోసా, డోంట్ వర్రీ అంటూ రకరకాల కహానీలు చెబుతూ తోపారపు జగదీశ్వర్... ప్రభుత్వ ఉద్యోగిగా తాను జామీనుగా ఉంటానని కల్లిబొల్లి కబుర్లు చెప్పాడని వాపోయాడు. వారం రోజుల పాటు తాను ఎక్కడికి వెళితే అక్కడకు వస్తూ 5 లక్షల రూపాయలు ఇచ్చేదాకా వెంటపడ్డాడని... సంవత్సరం లోపే డబ్బులు తిరిగి ఇప్పిస్తానంటూ కాకమ్మ కథలెన్నో చెప్పినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. సంవత్సరం గడువు తర్వాత ఇద్దరూ కలిసి వక్రబుద్ధి చూపించడం మొదలుపెట్టారని, డబ్బులు లేవని, ఉన్నప్పుడు ఇస్తామని వాయిదాల పర్వానికి తెరలేపారని వాపోయాడు.చివరికి విసిగివేసారి తాను మనోవేదనకు గురయినట్లు తెలిపాడు. అప్పటివరకు కుటుంబసభ్యులకు ఈ విషయం చెప్పలేదని... స్నేహితుడు జామీనుగా ఉన్నాడని గుడ్డిగా నమ్మానని... అదే అవకాశం తీసుకుని నాకు ద్రోహం చేయాలని చూస్తున్నారని వాపోయాడు. అయితే డబ్బులు ఇక తిరిగిరావేమోనని డిప్రెషన్ కు లోనయినట్లు పేర్కొన్నాడు. ఈ విషయం కాస్తా తన కుటుంబసభ్యులకు తెలియడంతో అక్టోబర్ 2024లో ఆ ఇద్దరినీ పిలిపించి మాట్లాడినట్లు తెలిపాడు. డబ్బులు తీసుకున్న ఒడ్నాల రామారావు బతిమిలాడి, కొంచెం గడువు ఇస్తే డబ్బులు తిరిగి ఇస్తానని మాట ఇచ్చినట్లు పేర్కొన్నాడు. అయితే మొదటి వాయిదా తర్వాత కూడా పదేపదే వాయిదాలు పెడుతూ 2 లక్షల రూపాయలు మాత్రమే చెల్లించారని తెలిపాడు.

ఇక 3 లక్షల రూపాయలకు మళ్లీ వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారని వాపోయాడు. ఒడ్నాల రామారావుకు ఫోన్ చేసినప్పుడల్లా ఏదో ఒక కహానీ వినిపించేవాడని... ఇక అలా కుదరదని చెప్పడంతో... ఈ ఏడాది మార్చ్ 10వ తేదీ చివరి అవకాశం ఇవ్వాలంటూ బతిమిలాడినట్లు తెలిపాడు. సరే ఇదే చివరిది కావాలని, మళ్లీ వాయిదా కోరవద్దని ఒడ్నాల రామారావుకు చెప్పినట్లు పేర్కొన్నాడు. అయినా కూడా ఆ వాయిదా ప్రకారం డబ్బులు ఇవ్వలేదని వాపోయాడు.ఇలా కుదరదని జామీనుగా ఉన్న తోపారపు జగదీశ్వర్ ను నిలదీయడంతో... చిననాటి స్నేహితుడిని కాబట్టి తనకు ఒక చివరి అవకాశం ఇవ్వాలని కోరినట్లు చెప్పాడు. దాని ప్రకారం మే 10 తేదీ నాడు ఎట్టిపరిస్థితుల్లో తాను డబ్బులు చెల్లించేవిధంగా బాండ్ పేపర్ రాసిచ్చినట్లు తెలిపాడు. ఈ వాయిదా కూడా పూర్తయినప్పటికీ వారిలో చలనం కనపడటం లేదని వాపోయాడు. దీన్నిబట్టి తాను గుడ్డిగా మోసపోయానని గ్రహించి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మౌనదీక్ష చేపట్టినట్లు పేర్కొన్నాడు.

తోపారపు జగదీశ్వర్, ఒడ్నాల రామారావు తీరుకు తాను తీవ్ర మనోవేదనకు గురికావడంతో ఆరోగ్య పరిస్థితి దెబ్బతిందని వాపోయాడు. మెరుగైన వైద్యం కోసం డబ్బులు అవసరముందని ఎంత నచ్చజెప్పినా వినిపించుకోవడం లేదని... ఈ క్రమంలో తప్పనిపరిస్థితుల్లో తోపారపు జగదీశ్వర్ పనిచేసే మున్సిపల్ కార్యాలయం ఎదుట మౌన దీక్ష చేయాల్సిన దుస్థితి వచ్చిందని కన్నీటిపర్యంతమయ్యాడు. మాజీ సైనికోద్యోగిగా తనకు ఇదేమి కర్మ అంటూ బోరుమన్నాడు.జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించాడు. ఇలాంటి వారి బారిన పడి ఎవరూ మోసపోవద్దని, నాలాగా వీరిని గుడ్డిగా నమ్మొద్దని సూచించాడు. జామీన్ గా ఉన్న తన స్నేహితుడు, మున్సిపల్ ఉద్యోగి తోపారపు జగదీశ్వర్ పై మొదట జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపాడు. అనంతరం ఉన్నతాధికారులకు కంప్లైట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నాడు.అంతేగాకుండా వారు ఇచ్చిన చెక్కులు, బాండ్ పేపర్, తదితర వాటితో చట్ట పరిధిలో న్యాయపోరాటం చేస్తానని పేర్కొన్నాడు. మాజీ సైనికోద్యోగిగా నన్ను ఇంతలా ఇబ్బందులకు గురిచేస్తున్న వీరిద్దరి వ్యవహారాన్ని గౌరవ న్యాయస్థానాలు సుమోటాగా స్వీకరించి కేసు నమోదు చేయాలని వేడుకుంటున్నాడు.

## సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం



**ఆదిలాబాద్ జిల్లా తలమడుగు: మే 16**
ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం కొలంగూడ గ్రామంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ ఆక్టివిస్టు, సమాచార హక్కు రక్షణ చట్టం 2005 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచారం పొందడం ప్రతి ఒక్కరి రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ చట్టాల పైన, పథకాల పైన, రాజ్యాంగం పైన కనీస అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత, దరఖాస్తు విధానం గురించి తెలియజేశారు. సమాచార హక్కు చట్టం సెక్షన్ (3) ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు కలదని, సెక్షన్ 6 (1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, సెక్షన్ 4(4) ప్రకారం సమాచారాన్ని తెలుగులో పొందవచ్చు అని, సెక్షన్ 4(1) బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం పొందవచ్చని, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్, 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేసి, చట్ట ప్రకారం నిర్ణీత సమయంలో సమాచారం పొందవచ్చని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారికలు సాధ్యమవుతుందన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ సహా చట్టం అమలుకు ప్రభుత్వ అధికారులతో కలిసి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సత్యనారాయణ, భూమాన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించడమే లక్ష్యం

**మండల విద్యాధికారి ఎండి రహీమొద్దీన్**



**సంగారెడ్డి,కంగ్టి,మే16 :** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని చర్చ్ వద్ద బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని మండల విద్యాధికారి విద్యార్థుల సంరక్షకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశా లల బలోపేతం,బడి ఈడు పిల్లలందరికి మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా సర్కారు ఏటా బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోంది.ప్రస్తుతం వేసవి సెలవులు ఉండటంతో మరో రెండు వారాల్లో పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి.ఈ నేపథ్యంలో జూన్ 3న బడిబాట కార్యక్రమం ప్రారంభంకానుంది. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 3 నుంచి 19 వరకు చిన్నారుల తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను తెలియజేయనున్నారు. ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ సామూహిక అక్షరాభ్యాసం, బాలికా విద్య ప్రాముఖ్యత తెలియజేస్తూ చదువుకు దూరమైన పిల్లలను పాఠాశాలలకు తీసుకురావటమే లక్ష్యంగా బడిబాట కార్యక్రమాన్ని తలపెట్టారని అన్నారు. బడి ఈడు పిల్లల బడిలో ఉండాలి - రాష్ట్రవ్యాప్తంగా జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాలు చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలలకు రప్పించడమే ప్రథమ ఎజెండాగా రూపొందిన బడిబాడ కార్యక్రమం జూన్ 3న ప్రారంభంకా నుంది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేయనున్నారు.బడి ఈడు ఉండి చదువుకు దూరమైన విద్యార్థులను తిరిగి బడుల్లో చేర్చేందుకు సర్కారు షెడ్యూల్ నిర్ణయించిందని అన్నారు.2025-26 విద్యా సంవత్సరానికి గాను జూన్ 3 నుంచి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నట్టు సర్కారు ప్రకటించింది.ఈ మేరకు జిల్లా విద్యా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. కార్యక్రమంలో బడి వయసు పిల్లలను గుర్తించి దగ్గర్లోని పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాలలను బలోపేతం చేయనున్నట్లు నిర్ణయించింది.
భలే మంచి మాస్టార్.. 'బడిబాట'ను ఎంత బాగా ప్రచారం చేస్తున్నారో..!ఇందులో భాగంగా జూన్ 3 నుంచి 11 వరకు రోజూ ఉదయం 7నుంచి 11 గంటల వరకు విద్యార్థుల నమోదు చేపట్టనున్నారు.గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల నమోదుపై చర్చించనున్నారు.4న ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లల్లో విద్యకు దూరమైన వారిని గుర్తించి వారి పేర్లను పాఠశాలల్లో నమోదు చేయనున్నారు.ఇక 5 నుంచి 10 వరకు ఇంటింటికి వెళ్లి విద్యార్థుల నమోదుతో పాటు అంగన్వాడీల్లో పిల్లలను గుర్తించి వారిని ప్రాథమిక పాఠశాలల్లో నమోదు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం యశ్వంత్,కిఫాయత్ అలీ,కీర్తి కుమార్, పోషకులు రామప్ప, సంగ్రామ్,విజయ్, నాగప్ప,తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో నీటి కుంటల నిర్మాణాలతో వర్షపు నీటి సేకరణ

**రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విస్తీర్ణాధికారి సంతోష్**



**సంగారెడ్డి,కంగ్టి,మే 16 :** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని వ్యవసాయదారులకు నీటి ప్రాముఖ్యతను వివరిస్తున్న వ్యవసాయ విస్తీర్ణాధికారి సంతోష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో కురిసిన ప్రతి నీటి బొట్టుని మనం మన పొలంలోనే నీటిని కుంటలు,కందకాల నిర్మాణాలతోదాచుకుంటే భవిష్యత్తులో ఆ నీటిని వివిధ రకాలుగా మనము సమర్థవంతంగా వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని వ్యవసాయ విస్తీర్ణాధికారి సంతోష్ తన క్లస్టర్ పరిధిలోని రైతులకు అవగాహన కల్పించారు.కంగ్టి మండల ప్రాంతంలోని రైతులు బోరు బావులు తవ్వి చాలా వరకు భూగర్భంలో నీళ్ళు లభించక పోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ఇలా బోరు భావులపై ఆధారపడకుండా, రైతులు తమ పొలం లోతట్టు ప్రాంతాల్లో అనుకూలమైన సైజుల్లో నీటి కుంటల నిర్మాణాన్ని నిర్మించుకుంటే వానాకాలంలో కురిసే ప్రతి వర్షపు చినుకును ఒడిసి పట్టుకొని మన పొలంలో ఇంకే విధముగా చేసుకుంటే భవిష్యత్తులో భూగర్భ జలం పెరగడంతో పాటు
నీటి కుంటలో నిలువ ఉన్న నీటితో పంటకు నీరు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. నిలువ ఉన్న నీటిలో చేపల పెంపకంతో అదనపు ఆదాయం కూడా ఆర్జించే అవకాశం కూడా ఉందని వ్యవసాయ విస్తీర్ణధికారి రైతులకు వివరించారు.

## అలంపూర్ గద్వాల్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట ప్రతినిధి : మే 16,**
:గద్వాల్ జిల్లా అలంపూర్ పట్టణం లోని 5వ శక్తిపీఠం అయినా శ్రీ మాత్రేనమః శ్రీ జోగులాంబ అమ్మవారిని కుటుంబ సపరివారి సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఎస్సి మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్.

## జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహణ

**-డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి-చెన్నారావుపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ**



**చెన్నారావుపేట: 16 మే**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ పిలుపునిచ్చారు.అంతరం వారు మాట్లాడుతూ:ప్రతి ఒక్కరు దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంపై వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామాలలో ప్రజలన చైతన్య పరచాలని, పరిసరాల పరిశుభ్రతతో దోమలు నివారణించి డెంగ్యూ జ్వరం రాకుండా కాపాడవచన్నారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ భద్రయ్య, హెల్త్ సూపర్ వైజర్లు రామెల్, కీర్య, ప్రేమలత, నర్సింగ్ ఆఫీసర్ ఎస్తేర్, హేమలత, ఫార్మసిస్ట్ లీలరాణి, వైద్య సిబ్బంది, సురేందర్, లింగమూర్తి, సరియా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ రామగుండం తెలంగాణలో స్వచ్ఛత పఖ్వాడా ప్రారంభం



**పెద్దపల్లి జిల్లా, రామగుండం: మే 16,**
ఎన్టీపీసీ రామగుండం తెలంగాణ అధికారికంగా స్వచ్ఛత పఖ్వాడాను మే 16న ప్రారంభించింది.ఇది పరిశుభ్రత స్థిరమైన జీవనాన్ని ప్రోత్సహించ డానికి అంకితమైన పక్షం రోజుల పాటు జరిగే ప్రచారానికి నాంది పలికింది. 2025 మే 16 నుండి 31 వరకు జరగనున్న ఈ కార్యక్రమం స్వచ్ఛ భారత్ అభియాన్ పట్ల ఎన్టీపీసీ యొక్క అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ హిందీ - ఆంగ్లంలో స్వచ్ఛత ప్రతిజ్ఞను స్వీకరించారు. పరిశుభ్రత, పట్ల తమ అంకితభావాన్ని పునరుద్ఘాటించారు. ప్రతిజ్ఞ తర్వాత, ప్రతి ఒక్కరు సఫాయి అభియాన్‌లో చురుకుగా పాల్గొన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచే సమిష్టి ప్రయత్నానికి దోహదపడ్డారు.తదుపరి ప్రభాత్ ఫేరీని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత నేతృత్వంలో మెయిన్ షాపింగ్ కాంప్లెక్స్ నుండి మెయిన్ గేట్ వరకు నిర్వహించారు. తన ప్రసంగంలో సమంత రోజువారీ జీవితంలో పరిశుభ్రతను సమగ్ర పరచడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. "స్వచ్ఛతను ఒక నిర్దిష్ట పక్షం రోజులకే పరిమితం చేయకూడదుబీ ప్రతి రోజును స్వచ్ఛత దివస్‌గా జరుపుకోవాలి అని ఆయన పేర్కొన్నారు. పట్టణ నివాసితులు తమ పరిసరాల్లో పరిశుభ్రతను కాపాడుకోవడానికి సమిష్టి బాధ్యత తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంతబీ జిఎమ్ (ఆపరేషన్స్) కె.సి. సింఘా రాయ్‌బీ సెంట్రల్ ఎన్సీసీ సభ్యురాలు బాబర్ సలీం పాషా, సీనియర్ డిఎంఎస్ సభ్యులు, యూనియన్ అసోసియేషన్ ప్రతినిధులు ఎన్టీపీసీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వంటి వివిధ వాటాదారులు చురుకుగా పాల్గొన్నారు.
ఎన్టీపీసీ రామగుండం దాని కార్యాచరణ ప్రాంతాలు, నివాస పట్టణాలలో పరిశుభ్రత - పర్యావరణ నిర్వహణ సంస్కృతిని పెంపొందించడానికి కట్టుబడి ఉంది.

## రాత్రి పూట జోరుగా మట్టి అక్రమ రవాణా

**-అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోకి ఫిర్యాదు చేసిన తండావాసులు**



**చెన్నారావుపేట: 16 మే**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కాల్ నాయక్ తండ గ్రామానికి చెందిన తొర్రగుట్ట చెరువులో జోరుగా రాత్రి వేళల్లో జెసిబితో మట్టి అక్రమ రవాణా జోరుగా కొనసాగుతుంది. ఎవరికి తెలియకుండా రాత్రిపూట గ్రామాలకు మట్టి తరలిస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు.విషయం తెలుసుకున్న తండావాసులు శుక్రవారం రాత పూర్వకంగా చెన్నారావుపేట ఎమ్మార్వో ఫణి కుమార్ కి ఫిర్యాదు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ: రాత్రి వేళల్లో జెసిబి, ఆరు ట్రాక్టర్ల సహాయంతో తొర్రగుట్ట చెరువులో అక్రమంగా మట్టి తరలిస్తున్నారని, వెంటనే సంబంధిత జెసిబి, సంబంధిత ట్రాక్టర్లను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇకపై మట్టి రవాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సమ్మె తేదీ మాత్రమే వాయిదా, కార్మికుల పోరాటం కాదు : టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి



**హుజూర్నగర్ ' మే 16, :** బిజెపి 10 సంవత్సరాల పాలన కాలంలో(16,35,000) 16 లక్షల 35 వేల కోట్ల రూపాయలు కార్పొరేట్లకు సంస్థలకు పన్ను మాఫీ రూపంలో లబ్ధి చేకూర్చారని, ప్రభుత్వ విద్య వైద్యం గ్రామీణ ఉపాధి హామీ ఐసిడిఎస్ పథకాల వార్షిక బడ్జెట్లలో కోతలు పెట్టడం జరిగిందని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి విమర్శించినారు.హుజూర్నగర్ లో రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావుకి వర్తక సంఘం అసోసియేషన్ అధ్యక్షులు అయ్యప్ప కి సమ్మె నోటీస్ లను ఇచ్చిన అనంతరం కార్మికులతో రోషపతి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అవి ఇవ్వకుండా మరిచిపోయి ప్రజల ఆస్తిగా ఉన్న రైల్వే రోడ్డు ఎయిర్లైన్స్ రోడ్డు మార్గం బిఎస్ఎన్ఎల్ తదితర మౌలిక రంగాలు ప్రవేట్ పరం చేస్తూ నేషనల్ ఎస్సెట్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో లక్షల ఎకరాల భూములను కార్పొరేట్ కంపెనీలకు కారుచౌకగా కట్టబెడుతున్నారు, మైన్స్ డెవలప్మెంట్ అండ్ ఆపరేటింగ్ పేరుతో ప్రైవేట్ కార్పొరేట్లకు భాగస్వామ్ కల్పిత దేశ భద్రత కూడా ప్రమాదం తీస్తున్నారని ఇన్సూరెన్స్ రంగాల్లో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడును అనుమతించారు పోస్టల్ శాఖ కార్పొరేట్ లాజిస్టిక్ సంస్థగా మార్చేశారు పర్యావరణ పేరున విద్యుత్ బస్సులు తెచ్చి కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగ ఆర్టీసీ బస్సులను బలహీనం చేస్తున్నారని విమర్శించినారు అందుకే జాతీయ కార్మిక సంఘాలన్నీ మే 20 సమ్మె చేయాలని నిర్ణయించగా భారత్ పాకిస్తాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో వాయిదా వేయడం జరిగిందని, జులై 9న సమ్మె ఉంటుందని రైస్ మిల్ డ్రైవర్లు హమాలీలు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్టిసి నాయకులు రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు గుండె పోయిన ఎంకన్న యాదవ్ దిన కూలీల యూనియన్ అధ్యక్షులు కార్యదర్శి స్వరూప సుకన్య కోటమ్మ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుక లో పాల్గొన్న ఎమ్మెల్యేలు

**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మణరావు, నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



**కామారెడ్డి** జిల్లా పిట్లం మండల కేంద్రంలో శుక్రవారం రోజున సాయి గార్డెన్ లో జరిగిన గుర్రపు నారాయణ పోచాపూర్ గ్రామం గారి కుమారుడు మహేం దర్ కు కంగ్టి మండలం తడ్కల్ గ్రామానికి చెందిన క్రి.శే. రెడ్డి నర్సింలు కూతురు నవనీత వివాహ వేడుకలో ఇద్దరు ఎమ్మె ల్యేలు పాల్గొన్నారు. ఈ పెళ్ళి వేడుకలో జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు, సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి హాజరయ్యారు. వారు నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు పెళ్ళి బంధువులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిట్లం మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరువురి కుటుంబాల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంలోపైలట్ మండలం ఎంపిక పెంచికల్ పేట్ లో అవగాహనసదస్సు కార్యక్రమం

**భూభారతి చట్టం దేశానికే ఆదర్శం**
**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**పెంచికల్ పేట్:మే 16 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూభారతి చట్టంలో పైలట్ మండలం గా ఎంపిక చేసిన జిల్లాలోని పెంచికల్ పేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తనసరి అనసూయ (సీతక్క), ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ వెంకటేష్, దోత్రే, ఎస్.పి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, మేధావుల సూచనలు, 18 రాష్ట్రాలలోని భూ చట్టాలపై అధ్యయనం చేసి న్యాయనిబనుల సలహాలు, ప్రజల అభిప్రాయాలతో రూపొందించిన భూభారతి చట్టంలోని అంశాలు ప్రతి రైతు సమస్యకు పరిష్కార మార్గం చూపుతుందని
తెలిపారు. జూన్ 2వ తేదీ నాటికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న మండలాలలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధరణి లో గల లోపాలు, సమస్యల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భూ సమస్యల పరిష్కారం కొరకే ధరణి పోర్టల్ లు రద్దుచేసి భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ చట్టం అమలులో రెవెన్యూ శాఖ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసే రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. జూన్ 2వ తేదీ నాటికి 10 వేల 956 గ్రామాలలో గ్రామ పాలన అధికారుల వ్యవస్థ ప్రారంభిద్దామని తెలిపారు. రెగ్యులర్ సర్వేయర్లు కాకుండా ఇంకా 5 వేల మంది లైసెన్స్ సర్వేయర్లను 3 నెలల పాటు శిక్షణ అందించి నియమించడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజులలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, అధికారుల సమన్వయంతో అర్హుల జాబితా రూపొందించడం జరిగిందని తెలిపారు. అటవీశాఖ అధికారులు పోడు సాగు చేసే వారి పట్ల అత్యుత్సాహం ప్రదర్శించకూడదని, పంట సాగుకు అడ్డు పడకూడదని తెలిపారు. జిల్లాలోని రైతుల భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి మాట్లాడుతూ భూమితోనే మానవ జీవితం ముడిపడి ఉందని, గత ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో భూ సమస్యలు పెరిగాయని, గత ప్రభుత్వంలో భూమి లేకుండా పట్టాలు చేశారని, అసలు పట్టాదారుకు భూమి దక్కకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా సాదా బైనమాల పరిష్కారానికి మార్గం లభిస్తుందని, ప్రతి రైతు భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, పోడు సాగు చేసుకునే వారికి అటవీ అధికారులు అడ్డు పడకూడదని తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు నిబంధనల ప్రకారం తమ వంతు ప్రోత్సాహం అందించాలని తెలిపారు.
రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో భూభారతి చట్టం ల్యాండ్ మార్క్ గా నిలుస్తుందని తెలిపారు. ధరణి వ్యవస్థలోని లోపాలతో భూ సమస్యలు తలెత్తాయని అన్నారు. భూభారతి చట్టంలో పొందుపరిచిన అంశాల ద్వారా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, న్యాయస్థానాలకు వెళ్లే అవసరం ఉండదని, మండల తహసిల్దార్ నుండి జిల్లా కలెక్టర్ స్థాయిలలో భూ సమస్యల పరిష్కారం జరుగుతుందని తెలిపారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో జిల్లాలోని పెంచికల్ పేట మండలం పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందని, జిల్లాలోని 15 మండలాలలో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి చట్టంలోని అంశాలు, హక్కులను వివరించడం జరిగిందని తెలిపారు. పెంచికల్ పేట మండలంలోని 19 రెవెన్యూ గ్రామాలలో ఇప్పటికే నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 236 దరఖాస్తులు వచ్చాయని, 84 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, మిగతా 152 దరఖాస్తులు సాదా బైనమా, పి. ఓ. టి. కేసులు, తన సమస్యలపై వచ్చాయని తెలిపారు. 2025జూన్ 2వ నాటికి మిగతా మండలాలలో రెవిన్యూ సదస్సుల నిర్వహణకు యంత్రంగాన్ని సిద్ధంగా ఉంచామని తెలిపారు.
సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ ప్రాంతం నుండి ప్రాణహిత నది ప్రవహిస్తున్న సాగునీటికి ఉపయోగం లేకుండా ఉందని, తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు నిర్మాణం కొరకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సర్వేలు నిర్వహించి నిర్మాణాలు చేపట్టి ఈ ప్రాంత భూములకు సాగునీటిని అందించాలని కోరారు. ఈ ప్రాంతంలో ఎక్కువమంది రైతులు ఆదివాసీలేనని, వారు పోడు వ్యవసాయ సాగు చేస్తున్నారని, అటవీశాఖ అధికారులు పోడు సాగును అడ్డుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు, రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన భారతి చట్టంలో పేద రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.
అంతకుముందు నిర్మల్ నుండి హెలికాప్టర్ ద్వారా వచ్చిన రాష్ట్ర మంత్రులను హెలిప్యాడ్ వద్ద జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సీనియర్ నాయకుడి మృతి

**నివాళులు అర్పించిన రామన్నపేట నాయకులు**



**రామన్నపేట:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు చిట్యాల నంద తండ్రి అయిన, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, పంతంగి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు చిట్యాల బుచ్చిరెడ్డి మృతి చెందారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలానికి చెందిన నాయకులైన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, రైతు సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి లు సిపిఎం సీనియర్ నాయకులు చిట్యాల బుచ్చిరెడ్డి పార్థీవ దేహాన్ని సందర్శించి, వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. తొలితరం కమ్యూనిస్టు, తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడిన త్యాగజీవి అని కొనియాడారు.

# లావణ్యకు గణితంలో పీహెచ్‌డీ



**సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని లావణ్య కె. డాక్టరేట్ కు అర్హత సాధించారు. లై బీజగణిత పద్ధతి ఉపయోగించి వివిధ సమరూప బిందువు సమూహాలకు చెందిన అణువుల యొక్క అధిక నాణ్యత కంపన పౌన:పున్యాలు అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. సిమెట్రీ-అడాప్టెడ్ లై ఆల్జీబ్రాయిక్ పద్ధతుల ద్వారా అణువులలో వైబ్రేషనల్ స్పెక్ట్రాను మోడలింగ్ చేయడానికి ఒక కొత్త గణిత విధానాన్ని ఈ పరిశోధన అందించింది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అధ్యాపకు డు డాక్టర్ జె. విజయశేఖర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడిం చారు. డాక్టర్ లావణ్య శోధన సైద్ధాంతిక స్పెక్ట్రోస్కోపీలో గణనీయమైన పురోగతిని అందించడ మే గాక, కంపన శక్తి స్థాయిలను అంచనా వేయడంలో మెరుగైన ఖచ్చితత్వం, గణన సామర్థ్యా న్ని ప్రదర్శిస్తున్నట్టు తెలిపారు. ఈ పరిశోధన లీనియర్, నాన్-లీనియర్, ఐసోటోపోలోగ్ నిర్మాణాలతో సహా విభిన్న పరమాణు వ్యవస్థలను అన్వేషిస్తుందన్నారు. ఇది వివిధ సిమెట్రీ పాయింట్ గ్రూపులలో మొట్టమొదటి క్రమబద్ధమైన అధ్యయనాన్ని సూచిస్తున్నట్టు తెలియజేశా రు. డాక్టర్ లావణ్య సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అంబర్పేట సీఐ కిరణ్ కుమార్‌కు సన్మానం



**హైదరాబాద్ :** అంబర్పేట పోలీస్ స్టేషన్ కు నూతనంగా సిఐ గా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అంబర్పేట డిడి కాలనీ వాసులు. ఈ సందర్భంగా ఆర్ రామిరెడ్డి అంబర్పేట సీఐ కిరణ్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి తో పాటు సంతోష్ రెడ్డి దుర్గాప్రసాద్ ఉదయ్ గౌడ్ చలసాని శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బీజేపీ మండలం కార్యకర్తల సమన్వయం సమావేశం



**జనగాం :** జనగాం జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్‌లో బిజెపి పార్టీ మండలం అధ్యక్షుడు బస్వా భాస్కర్ అధ్యక్షతన కార్యకర్తల సమన్వయం సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్,రాష్ట నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ పాక్ ఉగ్రవాదు దాడి ని తిప్పిన కొట్టిన ఘనత మోడికె చెందుతుందన్నారు. పాక్ ఉగ్రవాద స్థావరాలను కుక్కటి వేళ్ళతో మట్టి కరిపించిన ఘనత మోడి దే పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ ఎమ్మెల్యే యశ్వసిని రెడ్డి గెలిచి 18 నెలలు గడస్తున్న పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ పనులు ఇప్పటివరకు మీటిం గ్ల వరకే పరిమితం అయ్యాయి యాసంగిలో వరి పంట పొలాలు ఎండిపోయిన రైతులను కనీసం పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే కమిషన్ల కోసం పనులు కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు, సొంత పార్టీ నేతలలే అత్త కోడలు రాజకీయంతో విసుగి చెందుతున్నారు రాన్నున్న ఎన్నికల లో కాంగ్రెస్ భూస్థాపితం కానుంది అని లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. జనగాంలో మే 19న జరిగే తిరంగ జెండా యాత్రను విజయవంతం చేయాలన్నారు.

# లక్ష్మీదేవి పల్లి గ్రామానికి నూతన రోడ్డు వేయాలి

**- గ్రామస్తుల వినతి**



**పరిగి :** మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా ఉందని గ్రామస్తులు ఆరోపించారు. నిత్యం గ్రామం నుండి పొలాలకు వెళ్లే రైతులు పరిగి పట్టణానికి వెళ్లే వాహనదారులు, విద్యార్థులు నిత్యం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు శ్రీశైలం,మల్లేష్ తెలిపారు. మా గ్రామం పరిగి పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ అభివృద్ధిలో వెనుకబడి ఉందని అన్నారు. రోడ్డు మధ్యలో ఉన్న బ్రిడ్జి క్రిందికి ఉండటంతో వర్షాకాలంలో పంటలు వేయడానికి వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మారిన గ్రామంలో అభివృద్ధి జరగడం లేదని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు శ్రీశైలం తెలిపారు. గ్రామస్తులు శ్రీనివాస్,ప్రవీణ్,వంశీ, విష్ణు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ బాలుర గురుకులంలో ప్రవేశాలకు ఆహ్వానం

**మెట్‌పల్లి :** మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు కళాశాల మైనార్టీ విభాగంలో 5%ఋ%తరగతి నుండి 9వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఎంపీసీ బైపీసీలలో అడ్మిషన్లకు ఆహ్వానం పలుకుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు మసీదులలో క్యాంపెనింగ్ నిర్వహించారు. క్యాంపెనింగ్ లో భాగంగా మైనార్టీ పాఠశాలలో విద్యార్థుల కొరకు కల్పిస్తున్న , వసతుల గురించి మైనార్టీ సోదరులకు అవగాహన కల్పించడానికి ప్రతి మసీదులలో స్టాల్స్ ఏర్పాటు చేసినారు. ఈ స్టాల్స్ లో తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల కొరకు ఉచితంగా పంపిణీ చేస్తున్న పుస్తకాలు, బూట్లు,బ్లాంకెట్ ప్లేట్, గ్లాస్, 3 జతల దుస్తులు, స్పోర్ట్స్ యూనిఫామ్ మరియు ఆట వస్తువులు తదితర వాటిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా సాధారణ విద్యార్థితో అసాధారణ ఫలితాలు సాధిస్తున్న మైనార్టీ గురుకులంలో తమ పిల్లలకు అడ్మిషన్ తీసుకొని వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని మైనారిటీ గురుకులంలో ప్రైవేటు పాఠశాలలకు దీటు గా అత్యధిక మార్కులను గురుకుల విద్యార్థులు సాధించారాని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశా లను సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ సోదరులను ప్రిన్సిపల్ కే తిరుపతి కోరారు.

# విక్రమరావు మరణం తీరని లోటు....ఆయన జీవితం ఈ తరం పాత్రికేయులకు ఆదర్శం

**విక్రమ రావుకు ఘన నివాళులర్పించిన జర్నలిస్టు నేతలు**



**హైదరాబాద్ :** జాతీయ జర్నలిస్టుల ఉద్యమ నాయకుడు, సీనియర్ పాత్రికేయుడు దివంగత కోటంరాజు విక్రమరావు అకా ల మరణం జర్నలిస్టుల ఉద్యమానికి తీరని లోటని పలువురు వక్త లు పేర్కొన్నారు. సామాజిక స్పృహ, ప్రజాస్వామ్య నైతిక విలువల తో యాభై ఏండ్లు జర్నలిస్టుగా పని చేసి దేశవ్యాప్తంగా జర్నలిస్టు ల హక్కుల సాధనకై అనేక పోరాటాలు చేసిన విక్రమ్ రావు జీవి తం పాత్రికేయులకు ఆదర్శమని అన్నారు. విక్రమ్ రావు ఆశయా లను ముందుకు తీసుకువెళ్లేందుకు పాత్రికేయులు కృషి చేయాల ని కోరారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే),తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయగాన సభలో దివంగత కె.విక్రమ్ రావు సంతాపసభ జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్ష తన జరిగిన ఈ సంతాపసభలో ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం,సీనియర్ పాత్రికేయు డు గౌరీ శంకర్, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రాం చందర్, బండి విజయ్ కుమార్,గుడిగె రఘు, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొని విక్రమ్ రావు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడు తూ..జర్నలిస్టుల ఉద్యమానికి అంకితమై గత 60 సంవత్సరాలు గా పాత్రికేయ సమాజానికి సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి విక్రమ్ రావు అని కొనియాడారు. తెలుగువాడైన విక్రమ్ రావు జాతీయ అంతర్జాతీయ స్థాయి పాత్రికేయుడుగానే కాకుం డా ఆ స్థాయి యూనియన్ లీడర్ గా ఎదిగిన గొప్ప నాయకుడని అన్నారు. జర్నలిస్టుల ఉద్యమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసా గించారని వారు పేర్కొన్నారు. 1950లో ఢిల్లీలో ఏర్పడిన ఐఎఫ్ డబ్ల్యూజే వ్యవస్థాపకుల్లో విక్రమ్ రావు కీలకపాత్ర పోషించారని, దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలలో యూనియన్ విస్తరించి జర్నలిస్టుల సమస్యలపై అనేక ఉద్యమాలు నడిపించారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ..జర్నలిజం వృత్తికే వన్నె తెచ్చిన విక్రమ రావు.. ఈ తరం జర్నలిస్టులకు మార్గదర్శకులని అన్నారు. విక్రమ రావు మరణించే వరకు ఆయన కలం,గళం ఆగలేదని, సమాజం కోసం కలం,జర్నలిస్టుల హక్కులకోసం గళం కొనసా గించారని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే నుంచి అనేక జర్నలిస్టు సంఘాలు పుట్టుకొచ్చినా, ఈ సంఘాన్ని చీల్చాలనే కుట్రలు ఎందరు చేసినా విక్రమ్ రావు నేతృత్వంలో చెక్కుచెదరకుండా దేశవ్యాప్తంగా బలపడిందని అన్నారు. జర్నలిస్టుల హక్కుల పై నలభై ఏళ్లు పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిన ఘనత విక్రమరావుదే అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు,జర్నలిస్టు సంఘాల నాయకులు కె.పాండురంగారావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు, దామెర జగదీశ్వర్, బొల్లం శ్రీనివాస్, తూము వెంకటరామకృష్ణ, జె.ఉదయ్ భాస్కర్ రెడ్డి,అశోక్ గౌడ్, పర్వతాలు,గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొని విక్రమ రావుకు నివాళులర్పించారు.

# జాతీయ డెంగి నిర్మూలన ర్యాలీ జిల్లా వైద్యాధికారి

**మహబూబాబాద్ :** నేడు జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నుండి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి రాథోడ్ , జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భముగా వైద్యాధికారి మాట్లాడుతూ, డెంగ్యూ వ్యాధి ప్రజారోగ్యానికి పెను సమస్యగా మారిందని ప్రజలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా కృషిచేస్తేనే నియంత్రించడం సాధ్యమవుతుందన్నారు. ఎందుకంటే,ఇది మానవ ప్రేరేపిత వ్యాధి. దోమల వృద్ధికి అనుకూలమైన పరిస్థితులను మనుషులే సృష్టిస్తు న్నారని అందువల్ల డెంగీ పీడ వదిలిపోవాలంటే దోమల నియంత్రణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, దోమలు వృద్ధి చెందకూడదంటే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు వంటివి ఇంటి చుట్టుపక్కల ఉండకూడదని, ఇంట్లో దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు, ప్యాంట్లు ధరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇలాంటి జాగ్రత్తలపై క్షేత్ర స్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది వాడవాడలా విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నివేదిక ప్రకారం గడిచిన రెండు దశాబ్దాల్లో ప్రపంచ వ్యాప్తంగా 52 లక్షల డెంగీ కేసులు నమోదయ్యాయని. ఏటా నలభై వేల మందిదాకా దీని మూలంగా మృత్యువాత పడుతున్నారని, పేర్కొంటూ ప్రతి సంవత్సరం మే 16ను జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించిందని ఆయన తెలిపారు. డెంగీ వ్యాధికి ఇప్పటివరకు కచ్చితమైన ఔషధం, టీకా అందుబాటులో లేవని డెంగీ సోకిన వారిని కుట్టిన దోమలు, ఇతరులను కాటు వేసినప్పుడు ఈ వ్యాధి వారికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని, అందువల్ల డెంగీ బారిన పడినవారు తప్పనిసరిగా దోమతెరల్లోనే నిద్రించాలని. డెంగీ వ్యాధి సోకిన 60శాతంవ్యక్తుల్లో ఎలాంటి లక్షణాలు కనిపించవని ఇలాంటి వారి ద్వారా వ్యాధి ఇతరులకు వ్యాపించే అవకాశం ఉందని అందువల్ల డెంగీ విజృంభించిన ప్రాంతాల్లో విస్తృతంగా నిర్ధారణ



పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఆర్ఎంఓ లు డాక్టర్ జగదీశ్వర్ , హర్షవర్ధన్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఇన్ చార్జ్ డిపిహెచ్ఎన్ఓ సక్కుబాయి, ఆరోగ్య విద్యా బోధకులు కె.వి. రాజు, పురుషోత్తం , సబ్ యూనిట్ ఆఫీసర్ గోపిచంద్, శ్రీరామ్. ఎంపిహెచ్ఈఓ పొబిలిశెట్టి రామకృష్ణ, కేఎల్ఎన్ స్వామి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఈ కృష్ణ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మహబూబాబాద్ సిబ్బంది, టీ హబ్, పాలియేటివ్ కేర్, డిఐసి మేనేజర్ విజ్ఞేశ్వర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌కి మ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘన స్వాగతం



**అనంతపురం :** ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి అనంతపురం నగరానికి వచ్చిన నారా లోకేష్ ఘన స్వాగతం లభించింది. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో కనివినీ ఎరుగని రీతిలో మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం పలికారు. గుత్తి పర్యటన ముగించుకుని నగరానికి చేరుకున్న లోకేష్ కు తపోవనం సర్కిల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి రెండు భారీ గజమాలలు వేసి అభిమానం చాటుకున్నారు. ఎమ్మెల్యే వెంట వందలాది మంది కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి లోకేష్ కు స్వాగతం పలికారు. ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ మంత్రి లోకేష్ ముందుకు సాగారు. తపోవనం సర్కిల్ జన సంద్రాన్ని తలపించింది. ఆ తర్వాత ఇటీవల మరణించిన అనంతపురం టీడీపీ మైనార్టీ నాయకులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేఎమ్ జాకీవుల్లా కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అక్కడి నుంచి మంత్రి నారా లోకేష్ తిరుగుపయనమయ్యారు. అనంతపురం నగరంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్న అన్ని కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలో అభివృద్ధి, రాజకీయ అంశాల గురించి మంత్రి లోకేష్ ఎమ్మెల్యే దగ్గుపాటితో చర్చించారు.


# ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ నిర్లక్ష్యం

**రూ.8,000 కోట్లకు చేరిన బకాయిలు**
**టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్**



**ఆమనగల్లు:** జు రియంబర్స్ మెంట్ పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య పూరిత ధరణితో లక్షల మంది పేద విద్యార్థుల భవి తవ్యంప్రమాదంలో పడిందని టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు రాష్ట్రంలో దాదాపు రూ. 8,000 వేల కోట్లకు పెరిగిపోయిన ఫీజు రియంబర్స్‌మెంట్ తక్షణం చెల్లించాలంటూ శుక్రవారం ఆమనగల్‌లో ప్రెస్ మీట్‌లో వెల్లడించారు. ఇకపై అన్ని నిర్ణీత కాల పట్టిక ప్రకారం వాయిదాల్లే కుండా చెల్లింపు లకు చర్యలు తీసుకోవాలని కోరారు. రియంబర్స్ మెంట్ బకాయిలతో సంక్షోభంలో చిక్కుకున్న ప్రైవే టు కాలేజీలు, అధ్యాపకులకు వేతనాలు చెల్లించలేని దుస్థితి నెలకొందన్న లక్ష్మి నివాస్ గారు వేల సంఖ్యలో కాలేజీలు అప్పులతో మూతపడుతున్నాయని గుర్తు చేశారు. కోర్సులు పూర్తిచేసిన పేద విద్యార్థులు సర్టిఫికెట్లు పొందక ఉద్యోగాలకు దరఖాస్తు చేయలేక ఉన్నత విద్య అభ్యాసిం చలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. కాలేజీ యజమాన్యాలకు విద్యార్థులకు మధ్య జరిగిన గొడవలు పోలీస్ స్టేషన్‌ల వరకు వెళుతున్న పట్టించుకోరా? అని రాష్ట్ర సర్కార్ ను నిలదిం చారు. 'ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఓటీఎస్ కింద సెటిల్ చేసి ఇకనుంచి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే చెల్లిస్తామని గతంలో జేఎన్టీయూలోను అసెంబ్లీలోను సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు' అని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి నివాస్ గుర్తు చేశారు. తక్షణం ఫీజు బకాయిలు చెల్లించకపోతే తదుపరి పరిణామాలకు ప్రభుత్వానిదే బాధ్యత అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల వంశీ, రాష్ట్ర కోఆర్డినేటర్ సుదర్శన్, సోషల్ మీడియా ఇన్చార్జ్ చిక్కిసందీప్,ఆమనగల్ మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ గట్టు మైసమ్మ ఆలయంలో చోరీ



**ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున దొంగలు బీభత్సం సృష్టించారు. గట్టు మైసమ్మ ఆలయంలో తాళాలు పగలగొట్టి హుండీ ఎత్తుకెళ్లారు. పక్కనే ఉన్న చెట్ల పొదల్లో రెండు హుండీలు పడేశారు. మొత్తం 6 హుండీలను దోచుకెళ్లారు. రెండు నెలలుగా లెక్కించని ఆరు హుండీలు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి క్లూస్ టీం సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

# క్రీడాకారులకు అండగా నిలుస్తా

**కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి**



**పరిగి:** పట్టణంలోని న్యూ బ్రిలియంట్ పాఠశాలలో కొనసాగుతున్న ఉచిత కబడ్డీ శిక్షణ శిబిరానికి కె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి 20,000 రూపాయలు నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడల వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. క్రీడాకారులు నైతిక విలువలతో మీ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా,రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీను నాయక్,రమేష్ నాయక్,శ్రావణ్ ,శివకుమార్, రిషి తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూపై అవగాహన ర్యాలీ



**మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంవెంపేట్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలంనందు జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ అవగాహన సమావేశము ఏర్పాటు చేసి డెంగ్యూ ర్యాలీ నిర్వహించినైనది. మరియ మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి అధ్యక్షతన సబ్ యూనిట్ ఆఫీసర్ మీర్జా విలాయత్ బిగ్. మరియు HEO రమేష్ మాట్లాడుతూ సమాజంలో భాగ్యస్యామ మై డెంగ్యూను నివారించాలన్నారు దోమలను నిర్మూలిం చండి దోమ కాటు నుండి రక్షించండి అని పిలుపునిచ్చారు ప్రతి మంగళవారము శుక్రవారం డ్రైడేగా పాటించి నిల్వ ఉన్న నీటిని తొలగించి ఆరబెట్టి మళ్లీ నీటిని నింపుకోవాలని తెలిపారు ఇళ్లలోని కుండీలలలో నిల్వ ఉన్న నీళ్లను టైర్లలో కూలర్ లలో ఉన్న నీటి ని తొలగించాలన్నారు ఇంటి పక్కన నీరు నిలవకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అంజిత్ రెడ్డి సబ్ యూనిట్ ఆఫీస్ మీర్జా విలాయత్ బెగ్ డాక్టర్ నాగార్జున మరియు హెచ్ ఈ ఓ రమేష్ సూపర్వైజర్ అచ్యుత్ రావు .సువర్ణ ANM ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# కుల్కచర్ల నూతన ఎస్సై వీ రమేష్



**పరిగి :** కుల్కచర్ల మండలం నూతన ఎస్ఐగా వీ రమేష్ పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో కుల్కచర్ల ఎస్సైగా పనిచేసిన అన్వేష్ రెడ్డి బదిలీపై వెళ్లారు. తాండూర్ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహించిన వి,రమేష్ కుల్కచర్ల ఎస్ఐగా బదిలీపై రావటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణధ్యేయంగా పనిచేయడంజరుగుతుందని పేర్కొన్నారు.

# పరిగిలో డెంగ్యూ నిర్మూలనపై అవగాహన ర్యాలీ



**పరిగి :** జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్క రించుకొని పరిగి పట్టణంలో వైద్యాధికారి విద్యాప్రియ, మలేరియా అధికారి వెంకన్న ఆధ్వర్యంలో డెంగ్యూ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దోమలను నిర్మూలించండి దోమ కాటు నుండి రక్షించండి అని పిలుపునిచ్చారు ప్రతి మంగళవారము శుక్రవారం డ్రైడేగా పాటించి నిల్వ ఉన్న నీటిని తొలగించి ఆరబెట్టి మళ్లీ నీటిని నింపుకోవాలని తెలిపారు. ఇళ్లలోని కుండీలలలో నిల్వ ఉన్న నీళ్లను టైర్లలో కూలర్ లలో ఉన్న నీటి ని తొలగించాలన్నారు. ఇంటి పక్కన నీరు నిలవకుండా చూడాలని, పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బ్యాడ్మింటన్ కోర్టుని ప్రారంభించిన ఉప్పల



**నాగోల్ :** బండ్లగూడ లోని సహాభావన టౌన్ షిప్ లో బ్యాడ్మింటన్ కోర్టును టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఫణి కుమార్, నాయకు నరేష్, ప్రగతి ,చైతన్య, శరత్, నాగరాజ్, విష్ణు, ప్రకాశ్, అభి, రాజేందర్ రెడ్డి, ఢిల్లీ నరేష్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పెన్షనార్స్ కుటుంబ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా శివారెడ్డి



**సరూర్ నగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనార్స్ కుటుంబ వెల్ఫేర్ అసోసియే షన్ అధ్యక్షుడిగా శివారెడ్డి నియామకం అయ్యారు. 2025-2027 వరకు అధ్యక్ష బాధ్యతలో ఉంటారు. ఎన్నికల అధికారిగా జీవీ.హనుమంత్ రావు ప్రధాన కార్య దర్శిగా శుభాకర్ రావు, కోశాధికారిగా యాదగిరి గౌడ్, వైస్ ప్రెసిడెంట్లుగా 5గురు, కార్యదర్శిలుగా6గురు, ఆర్గనైజింగ్ కార్య దర్శులుగా20, ఎంసీ మెంబెర్స్ గా ఎన్నికయినట్టు ఎన్నికల అధికారి తెలిపారు. ఈనెల 17వ తేదీ ఉదయం11.00.గంటలకు కొత్తపేటలో నీ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో సర్వ సభ్య సమావేశం లో ప్రమాణ స్వీకారం జరుగుతుంది అని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ఎన్నికలు సజవుగా అయినందుకు అసోసియేషన్ సభ్యులు గా ఉన్న యస్. ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యస్. రామ చంద్ర రావు అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి లను సంఘ కార్యాలయం లో ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో నరసింహ రావు, గోపాల్ రెడ్డి, పూర్ణ చంద్ర రావు, కృష్ణ రెడ్డి.పాల్గొన్నారు. అసోసియేషన్ అభివృధికి తమ వంతు సహకారం ఉంటుంది అని ప్రెసిడెంట్ శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి శుభాకర్ రావు లు తెలిపారు.

# మారోజు వీరన్న స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం సాధిస్తాం



**ఎల్బీనగర్ :** బహుజన విప్లవ వీరుడు మారోజు వీరన్న స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారాన్ని సాధిస్తామని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం ఎల్బీనగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మారోజు వీరన్న 26వ వర్ధంతిని నిర్వహించారు. మారాజు వీరన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బహుజన పాలన ఉండాలని ఆశించి కులాలవారీగా చైతన్యం తీసుకొచ్చా డు అని అన్నారు. భారతదేశంలోనే తొలిసారిగా కులవర్గ సిద్ధాంత దృక్పథాన్ని రూపొందించే అమలు పోరాటం చేస్తున్న క్రమంలో అమరుడయ్యారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అగ్రకుల ఆధిపత్యం, నిర్మూలన కోసం రాజకీయ నాయకత్వం, సామాజిక నాయకత్వం పునాదు లు నిర్మించాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చామకూర రాజు ,మారోజు రామాచారి ,శ్యాంసుందర్ గౌడ్, కె వి గౌడ్, పుష్పగిరి, తెలంగాణ వెంకన్న , శ్రీనివాస్ గౌడ్,చారి తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, నీర్నెముల గ్రామంలో ఎంపీ యుపిఎస్ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించినారు. ప్రభుత్వ పాఠశాల లో చదవడం ద్వారా పిల్లలకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను నాణ్యమైన విద్యతో పాటు పుస్తకాలు, నోట్ బుక్స్, రెండు జతల బట్టలు, నాణ్యమైన భోజనం, పౌష్టికాహారంతో కూడిన స్నాక్స్ విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేస్తుందని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల పైన, ప్రభుత్వ ఉపాధ్యాయుల పైన నమ్మకం ఉంచి వారి యొక్క పిల్లల భవిష్యత్తుకు నాణ్యమైన పునాదులు కేవలం ప్రభుత్వ పాఠశాల ద్వారా మాత్రమే అందుతాయని తెలిపినారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన రాష్ట్రంలో ఎంతో మంది గొప్ప ఐఏఎస్ ఆఫీసర్స్, ఐపీఎస్ ఆఫీసర్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలను పొందినారని, ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి,ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని,రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తున్న కారణంగా ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల పైన నమ్మకం ఉంచి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాకి శ్రీనివాస్ రెడ్డి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలేరు



**హైదరాబాద్ :** అంబర్పేట మండల పరిధిలోని 28 మంది లబ్ధిదారులకు సుమారు 10 లక్షల 32 వేల రూపాయల సీఎంఆర్ చెక్కులను శుక్రవారం ఉదయం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజలు తమ ఆరోగ్యాన్ని నిత్యం కాపాడుకునే విధంగా శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండే విధంగా చూసుకోవాలని శరీరాన్ని వ్యాయామము నడక యోగా లాంటి వాటితో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.

# ఇంజినీరింగ్ ఫీజులు పెంచాలని అలోచన చేయడం సిగ్గు చేటు

**ఏఐఎఫ్డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**



**హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులు పెంచకుండా చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బీ కేటగిరీ సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. డొనేషన్ల పేరుతో రూ. లక్షలు వసూలు చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్న కాలేజీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలు ఫీజులు పెంచాలంటూ టీఏఎఫ్ఆర్సీ ముందు ప్రతిపాదనలు ఉంచాయని తెలిపారు. వాటిని తిరస్కరించాలని కోరారు. ఇప్పటికే ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలు అధిక ఫీజులను వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడు తున్నాయని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ విద్యను పూర్తిగా వ్యాపారమయం మార్చాయని తెలిపారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్య అందకుండా పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హతలేని వారితో కాలేజీలను నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. తనిఖీల సమయంలో కొందరు అధ్యాపకులను నియమించు కుంటున్నాయని తెలిపారు.

# నిరంజన్ యాదవ్ సేవలను పార్టీ గుర్తించాల్సిన అవసరం ఎంతో ఉంది

**40 ఏండ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ తప్ప ఇంకో జెండా తెలియని కుటుంబం బొల్లారం తోకల నిరంజన్ యాదవ్**





**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమకారునిగా, ఉస్మానియా యూనివర్సిటీ బీసీ నేతగా పదవులు కాకుండ పార్టీ ని 40 ఏండ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ తప్ప ఇంకో జెండా తెలియని కుటుంబం బొల్లారం తోకల నిరంజన్ యాదవ్.కాంగ్రెస్ పార్టీ ప్రగతికి కృషి చేస్తున్నారు. నిరంజన్ యాదవ్ రాహుల్ గాంధీ పాటు భారత్ జోడో యాత్రలో జమ్మూకాశ్మీర్ వరకు క్రమశిక్షణ గల కార్యకర్త_గా యాత్రలో కాశ్మీర్ వరకు పాల్గొన్నారు. లైన్ రూపంలో రోజు నడవడం గమనించిన ఆల్ ఇండియా సేవాదళ్ అధ్యక్షులు పిలిపించుకొని తెలంగాణ లో సేవాదళ్ యొక్క స్థితి గతులను తెల్సుకొని పటిష్ఠంగా ప్రణాళికను చేయాలనీ వాటి కోసం కృషి చేయాలనీ, వాటి బాధ్యతలను కొద్దికాలం అప్పగించారు. అందు లోని భాగమే పలు ట్రైనింగ్ , వివిధ రాష్ట్రాలలో జరిగే ముఖ్య కార్యక్రమాలలో పాల్గొనాలి సూచించారు. ఆల్ ఇండియా అధ్యక్షుల పిలుపు మేరకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్ 2సంవత్సరాల కాలముందే తెలంగాణ లో మొదటి భారీ మీటింగ్ నిరంజన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తెలంగాణలో మండలం, గ్రామ స్థాయికి వెళ్లడంలో తనవంతు కృషి అదేవిధంగా ఈ దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయాలకు కృషి చేస్తూ నిరంజన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ కి పనిచేస్తున్నారు. వాటిలోని భాగమే నిరంజన్ యాదవ్ జార?oడ్ రాష్ట్రము లో పార్టీ గెలుపు కై రెండు నెలల పాటు పనిచేసారు అదేవిధంగా ఏఐసీసీ వార్ రూమ్ కో ఆర్డినేటర్ గా ,తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ సేవాదళ్ కాంగ్రెస్ గా, యూత్ కాంగ్రెస్ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీగా, 2019 ఎంపీ ఎలక్షన్ కాంగ్రెస్ పార్టీ కి జహీరాబాద్ కో ఆర్డినేటర్ గా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశించిన ఏ పనినైనా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

# మహేశ్వరం అభివృద్ధి ప్రదాత సబితా ఇంద్రారెడ్డి

**అవగాహన లేకుండా మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు**
**దాదాపు రూ. 2600 కోట్లతో అభివృద్ధి చేశారు: ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ**



**మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి ప్రాధాత మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అని, మంత్రిగా ఉన్న సమయంలో దాదాపు నియోజకవర్గాన్ని రూ .2600 కోట్లతో అభివృద్ధి చేశారని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, నియోజకవర్గం బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహ రెడ్డిలు అన్నారు. శుక్రవారం మహేశ్వరంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గురువారము జల్పల్లి మున్సిపాలిటీ ప్రెస్ మీట్ లో దేప భాస్కర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అవగాహన లోపంతో మాట్లా డడం సరికాదన్నారు. నియోజకవర్గానికి మంచి చేస్తారనే ఉద్దేశంతో ప్రజలు దీవించి ఓట్లు వేసి భారీ మెజారిటీతో సబితా ఇంద్రారెడ్డి నీ గెలిపించారు అని అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ తోపాటు మహేశ్వరం నియోజకవర్గంలో 2 వేల 600 కోట్ల నిధులతో మహేశ్వరము నియోజక వర్గము రూపురేఖలు మార్చిన ఘనత సబితా ఇంద్రారెడ్డి కే దక్కుతుంది అని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాలను తీసుకువచ్చింది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1600 చెక్కులు ఒకేరోజు పంచడం జరిగిందన్నారు. పాలన చేతగాని మీరు 6 గ్యారంటీలు 420 అలివి గాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు తప్ప,గత ప్రభుత్వం మీద సబితా ఇంద్రారెడ్డి మీద ఆరోపణలు చేయడం మీ మూరత్వా నికి నిదర్శనము అని అన్నారు. కార్యక్రమంలో మహేశ్వరం మండల పిఎసిఎస్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ డైరెక్టర్ మంచే పాండు యాదవ్, మహేశ్వరం మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, నాయకులు న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నవీన్, సయ్యద్ ఆదిల్ అలీ,మహేశ్వరం మండల పిఎసిఎస్ డైరెక్టర్ ప్రభాకర్,మహేశ్వరం గ్రామశాఖ అధ్యక్షులు కృష్ణ యాదవ్,మహేందర్, సిద్ధులు,శ్రీశైలం, పెంబర్తి శ్రీనివాస్, ఉద్యమ నాయకులుపాల్గొన్నారు.

# కామ్రేడ్ మారోజు వీరన్న 26వ వర్ధంతి



**హనుమకొండ :** కామ్రేడ్ మారోజు వీరన్న 26వ వర్ధంతిని హనుమకొండ పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ నిరవహించారు. ఈ సందర్భంగా చాపర్తి కుమార్ మాట్లాడుతూ.. వందల సంవత్సరాలుగా పీడనకు గురైన తెలంగాణ విముక్తి కోసం ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తెలంగాణ మహాసభను ఏర్పాటు చేసి మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారభించడమే కాకుండా ఏక కాలంలో తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన కోసం దేశంలోనే అత్యున్నత, ఆదర్శవం తమైన పోరాటం చేసిన కామ్రేడ్ మారోజు వీరన్నను ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్లో కాల్చి చంపిందని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరామ్ చూపిన సిద్ధాంత మార్గములో సామాజిక న్యాయం, బహుజన రాజ్యం కోసం దేశంలోనే వినూత్నంగా ఉద్యమాన్ని ప్రారంభించిన కా. మారోజు వీరన్న ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. వీరన్న 26 వ వర్ధంతి పురస్కరించుకొని బహుజన రాజ్య స్థాపన కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, సమాజం చేయి చేయి కలిపి రాజకీయంగా ముందుకు సాగాల్సిన అవసరముందన్నారు. సామాజిక న్యాయం, బహుజన రాజ్యం అనే నినాదంతో తెలంగాణలో ఉధృతంగా కొనసాగుతున్న ఉద్యమాన్ని వీరన్న స్ఫూర్తితో, వీరన్న సిద్ధాంతంతో మరింత శాస్త్రీయంగా ముందుకు తీసుకపోవాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొందండి

**ఇనుగుర్తి ఎంపీపీఎస్ టీచర్స్ బడిబాట**



**ఇనుగుర్తి:** స్థానిక మండలపరిషత్ ప్రాథమికపాఠశాలలో ప్రవేశం పొందాలని కోరుతూ మండల కేంద్రం ఇనుగుర్తిలో శుక్రవారం సంబంధిత ఉపాధ్యాయులు హెచ్ఎం వీరన్న ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. ఉపాధ్యాయ శిక్షణ పొంది,పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించి అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులం ఉన్నామని పేరెంట్స్ కు ఇల్లిల్లు తిరుగుతూ వివరించారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు,ప్లే గ్రౌండ్,నీటి వసతి, మధ్యాహ్నభోజనం వంటి సౌకర్యాల తో ఉచిత విద్యా బోధన ఉంటుందని తెలిపారు. దీంతో ఐదుగురు పేరెంట్స్ పిల్లలను అడ్మిషన్ చేయించారు. అంతకు మునుపు పాఠ శాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు కార్యక్రమంలో హెచ్ఎం వీరన్న, టీచర్స్ ఎం వేంకటేశ్వరచారి, సారంగపాణి, రేవతి, వైడూర్యం, దద్దు యాకన్న పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ రాజేశ్‌కి సన్మానం



**కడ్తాల్:** రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్‌ను ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా రాష్ట్ర, జిల్లా కమిటీలు నియమించిన సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యామ రాజేష్ యువ నాయకుడిగా చురుకైన పాత్ర పోషిస్తూ యూత్ కాంగ్రెస్‌లో గుర్తింపు పొందారన్నారు. ఆయన నాయకత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరుగుతుందని అన్నారు. అనంతరం క్యామ రాజేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ కమిటీలకు హృదయపూర్వక కృతజ్ఞతలని, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, యువత సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలతో కలిసి అవిశ్రాంతంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి భీఖ్యా నాయక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మా నాయక్,మండల పార్టీ అధ్యక్షులు బీచ్యా నాయక్, సేవాదల్ అధ్యక్షులు లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, టౌన్ అధ్యక్షులు భాను కిరణ్, ఎస్సీ సెల్ నాయకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**విద్యార్థుల శారీరక , మానసిక ఆరోగ్యానికి ఆటలు ఎంతో అవసరం**
**బస్తీలు కాలనీలలోని ప్లే గ్రౌండ్లను పరిరక్షించే బాధ్యత స్థానిక ప్రజలదే**



**హైదరాబాద్ :** ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్‌లో నివి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అండర్-14 క్రికెట్ పోటీల ను శుక్రవారం ఉదయం ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా క్రీడాకారు లను ఆప్యాయంగా పలకరించి వారిని ఉత్తేజపరిచాడు. ఆయన మాట్లాడుతూ ఈ క్రికెట్ పోటీలను నిర్వహించిన నిర్వాహకులకు, పాల్గొంటున్న యువ క్రీడాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపాడు. విద్యార్థుల శారీరక , మానసిక ఆరోగ్యానికి ఆటలు ఎంతో అవసరం. అని,అయితే మన రాష్ట్రంలో, ముఖ్యంగా హైదరా బాద్ నగరంలో ప్లే గ్రౌండ్ల కొరత తీవ్రమైంది. విద్యాసంస్థలు కూడా ఆటలకు ప్రాధాన్యత ఇవ్వకుం డా కేవలం చదువుపై మాత్రమే దృష్టి కేంద్రీకరిస్తున్నాయి. జీహెచ్ఎంసీతో పాటు, కొన్ని కాలనీ సంఘాలు ప్లే గ్రౌండ్లను పార్కులుగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నాయి. పార్కుల అవసరం ఉన్నప్ప టికీ, పిల్లలకు ఆటల కోసం ఓపెన్ గ్రౌండ్లు అవసరం. ఇవి వారి భవిష్యత్తుకు ఎంతో అవసరం. ప్రభుత్వ స్థలాలను అమ్మకుండా, వీటిని ఓపెన్ గ్రౌండ్లుగా, ప్లే ఏరియాలుగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని అన్నాడు. ఈ స్థలాలు రాబోయే తరాల అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడతాయి. ప్రతి బస్తీ, కాలనీలోని సంఘాలు తమ పరిధిలో ఉన్న ప్లే గ్రౌండ్లను పరిరక్షించే బాధ్యతను తీసుకోవాలి. ప్రభుత్వ స్థలాలను పచ్చదనంగా ఉంచుతూ, పిల్లల కోసం అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలి. కార్పొరేటర్ ఈ స్థలాలు రాబోయే తరాల అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడతాయి. ప్రతి బస్తీ, కాలనీలోని సంఘాలు తమ పరిధిలో ఉన్న ప్లే గ్రౌండ్లను పరిరక్షించే బాధ్యతను తీసుకోవాలి. ప్రభుత్వ స్థలాలను పచ్చదనంగా ఉంచుతూ, పిల్లల కోసం అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నాడు. కార్యక్రమంలో రమేష్ రామ్, వినయ్, కుమా,ర్ కార్పొరేటర్ రచన, శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# హైపర్‌టెన్షన్‌పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**డా. ఎం మనోజ్ రెడ్డి**



**బషీర్ బాగ్:** అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారు తప్పకుండా పలు రకాల జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందనీ యూపీహెచ్ సి ముషీరాబాద్, బోలక్ పూర్ మెడికల్ ఆఫీసర్ డా. ఎం.మనోజ్ రెడ్డి అన్నారు. ముఖ్యంగా ఈ సమస్యతో బాధప డేవారు సులభంగా దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతుంటారనీ, ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే తప్పకుండా ముందుగానే శరీరంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుందనారు. జీవనశైలిలో మార్పులు చేర్పులు చేసుకోవాలన్నారు. హైపర్ టెన్షన్ సమస్య మరింత పెరిగి అనేక సమస్యలకు దారీ తీసే అవకాశం ఉందన్నారు. రక్తపోటు సమస్యలతో బాధపడేవారు దీనిని నియంత్రణలో ఉంచుకోవడానికి ప్రతి రోజు కేవలం ఆరోగ్యకరమైన ఆహారాలు తీసుకోవాల్సి ఉంటుందనీ, రోజు తినే ఆహారాల్లో పండ్లు, కూరగాయలు,తృణ ధాన్యాలు తప్పకుండా ఉండేటట్లు చూసుకోవాల్సి ఉంటుందన్నారు. దీంతో పాటు సంతృప్త కొవ్వు, ప్రాసెస్ చేసిన ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండాలని అన్నారు. ఎక్కువ మోతాదులో సోడియం కలిగిన ఆహారాలు తీసుకోవడం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నా యనీ, ముఖ్యంగా శరీర బరువు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయఉన్నాయన్నారు. సోడియం కలిగిన ఆహారాలకు దూరంగా ఉండడం మంచిదదన్నారు. హై బీపీ సమస్యతో బాధపడేవారు తప్పకుండా క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమస్యలతో బాధ పడేవారు కానీసం 150 నుంచి 200 నిమిషాల పాటు వ్యాయామాలు చేయాల్సి ఉంటుందన్నారు. అధిక రక్తపోటు సమస్యలతో బాధపడేవారు తప్పకుండా శరీర బరువును నియంత్రించుకోవాల్సి ఉంటుందనీ,ఈ సమస్యతో బాధపడేవారు బరువు పెరిగితే అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. చాలా మందిలో ఒత్తిడి రోజు రోజుకు పెరుగుతోందనీ , ముఖ్యంగా అధిక రక్తపోటుతో బాధపడేవారు ఒత్తిడి బారిన పడితే అనేక సమస్యలు వచ్చే ఛాన్స్ ఉందని తెలిపారు.

# పిడుగుపాటుకు పాడి గేదె మృతి


**పరిశీలించిన ఆర్ఐ, వెటర్నరీ డాక్టర్**



**నెల్లికుదురు:** పిడుగుపాటుకు చూడి గేదె మృతి చెందిన ఘటన మహబూబాబాద్‌జిల్లా నెల్లికుదురు మండ లంలో చోటు చేసుకుంది. మండలంలోని మునిగలవీడు శివారు జయరాం తండ గుగులోతు బాలు నాయక్ కు చెందిన రూ 80,000 విలువగల చూడి గేదె గురువారం రాత్రి ఉరుములు,మెరుపులతో కూడిన గాలి దుమారం, వర్షంలో పిడుగుపాటుకు గురై మృతి చెందింది. అదే గ్రామానికి చెందిన బిజెపి జిల్లా నాయకులు నల్లాని పాపారావు తహసిల్దార్ కోని చింతల రాజు,వెటర్నరీ డా.శ్రీనివాస్ లకు శుక్రవారం సమాచారం ఇవ్వడంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ దార రామకృష్ణ,పశు వైద్యులు శ్రీనివాస్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. నివేదిక ఉన్నతాధి,కారులకు పంపుతామని తెలిపారు. బాధిత రైతు బాలు నాయక్ ను ఆదుకోవాలని బిజెపి కాంగ్రెస్ నాయకులు నల్లా ని పాపారావు,తుప్పతూరి రాజు సంబంధిత అధికారులను ప్రభుత్వాన్ని వేర్వేరుగా కోరారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలి

**- బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎం నరసింహస్వామి**



**మహబూబాబాద్ :** రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనను వేగవంతంగా పూర్తి చేయాలని బి.సి. సంక్షేమ శాఖ అధికారి ఎం.నరసింహస్వామి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో బి.సి డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ దేశి రామ్ నాయక్, ఎల్.డి.యం సత్యనారాయణ మూర్తి లతో కలిసి రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల యొక్క పరిశీలనపై మహబూబాబాద్ వార్డ్ ఆఫీసర్లతో మరియు మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారి నుండి హార్డ్ కాపీలు రాని యెడల వారికి ఫోన్ చేసి కాపీలు త్వరగా వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా బ్యాంకుల నుండి సిబిల్ వెరిఫికేషన్ నివేదికలను త్వరగా తీసుకొని వచ్చి మీకు ఇచ్చిన టార్గెట్లను త్వరితగతిన పూర్తి చేయాలని వార్డ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వార్డ్ ఆఫీసర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్‌కు మిచెల్ స్టార్క్ దూరం..



ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో.. విదేశీ క్రికెటర్లు ఐపీఎల్‌ను వీడి వెళ్లిన విషయం తెలిసిందే. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను అర్ధాంతరంగా ఆపివేయడంతో.. కొందరు విదేశీ ఆటగాళ్లు తమ దేశానికి వెళ్లిపోయారు. అయితే శనివారం నుంచి మళ్లీ మ్యాచ్‌లు పునర్ ప్రారంభంకానున్న నేపథ్యంలో. . కొందరు ఆటగాళ్లు తిరిగి వచ్చేందుకు వెనుకాడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్న స్పీడ్ బౌలర్ మిచెల్ స్టార్క్.. మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు రావడం లేదని స్పష్టం చేశారు. జట్టుతో మళ్లీ కలవడం లేదని ఫ్రాంచైజీలకు స్టార్క్ చెప్పినట్లు సమాచారం ఉన్నది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో మిచెల్ స్టార్క్ ప్రధాన బౌలర్‌గా ఉన్నాడు. ఈ సీజన్‌లో ఆ జట్టు తరపున అతను 11 మ్యాచుల్లో 14 వికెట్లను తీశాడు. అయితే ఢిల్లీ జట్టు ప్లేఆఫ్స్‌కు వెళ్లాలన్న సంకల్పంతో ఉన్న నేపథ్యంలో స్టార్క్ లేకుండా మిగితా టోర్నీ ఆడడం ఆ జట్టుకు కష్టమే కానున్నది. డీసీ జట్టుకు మళ్లీ ఫా డూప్లిసెస్ జత కలుస్తాడో లేదో ఇంకా స్పష్టంగా తెలియదు. కేవలం లీగ్ దశలో ఆడేందుకు మాత్రమే మళ్లీ జట్టుతో కలవనున్నట్లు ట్రిస్టన్ స్టబ్స్ తెలిపాడు. ఆ తర్వాత వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్లనున్నట్లు అతను పేర్కొన్నాడు.జేక్ ఫ్రేజర్ మెగుర్క్ స్థానంలో ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను డీసీ తీసుకున్ని. జేక్ ఫ్రేజర్ మళ్లీ ఇండియాకు రావడం లేదు. ముస్తఫిజుర్ రెహ్మాన్ కు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నుంచి క్లియరెన్స్ సర్టిఫికేట్ రావాల్సి ఉంది.ఆస్ట్రేలియా పేస్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ .. ఆర్సీబీ జట్టుతో జత కలిసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా వెళ్లిన అతను మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు ఇండియా వస్తున్నాడు. ఈ విషయాన్ని అతను కన్ఫర్మ్ చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్స్‌కు అర్హత కోల్పోయినా.. ఆ జట్టు ఆటగాళ్లు పాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు వస్తున్నారు. మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఆ క్రికెటర్లు నేరుగా లండన్‌లో జరిగే వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్తారు.

# ఇంగ్లండ్ పర్యటనకు శ్రేయస్ అయ్యర్ దూరం..

ఐపీఎల్ 2025 సీజన్ ముగిసిన వెంటనే టీమిండియా 5 టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 సైకిల్ ప్రారంభం కానుంది. టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు ఎంపిక సెలెక్టర్లకు సవాల్‌గా మారింది.కోహ్లీ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడు ఎవరా? అనేది చర్చనీయాంశమైంది. అయితే కోహ్లీ స్థానాన్ని శ్రేయస్ అయ్యర్ మాత్రమే భర్తీ చేయగలడని మాజీ క్రికెటర్లతో పాటు అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేసే జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కుతుందని భావిస్తున్నారు. అయితే గతేడాది సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ మధ్యలోనే శ్రేయస్ అయ్యర్‌పై వేటు పడింది. ఫిట్‌నెస్ సమస్యలతో పాటు బ్యాటింగ్ టెక్నిక్‌లో లోపం ఉండటంతో సెలెక్టర్లు జట్టు నుంచి తప్పించారు.మరోసారి ఆ బలహీనతల కారణంగానే ఇంగ్లండ్ పర్యటనకు శ్రేయస్ అయ్యర్ దూరమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా షార్ట్ బాల్స్ ఆడటంలో శ్రేయస్ అయ్యర్ తడబడ్డాడు. దాంతో ప్రతీ జట్టు శ్రేయస్ అయ్యర్ రాగానే షార్ట్ పిచ్ బాల్స్ వేస్తూ అందుకు అనుగుణంగా ఫీల్డ్ సెటప్ చేసి ఫలితం రాబట్టారు. ఈ బలహీనతపై వర్క్ చేసిన శ్రేయస్ అయ్యర్.. దాన్ని బలంగా మార్చుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో షార్ట్ పిచ్ బాల్స్‌ను బౌండరీకి తరలించి పరుగులు రాబట్టాడు. ఐపీఎల్‌లోనూ చెలరేగుతున్నాడు.షార్ట్ పిచ్ బాల్స్ వేసిన బౌలర్లను తనదైన శైలిలో శిక్షిస్తున్నాడు. అయితే వైట్ బాల్ క్రికెట్‌లో రాణించినట్లు.. టెస్ట్ ఫార్మాట్‌లో షార్ట్ పిచ్ బాల్స్‌ను బౌండరీలకు తరలించడం అంత సులువు కాదని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. విదేశీ పిచ్‌లు సహజంగానే బౌన్సీగా ఉంటాయి. ఈ క్రమంలోనే విదేశీ టెస్ట్ సిరీస్‌ల్లో శ్రేయస్ అయ్యర్‌ను ఆడించి రిస్క్ చేసే యోచనలో భారత సెలెక్టర్లు లేరు. సొంతగడ్డపై టెస్ట్ మ్యాచ్‌లు ఆడించిన తర్వాతే.. అతన్న విదేశీ పర్యటలకు ఎంపిక చేసే అవకాశం ఉంది. అయితే గతేడాదిగా దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించిన శ్రేయస్ అయ్యర్.. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ ఆ ఫామ్ కొనసాగిస్తున్నాడు.



# కేకేఆర్, ఆర్సీబీ మ్యాచ్‌కు సైతం వర్షం అడ్డంకి

**● సంక్లిష్టం కానున్న కేకేఆర్ ప్లే ఆఫ్ అవకాశాలు**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లోని 58వ మ్యాచ్ శనివారం, మే 17న రాత్రి 7:30 గంటలకు జరగనుంది. బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరగనుంది. ఆర్‌సీబీ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 2వ స్థానంలో ఉండగా.. మరో విజయంతో ప్లేఆఫ్ స్థానాన్ని దక్కించుకోవాలని ఆర్సీబీ భావిస్తోంది. అదే సమయంలో ఆరవ స్థానంలో ఉన్న కేకేఆర్ ఇంకా ప్లే ఆఫ్ రేసులో నిలవాలంటే తరువత మ్యాచ్ లో తప్పనిసరిగా విజయం సాధించాలి. కానీ ప్రతికూల వాతావరణం కేకేఆర్ అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. గురువారం బెంగళూరు నగరంలో భారీ వర్షం కురిసింది. తాజా వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం, శనివారం సైతం వర్షం కురిసే అవకాశం ఉంది. ఇదివరకే వర్షం కారణంగా కేకేఆర్ ఆడాల్సిన ఓ మ్యాచ్ రద్దు అయింది. వర్షం కారణంగా శనివారం జరగాల్సిన కేకేఆర్ ఆర్‌సీబీ మ్యాచ్ కనుక రద్దు అయితే, రెండు జట్లకు ఒక్కో పాయింట్ లభిస్తుంది. ఆర్‌సీబీ ఆ ఒక్క పాయింట్‌తో ప్లేఆఫ్ అర్హత సాధించనుంది. మరోవైపు వర్షం కేకేఆర్ ప్లే ఆఫ్ అవకాశాలను తుడిచిపెట్టినట్లే.



కోల్‌కతా ఈ సీజన్‌లో ఇప్పటివరకు 14 లీగ్ దశ మ్యాచ్‌లలో 12 మ్యాచ్‌లు ఆడి, 5 గెలిచింది, 6 ఓడింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. వారికి ఖాతాలో ప్రస్తుతం 13 పాయింట్లు ఉన్నాయి. 2 లీగ్ దశ మ్యాచ్‌లు (మే 17న ఆ, మే 25న ఎస్‌ఆర్‌హెచ్‌తో) మిగిలి ఉన్నాయి. రేపు కేకేఆర్, ఆర్‌సీబీ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయితే మ్యాచ్ నుంచి లభించే ఒక్క పాయింట్ వారిని 14కి తీసుకువెళుతుంది. అది టాప్ ఫోర్ ఫినిష్‌కు సరిపోదు. కనుక కేకేఆర్ ప్లేఆఫ్ ఆశలు సజీవంగా నిలవాలంటే కనీసం 16 పాయింట్లకు దాటాలి. అప్పుడు కనీసం చివరి వరకు ఇతర మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడి కేకేఆర్ ప్లే ఆఫ్ ఆశలు ఉంటాయి. 16 పాయింట్లు పొందడానికి లీగ్ చివరి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంటుంది. ఆర్‌సీబీ, ఎస్‌ఆర్‌హెచ్‌లపై విజయం సాధిస్తేనే కోల్‌కతాకు ప్లే ఆఫ్ ఆశలు ఇంకా మిగిలి ఉంటాయి. ఒగా, ఐపీఎల్ లీగ్ దశలో కనీసం 16 పాయింట్లు సాధించిన జట్లకు ప్లేఆఫ్స్‌లో స్థానం దక్కుతోంది. అయితే 16 పాయింట్లు దక్కినా సరైన రన్ రేట్ లేకపోతే ఆ జట్టు ఇంటి దారి పట్టనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ శనివారం రాత్రి రాయల్ చాలెంజర్స్ బెంగళూరును ఓడించగలిగితే, వారు కీలకమైన 2 పాయింట్లను సాధిస్తారు. పాయింట్స్ టేబుల్‌లో 15 పాయింట్లకు చేరతారు. అయితే, ప్లేఆఫ్స్‌కు చేరుకోవడానికి కేకేఆర్ కచ్చితంగా మిగిలిన 2 మ్యాచ్ లలో ఆర్సీబీ, సన్‌రైజర్స్ లపై విజయం సాధించక తప్పదు. అప్పుడు డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్ లీగ్ దశను 17 పాయింట్లతో ముగించి ప్లే ఆఫ్ ఆశలను సీజవంగా నిలుపుకు ఒటుంది. భారత్ మరియు పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025 ఒక వారం పాటు నిలిపివేయబడింది. ఈ టోర్నమెంట్ ఇప్పుడు మే 17 నుండి ఆర్‌సీబీ VS కేకేఆర్ మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది.

# తిరుమల శ్రీవారికి సంజీవ్ గోయెంకా భారీ విరాళం

తిరుమల శ్రీవారికి భక్తులు తమకు తోచినంత విరాళాలు అందిస్తుంటారు. ఈ క్రమంలో తిరుమల శ్రీవారికి ఐదు కోట్ల విలువైన బంగారు ఆభరణాలు సమర్పించారు పారిశ్రామికవేత్త సంజీవ్ గోయెంకా.కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ఐపీఎల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్, ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్‌పీజీ గ్రూప్ చైర్మన్ సంజీవ్ గోయింక శ్రీవారికి ఐదు కోట్ల రూపాయల విలువగల ఐదు కేజీల బంగారు ఆభరణాలను విరాళంగా సమర్పించారు.ఈ ఆభరణాలలో శ్రీవారి కటి హస్తం (నడుము భాగం అలంకరించే ఆభరణం), వరద హస్తం (దయచూపే భుజానికి సంబంధించిన ఆభరణం) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శుక్రవారం (మే 15న) ఉదయం ఆయన తిరుమల శ్రీవారి ఆలయాన్ని లక్నో టీం ఓనర్ దర్శించుకుని, ఆలయ అధికారులకు ఈ విలువైన బంగారు ఆభరణాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు సంజీవ్ గోయింకకు ప్రత్యేక సత్కారం అందించారు. విరాళం స్వీకరించిన అనంతరం టీటీడీ అధికారులు ఆయనకు శ్రీవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. సంజీవ్ గోయోంకా మాట్లాడుతూ, “తిరుమల శ్రీవారి దివ్యదర్శనం కలగడం జీవితంలో గొప్ప అనుభవం, స్వయంగా ఆయనకు సేవ చేయడం అనేది ఎంతో గొప్ప సందర్భం అని పేర్కొన్నారు.

# ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ నుంచి మయాంక్ యాదవ్ ఔట్



లక్నో సూపర్ జెయింట్స్ స్పీడ్ స్టర్ మయాంక్ యాదవ్ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. వెన్ను నొప్పి తిరగబెట్టడంతో ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ నుంచి ఔటయ్యాడు. నిజానికి గతేడాదిగా గాయాలతో సతమతమవుతున్న మయాంక్.. ఈ ఏడాది ఐపీఎల్లోనే పునరాగమనం చేశాడు. గతేడాది ఐపీఎల్లో 150ం వేగంతో టాక్ ఆఫ్ ద టౌన్ గా మారిన మయాంక్.. ఆ సీజన్ లో అదరగొట్టాడు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు కేవలం 9 టీ20లే ఆడటం గమనార్హం. ఎక్కువగా వెన్ను నొప్పితో తను రిహాబిలిటేషన్ కే పరిమితం అవుతున్నాడు. గతేడాది ఐపీఎల్ తర్వాత బంగ్లాదేశ్ తో సిరీస్ కోసం జాతీయ జట్టులోకి వచ్చాడు. అయితే ఆ తర్వాత వెన్నునొప్పి తిరగబెట్టడంతో మళ్లీ పునరావాసానికే పరిమితం అయ్యాడు. ఇక తాజా ఐపీఎల్లో లక్నో తరపున రెండు మ్యాచ్ లు ఆడిన మయాంక్.. వంద పరుగులిచ్చి, కేవలం రెండు వికెట్లు మాత్రమే తీశాడు. గాయం కారణంగా మయాంక్ వేగం పడిపోయింది. కనీసం 15 కిమీ తక్కువ స్పీడ్ తో తను బౌలింగ్ చేస్తున్నాడు. అలాగే బౌలింగ్ యాక్షన్ లోనూ మార్పు వచ్చినట్లుగా కనిపిస్తోంది. కేవలం 22 ఏళ్ల వయసులో దూసుకొచ్చిన ఈ యువకెరటం గాయాల కారణంగా వెనుకంజ వేయడంతో విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. బీసీసీఐ భవిష్యత్తు ప్రణాళికల్లో ఉన్న మయాంక్.. తాజా గాయాలతో తను సత్తా చాటాలేక పోతున్నాడు. గతేడాదిగా వేళ్ల మీద లెక్కపెట్టగలిగే మ్యాచ్ లనే తను ఆడాడు. సుదీర్ఘకాలం పునరావాసంలో ఉండటంతోపాటు చికిత్స తర్వాత గాయాలు మళ్లీ తిరగబెట్టడం బీసీసీఐని కలవరపరుస్తోంది. సుదీర్ఘమైన పునరావాసం తీసుకున్న తర్వాత కూడా గాయాలు మళ్లీ తిరగబెట్టడంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ పనితీరుపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. బెంగళూరులో గతంలో ఎన్సీఏ పేరుతో పరిచితమైన ఈ సంస్థ పేరును ఎస్ఓఈ గా మార్చారు. ఇక పునరావాసం, చికిత్స తర్వాత కూడా మయాంక్ తోపాటు మరో స్పీడ్ స్టర్ ఉమ్రాన్ మాలిక్ కూడా గాయాలతో ఆటకు దూరం కావడం, అక్కడి నిపుణుల పనితీరును ప్రశ్నించేలా చేస్తోంది. ఇక మయాంక్ విషయానికొస్తే తను పూర్తిగా కోలుకోకముందే ఒత్తిడికి తలొగ్గి ఫిట్ నెస్ సర్టిఫికేట్ ఇచ్చారా..? అనే డౌటనుమానం వ్యక్తం అవుతుంది. ఏదేమైనా తన స్పీడ్ తో క్రికెట్ ప్రేమికులను పులకరించేలా చేసిన మయాంక్.. ఇలా గాయాలతో ఆటకు దూరం కావడం సగటు అభిమానులను కలవరపరుస్తోంది. ఏదేమైనా ఈ సీజన్ లోనైనా సత్తా చాటాలని భావించిన లక్నో యాజమాన్యానికి.. గాయం తిరగబెట్టడంతో మయాంక్ దూరం కావడం షాక్ గా మారింది.



# ఆర్‌సీబీ మహిళల జట్టు ఒక టైటిల్ గెలిచింది

**● త్వరలోనే పురుషుల జట్టు కూడా టైటిల్ అందుకుంటుంది**

**● ఆర్‌సీబీ జట్టు కెప్టెన్ రజత్ పటీదార్**


రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కి ఒక్క ఐపీఎల్ ట్రోఫీ లేదని, ఈ సారి గెలుస్తారా? అన్న ప్రశ్నకు ఆ జట్టు కెప్టెన్ రజత్ పటీదార్ ఆగ్రహానికి గురయ్యాడు. ఆర్‌సీబీకి ట్రోఫీ లేదని ఎవరూ అనలేరని, తమ మహిళల జట్టు ఒక టైటిల్ గెలిచిందని చెప్పాడు. త్వరలోనే పురుషుల జట్టు కూడా టైటిల్ అందుకుంటుందని ధీమా వ్యక్తం చేశాడు. ప్రముఖ క్రికెట్ హోస్ట్ మయంతి లాంగర్‌తో జరిగిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో రజత్ పటీదార్ ఈ వ్యాఖ్యలు చేశాడు.‘మాకు ఒక ట్రోఫీ ఉంది. మా మహిళల జట్టు టైటిల్ గెలిచింది. వాళ్ల విజయం ఆదర్శం. మాకు ట్రోఫీ లేదని ఎవరూ అనలేరు. నేను కెప్టెన్ అయిన తర్వాతే ఆర్‌సీబీ ఎంత పెద్ద ఫ్రాంచైజీ అనే విషయం తెలిసిందే. నాకు కూడా ఆర్‌సీబీ అంటే చాలా ఇష్టం ఉండేది. విరాట్ భాయ్, ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ కారణంగానే నేను ఐపీఎల్ చూడటం స్టార్ట్ చేశాను. వారిని టీవీలో చూస్తూ నేను కూడా జీవితంలో ఒక్కసారైనా ఆర్‌సీబీకి ఆడాలనుకునేవాడిని.’అని తెలిపాడు.ఆర్‌సీబీ జట్టులోకి తాను రిప్లేస్‌మెంట్ ఆటగాడిగా రావాలనుకోలేదని, బ్యాకప్ ప్లేయర్‌గా బెంచ్‌పై కూర్చోవడం తనకు నచ్చదని తెలిపాడు. వేలంలో ఆర్‌సీబీ కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైనట్లు చెప్పుకొచ్చాడు. ‘ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు నిన్ను తీసుకుంటాం. రెడీగా ఉండని ఆర్‌సీబీ ఫ్రాంచైజీ నుంచి మెసేజ్ వచ్చింది. కానీ మెగా ఆక్షన్‌లో నన్ను ఆర్‌సీబీ కొనుగోలు చేయలేదు. దాంతో తీవ్ర కోపం వచ్చింది. బాధగా అనిపించింది. ఆ తర్వాత లవ్నిత్ సిసోడియా గాయపడటంతో నన్ను రీప్లేస్‌మెంట్‌గా తీసుకున్నారు.నిజం చెప్పాలంటే రీప్లేస్‌మెంట్‌గా రావడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే అక్కడ నాకు ఆడే అవకాశం రాదని తెలుసు. డగౌట్‌లో కూర్చోవడం నాకు ఎప్పుడూ ఇష్టం ఉండదు’ అని రజత్ పటిదార్ చెప్పుకొచ్చాడు. ఆ సీజన్‌లో రీప్లేస్‌మెంట్ ఆటగాడిగా జట్టులోకి వచ్చిన రజత్ పటీదార్ అసాధారణ ప్రదర్శనతో దుమ్మురేపాడు. ఆ తర్వాత జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకొని ఈ సీజన్‌లో సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రామాయణంలో మండోదరిగా కాజల్ ?



టాలీవుడ్, బాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే చాలా రోజుల తర్వాత సత్యభామ అంటూ ఇటీ-వల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకుంది. అయితే ఈ భామ తాజాగా మరో బంఫరాఫర్ కొట్టినట్లు- తెలుస్తుంది. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం రామాయణలో కాజల్ ఛాన్స్ కొట్టేసినట్లు- తెలుస్తుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాలో కాజల్ రావణుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనున్నారు. నితీష్ తివారి 'రామాయణ' ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి నటీనటుల ఎంపికపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి ఖరారయ్యారు. ఇప్పుడు మండోదరి పాత్ర కోసం కాజల్ అగర్వాల్‌ను ఎంపిక చేసినట్లు- వార్తలు వస్తున్నాయి. కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. ఆమె నటనకు మంచి గుర్తింపు ఉంది. 'మగధీర', 'డార్లింగ్', 'బృందావనం' వంటి తెలుగు చిత్రాలతో పాటు-, 'సింగం', 'స్పెషల్ 26' వంటి హిందీ చిత్రాల్లోనూ ఆమె తన ప్రతిభను చాటు-కున్నారు. ఇప్పుడు 'రామాయణం' వంటి ప్రతిష్టాత్మక చిత్రంలో మండోదరి వంటి బలమైన పాత్రలో ఆమె ఎలా మెప్పిస్తారో చూడాలి. మండోదరి పాత్ర రామాయణంలో ఒక ముఖ్యమైన పాత్ర. రావణుడి పట్టపురాణిగా ఆమె రావణుడికి మంచి సలహాలు ఇస్తూ, ధర్మం వైపు నిలబడే ప్రయత్నం చేస్తుంది. తన భర్త తప్పులను ఎత్తిచూపుతూ, సీతను తిరిగి రాముడికి అప్పగించాలని సూచిస్తుంది. కాబట్టి, ఈ పాత్రకు కాజల్ వంటి అనుభవం ఉన్న నటి అయితే మరింత న్యాయం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లు- సమాచారం. అయితే, ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, కాజల్ అగర్వాల్ కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుంది అనడంలో సందేహం లేదు. నితీష్ తివారి 'రామాయణం' మూడు భాగాలుగా తెరకెక్కనున్నట్లు సమాచారం. ఈ చిత్రం భారతీయ సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంటు-ందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. భారీ తారాగణం, అత్యున్నత సాంకేతికతతో ఈ చిత్రం రూపొందనుంది.



# హరిహరవీరమల్లు.. జూన్ 12న విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న భారీ చిత్రం హరి హర వీరమల్లు. ఈ సినిమా విడుదల ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఎట్టకేలకు శుభవార్త అందింది. అన్ని అడ్డంకులను దాటుకొని జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతుంది. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాకు సంబంధించిన మొత్తం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో విడుదల అవుతుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పెద్దెత్తున విడుదల కానుంది. అమెజాన్ ప్రైమ్ దీని డిజిటల్ రైట్స్‌ను భారీ ధరకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ హరి హర వీరమల్లు సినిమా గత కొన్నేళ్లుగా ఆలస్యమవుతూ వచ్చింది. హీరో పవన్ కళ్యాణ్ రాజకీయాల కారణంగా ఈ సినిమా షూటింగ్ నిరవధికంగా ఆగిపోవడంతో ఆలశ్యం అయ్యింది. కానీ ఎట్టకేలకు పవన్ కళ్యాణ్ సినిమా షూటింగ్ లో పాల్గొని పూర్తి చేశారు. మే 6, 2025న సినిమా చిత్రీకరణ ముగిసినట్లు- నిర్మాతలు ప్రకటించారు. గతంలో ఈ సినిమా మార్చి 28, మే 9 తేదీలలో విడుదల అవుతుందని పలు వార్తలు వచ్చినా.. పలు కారణాల వల్ల వాయిదా పడింది.




# ఎన్టీఆర్ నెగెటివ్ షేడ్‌లో వార్-2

- 20న టీఈజర్ విడుదలకు సన్నాహాలు

బాలీవుడ్‌లో ఇదివరకు సంచలన విజయం అందుకున్న యాక్షన్ స్పై థ్రిల్లర్ 'వార్'కు సీక్వెల్‌గా రాబోతున్న చిత్రం 'వార్ 2'. 2019లో విడుదలైన మొదటి భాగంలో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ యాక్షన్ సీన్స్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు. ఇప్పుడు ఈ సీక్వెల్‌కి మరింత క్రేజీగా రూపొందించడానికి పాన్ ఇండియా స్టార్ ఎన్టీఆర్ రంగంలోకి దిగాడు. ఇది ఎన్టీఆర్‌కి బాలీవుడ్‌లో తొలి చిత్రం కావడంతోనే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని 'బ్రహ్మాస్త్ర' వంటి విజువల్ వండర్‌ని తెరపైకి తీసుకొచ్చిన అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నారు. యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రానికి సరికొత్త మేకింగ్ కథాంశం ఉండబోతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర ఎలా ఉండబోతుందనేది అభిమానుల్లో పెద్ద క్యూరియాసిటీగా మారింది. కొన్ని లీకుల ప్రకారం, ఆయన నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారని, అయితే అది పూర్తిగా విలన్ కాదని.. గ్రే షేడ్స్ కలిగిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని సమాచారం. కొత్త లుక్‌లో ఎన్టీఆర్ స్క్రీన్‌పై ఎలా కనిపిస్తాడన్నదే ఇప్పుడు ప్రధాన చర్చాంశం. ఇక ఈ సినిమాకు సంబంధించి టీజర్ విషయానికి వస్తే.. ఎన్టీఆర్ పుట్టినరోజు మే 20 సందర్భంగా చిత్ర యూనిట్ రిలీజ్ చేయాలనే ప్లాన్‌లో ఉంది.

# అమెజాన్ ప్రైమ్‌లో అర్జున్ సన్నాఫ్ వైజయంతి




నటులు కల్యాణ్ రామ్, విజయశాంతి కలిసి నటించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో విడుదలైంది. తల్లి కొడుకుల అనుబంధం, యాక్షన్ ప్రధానంగా సాగిన ఈ సినిమాకు థియేటర్లలో మిశ్రమ స్పందన లభించింది. అయితే ఈ సినిమా ఇటీవల రెంటల్ విధానంలో ప్రముఖ ఓటీటీ- వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి వచ్చిన విషయం తెలిసిందే. రెంటల్ రావడంతో సినిమా చూద్దం అనుకున్న ప్రేక్షకులకు నిరాశ ఎదురైంది. అయితే తాజాగా ఈ సినిమాను రెంటల్ నుంచి తొలగించి ఫ్రీగా అందుబాటులోకి తీసుకోచ్చారు. ప్రైమ్ చందదారులు ఈ సినిమాను ఉచితంగా చూడవచ్చు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. వైజయంతి (విజయశాంతి) అనే నిజాయితీగల ఐపీఎస్ అధికారి చుట్టూ తిరుగుతుంది. ఆమెకు అర్జున్ (కళ్యాణ్ రామ్) అనే ఒకే ఒక్క కొడుకు ఉంటాడు. అర్జున్‌ను ఎలాగైనా ఐపీఎస్ అధికారిగా చూడాలనేది వైజయంతి కల. దాని కోసం ఆమె అతన్ని ఐపీఎస్ చదివించి శిక్షణ కోసం ఢిల్లీకి పంపుతుంది. ఏడాది శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి రావాల్సిన అర్జున్, వెళ్లిన ఐదో రోజే తిరిగి వస్తాడు. అందుకు కారణం అతని తండ్రి మరణం. నావికాదళ అధికారి అయిన అతని తండ్రి సముద్రంలో జరిగిన ప్రమాదంలో మరణించాడని పోలీసులు చెబుతారు. అయితే నిజానికి అర్జున్ తండ్రి మరణానికి కారణం ప్రమాదం కాదు, అది ఒక హత్య. ఆ విషయం తెలుసుకున్న అర్జున్, తన తండ్రిని చంపిన వారిపై పగ తీర్చుకోవాలనుకుంటాడు. కానీ వైజయంతి అతన్ని వారించి, చట్ట ప్రకారం దోషులకు శిక్ష పడేలా చూస్తానని చెబుతుంది. అంతేకాకుండా, అర్జున్‌ను ఐపీఎస్ పూర్తి చేయమని చెప్పి మళ్లీ శిక్షణకు పంపిస్తుంది. ఒక సంవత్సరం తర్వాత అర్జున్ శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి వస్తాడు. అదే రోజు అతని తండ్రి కేసు యొక్క తీర్పు వెలువడుతుంది. అర్జున్ తండ్రిది హత్య కాదని, అది ప్రమాదవశాత్తు జరిగిందని కోర్టు తీర్పు ఇస్తుంది. హంతకులు కోర్టు నుండి బయటకు వస్తూనే వైజయంతిని అవమానకరంగా మాట్లాడుతారు. అన్యాయం ముందు చట్టం మరియు న్యాయం ఓడిపోవడం అర్జున్ కళ్లారా చూస్తాడు. తన కళ్ల ముందే తల్లిని అవమానిస్తుంటే అతను తట్టు-కోలేకపోతాడు. అతని కోపం కట్టలు తెంచుకుంటుంది. కోర్టు ఎదురుగానే ఒక హంతకుడిని కొట్టి చంపేస్తాడు. అంతేకాదు, తన తండ్రి హత్యకు కారణమైన ముఠాలోని 41 మందిని నరికి చంపుతాడు. ఐపీఎస్ కావాల్సిన కొడుకు తన కళ్ల ముందే హంతకుడిగా మారడం చూసిన వైజయంతి దిగ్భ్రాంతికి గురవుతుంది. గూండాగా మారిన కొడుకుతోనే యుద్ధానికి సిద్ధమవుతుంది. మరి విధి వేరు చేసిన ఈ తల్లి కొడుకులు మళ్లీ ఎలా కలిశారు? ఐపీఎస్ అవ్వాల్సిన అర్జున్ గూండాగా మారి ఏమి సాధించాడన్నది మిగతా కథ.

# సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఎలెవన్ మూవీ




నవీన్ చంద్ర హీరోగా నటించిన 'ఎలెవన్' చిత్రం విడుదలకు ముందే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. విడుదలైన ప్రచార చిత్రాలు కూడా ఆసక్తికరంగా ఉండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. తాజాగా, చిత్ర యూనిట్ నిన్న మీడియా కోసం ప్రత్యేకంగా షోను ఏర్పాటు- చేసింది. సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాగా ఇది తెరకెక్కింది. విశాఖపట్నంలో వరుస హత్యలు సంచలనం సృష్టిస్తాయి. బాధితులను గుర్తించలేని స్థితిలో పోలీసులు తలలు పట్టుకుంటారు. ఈ కేసును డీల్ చేస్తున్న పోలీస్ ఆఫీసర్ శశాంక్‌కు ప్రమాదం జరగడంతో, ఏసీపీ అరవింద్ (నవీన్ చంద్ర) రంగంలోకి దిగుతాడు. అరవింద్ రంగంలోకి దిగిన కూడా హత్యలు ఆగవు. హంతకుడితో పాటు హత్యకు గురైన వారి ఆనవాళ్లు కూడా దొరకవు. సవాలుగా మారిన ఈ కేసులో చివరకు ఓ చిన్న ఆధారం లభిస్తుంది. అయితే ఈ క్లూతో నేరస్థుడిని అరవింద్ ఎలా పట్టుకున్నాడు. నేరస్థుడికి ఎవరు సహాయం చేశారు? అసలు ఆ సైకో ఎందుకు హత్యలు చేస్తున్నాడన్నదే అసలు కథ. సినిమా ప్రారంభంలో ఇది ఒక సాధారణమైన ఇన్వెస్టిగేటివ్ డ్రామా అనిపించినా, ఇంటర్వెల్ తర్వాత కథ ఊహించని మలుపు తిరుగుతుంది. ఫస్ట్ హాఫ్‌లో మనం ఊహించిన విధంగానే కథ సాగుతుంది.



# 5 సినిమాలని లైన్‌లో పెట్టిన క్రేజీ హీరో..

బాలీవుడ్ క్రేజీ హీరో విక్కీ కౌశల్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులని అలరించిన విక్కీ కౌశల్ లవ్ శవ్ తే చికెన్ ఖురానాలో చిన్న పాత్రతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత బాంబే వెల్వెట్, మసాన్, జుబాన్ వంటి చిత్రాలతో ప్రేక్షకులని పలకరించారు. 2018 లో విడుదలైన రాజీ చిత్రంతో ఆయనకు గుర్తి ంపు లభించింది. ఇప్పుడు విక్కీ కౌశల్ 5 సిని మాలని లైన్‌లో పెట్టినట్టు తెలుస్తుంది. ప్రస్తు తం ఆయన లవ్ అండ్ వార్ చిత్రంలో నటిస్తు న్నారు. ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా సాగు తుండగా, మూవీ 2026 లో విడుదల కావచ్చు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861